www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 70 శనివారం, జూలై 25, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




# జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**ఓఆర్ఆర్ లోపల ప్రభుత్వ భూముల గుర్తింపు**

**పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖల భూముల సేకరణ**

**క్యూర్ పరిధిలో ఇళ్ల నిర్మాణంపై సిఎం రేవంత్ సమీక్ష**



**హైదరాబాద్,జూలై24**

నగరంలోని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ క్యూర్ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇళ్లపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న వివిధ స్థలాలను గుర్తించాలని సూచించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో స్థలాలను గుర్తించినట్లు అధికారులు సీఎం **మిగతా 2లో...**

# 10 ఏళ్ల జైలు, 10 కోట్ల జరిమానా..

**పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం.. -పేపర్ లీకేజీ చట్టాన్ని కఠినతరం చేయనున్న కేంద్రం**

**దోషులకు 10 ఏళ్ల జైలు, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా సవరణలు**

**నీట్-యూజీ వంటి పరీక్షల లీకేజీల నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు**



**న్యూఢిల్లీ,జూలై24**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న పరీక్ష పత్రాల లీకేజీల నివారణకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటోంది. పబ్లిక్ పరీక్షల (అక్రమ మార్గాల నివారణ) చట్టం-2024కు సవరణలు చేస్తూ, దోషులకు మరింత కఠిన శిక్షలు విధించే ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ శుక్రవారం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నూతన సవరణల ప్రకారం, ప్రశ్నాపత్రాల లీకేజీలకు పాల్పడే వారికి గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ.10 కోట్ల వరకు భారీ జరిమానా విధించే అవకాశం ఉంది. ప్రస్తుతం అమలులో ఉన్న చట్టం ప్రకారం వ్యక్తిగత అక్రమాలకు మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష,**మిగతా 2లో...**

# సింగరేణి విస్తరణకు ప్రభుత్వం నిర్ణయం

**రేర్ ఎర్త్ మినరల్స్ మైనింగ్‌లోకి సింగరేణి విస్తరణ**

**సింగరేణి భవిష్యత్తుకు అండగా ప్రజా ప్రభుత్వం**

**బొగ్గే కాకుండా.. కొత్త రంగాల్లోకి సింగరేణి**

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**




**భద్రాద్రి కొత్తగూడెం,జూలై24**

సింగరేణిని కాపాడుకోవడానికి, బలోపేతం చేయడానికి, అంతర్జాతీయ స్థాయికి విస్తరించడానికి ప్రజా ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతుగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి అభివృద్ధి కోసం ప్రభుత్వం తలుపులు 24 గంటలూ తెరిచే ఉంటుందని భరోసా కల్పించారు. రాబోయే 15 - 20 ఏళ్లలో ఇంధన రంగం స్వరూప స్వభావాలు పూర్తిగా మారబోతున్నాయని ఆయన అన్నారు. **మిగతా 2లో...**


# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సుముఖంగా లేని కేంద్రం

**నీట్ లీక్ వివాదంలో ప్రధాన్ రాజీనామాకు పట్టుబడుతున్న సీజేపీ**

**నష్టపరిహారం, కేసుల ఉపసంహరణకు ప్రభుత్వం సూత్రప్రాయ అంగీకారం**

**ప్రధాన్ రాజీనామాపై శనివారం మధ్యాహ్నం వరకు గడువు కోరిన కేంద్రం**

**మంత్రి రాజీనామా చేస్తేనే ఆందోళన విరమిస్తామని విద్యార్థుల స్పష్టీకరణ**



వివరాలు 2లో

# కాక్రోచ్ ఆందోళనలకు బీఆర్ఎస్ సంఘీభావం

**కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే**

**ఇందిరాపార్క్ ధర్నాలో కెటిఆర్ డిమాండ్**

**హైదరాబాద్,జూలై24**

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడులు అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు. యువత జవాబుదారీతనం కోరుతోందని.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యువతపై పెట్టిన **మిగతా 2లో...**




# ఎన్‌టీఏ ప్రక్షాళన..

**47 మంది అధికారులపై వేటు**

**విశ్వసనీయతను పునరుద్ధరించే చర్యల్లో భాగంగా 47 మంది అధికారుల తొలగింపు**

**పరీక్షల నిర్వహణకు సంబంధించిన అవుట్‌సోర్సింగ్ విధానంలోనూ సంస్కరణలు**

**నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు భారీ మార్పులకు సన్నాహాలు**




2లో

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు

**ఉన్నతాధికారులకు సిఎం రేవంత్ అదేశాలు**



**హైదరాబాద్,జులై 24**

డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలని ఉన్నతాధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధం, భద్రత కమిటీలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి **మిగతా 2లో...**

# కాళేశ్వరం బ్యారేజీల భవిష్యత్ నిర్వహణపై కేంద్రానికి లేఖ

**జల్ శక్తి మంత్రిత్వ శాఖ, ఎన్‌డీఎస్‌ఏ నుంచి మార్గదర్శకాలు కోరాలి**

**ఎన్‌డీఎస్‌ఏ సూచనల మేరకే ఫ్రీ-ఫ్లో మోడ్‌లో బ్యారేజీలు**

**పూర్తి సాంకేతిక నివేదికల ఆధారంగానే తుది నిర్ణయం**

**అధికారులతో సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



2లో

# నీట్ కుట్రల వెనుక విదేశీ శక్తులు

**విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్రం అహర్నిశలు కృషి చేస్తోందన్న బండి సంజయ్**

**నీట్ ఘటనపై మోదీ తీవ్రంగా కలత చెందారని వ్యాఖ్య**

**ధర్మేంద్ర ప్రధాన్ క్షమాపణ చెప్పారన్న బండి సంజయ్**

**హైదరాబాద్,జూలై24**

ఢిల్లీలో చోటుచేసుకున్న ఉద్రిక్తతలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన... విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని స్పష్టం చేశారు. నీట్ ఆందోళనల ముసుగులో దేశంలో అరాచకాలు సృష్టించేందుకు కొన్ని**మిగతా 2లో...**



## కాక్రోచ్ ఆందోళనలకు
# బీఆర్ఎస్ సంఘీభావం

మొదటిపేజీ తరువాయి

కేసులను వెంటనే ఎత్తివేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద కేటీఆర్ నిరసన దీక్ష చేపట్టారు.

ఈ సందర్భంగా ఢిల్లీలో విద్యార్థులు, యువత పోరాటానికి బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. 25 రోజులుగా ఢిల్లీలో పార్టీలకు అతీతంగా యువత పోరాడుతోందన్నారు. యువతపై జరుగుతున్న దాడులను దారుణమని తీవ్రంగా ఖండించారు. ఎవరితో పెట్టుకోకూడదో వారితోనే ప్రధాని మోదీ పెట్టుకున్నారని.. ఈ జనరేషన్ చావుకు, ఐటీ, ఈడీ సోదాలకు భయపడేది కాదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ.. మేక్ ఇన్ ఇండియా అడిగితే లీక్ ఇన్ ఇండియా ఇచ్చారంటూ సెటైర్లు వేశారు. న్యాయం చేయాలని విద్యార్థులు అడుగుతున్నారని, వారికి అండగా నిలబడతామని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీపై కొట్లాడితే చోటాభాయ్‌కు ఎందుకు కోపం వస్తుందో అర్థం కావడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ చురకలు అంటించారు. మోదీ అంటే రేవంత్‌కు ఎందుకంత భయమంటూ ప్రశ్నించారు. పాత కేసులు తోడుతారని సీఎం భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో మోదీ ఇంటి ముందు రాహుల్ గాంధీ ధర్నా చేస్తే రేవంత్ ఎక్కడ ఉన్నారని కేటీఆర్ ప్రశ్నించారు. నీట్ పేపర్ లీక్‌పై ఆయన ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నలు సంధించారు. విద్యార్థులను కొడుతుంటే సీఎం ఎందుకు మౌనంగా ఉన్నారన్నారు. పేపర్ లీక్‌కు తనకు సంబంధం ఏంటని, యూత్ కాంగ్రెస్ వాళ్లకు బుద్ధి ఉందా? అంటూ మండిపడ్డారు. వాళ్లు దేశంలో ఏం జరిగినా.. కేసీఆర్, కేటీఆర్‌దే తప్పు అంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా కేసీఆరే గుర్తు వస్తున్నారని కేటీఆర్ చురకలు అంటించారు. నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

## ఎన్‌టీఏ ప్రక్షాళన.. 47 మంది అధికారులపై వేటు

**న్యూఢిల్లీ,జూలై24**

నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీ వివాదంతో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ప్రక్షాళన దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. సంస్థ విశ్వసనీయతను పునరుద్ధరించే లక్ష్యంతో ఎన్‌టీఏలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే సుమారు 47 మంది అధికారులను విధుల నుంచి తొలగించింది.రాబోయే నెల రోజుల్లో ఈ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ పూర్తికానున్నట్లు తెలుస్తోంది. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో భవిష్యత్తులో ఎలాంటి లీకేజీలకు, అవకతవకలకు తావులేకుండా అత్యంత పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే తొలగించిన 47 మంది అధికారులతో పాటు, మరికొందరిపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. పరీక్షల నిర్వహణకు సంబంధించిన అవుట్‌సోర్సింగ్ విధానాన్ని కూడా పూర్తిగా మార్చాలని, అంతర్గత నియంత్రణ వ్యవస్థలను బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని భావిస్తోంది.ఈ ఏడాది జరిగిన నీట్-యూజీ పరీక్షలో పేపర్ లీక్ కావడం దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. విద్యార్థుల ఆందోళనలు, పార్లమెంటులో విపక్షాల నిరసనలతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో సుమారు 22 లక్షల మంది విద్యార్థులకు తిరిగి పరీక్ష నిర్వహించాల్సి వచ్చింది. పరీక్షల నిర్వహణ వ్యవస్థను సమీక్షించేందుకు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వం ప్రస్తుతం ఈ చర్యలు చేపడుతోంది.తాజా మార్పులు కేవలం స్వల్ప సర్దుబాట్లు కాదని, వ్యవస్థను సమూలంగా మార్చే 'ఫండమెంటల్ రీసెట్' అని అధికారులు స్పష్టం చేస్తున్నారు. నీట్, జేఈఈ మెయిన్, సీయూఈటీ వంటి 15 నుంచి 20 కీలక జాతీయ స్థాయి పరీక్షలను ఎన్‌టీఏ నిర్వహిస్తోంది. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించే ఈ ప్రవేశ పరీక్షల పవిత్రతను కాపాడటమే ఈ సంస్కరణల ప్రధాన ఉద్దేశం.

# నీట్ కుట్రల వెనుక విదేశీ శక్తులు

మొదటిపేజీ తరువాయి

కుట్ర శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఎండగట్టారు.నీట్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల కలలు, తల్లిదండ్రుల ఆశలతో ముడిపడి ఉన్న అంశమని, ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్రంగా కలత చెందారని బండి సంజయ్ తెలిపారు. ఈ దారుణానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేశామని, ఇప్పటికే సీబీఐ విచారణ వేగవంతం చేసి 11 మంది ఫ్యాకల్టీ సహా మొత్తం 17 మందిని అరెస్ట్ చేసిందని చెప్పారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా దీనిపై క్షమాపణలు చెప్పారని గుర్తుచేశారు. విద్యార్థుల విద్యా సంవత్సరం ఏమాత్రం వృథా కాకూడదనే ఉద్దేశంతో కేవలం 40 రోజుల్లోనే మళ్లీ పరీక్షలు పూర్తి చేసి, ఫలితాలను కూడా వెల్లడించామని వివరించారు.ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో విద్యార్థుల ముసుగులో కమ్యూనిస్టు శక్తులు తీవ్ర అరాచకం సృష్టించాయని ఆయన ఆరోపించారు. ఏకంగా దేశ పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్రలు చేస్తూ, దేశ వ్యతిరేక నినాదాలతో విరుచుకుపడ్డారని మండిపడ్డారు. నిరసనల పేరుతో పోలీసులపై, మహిళా జర్నలిస్టులపై అత్యంత అసభ్యకరంగా ప్రవర్తిస్తూ దాడులు చేశారని విమర్శించారు. ఈ హింసలో 118 మంది పోలీసుల తలలు పగిలి తీవ్ర గాయాలైనా, అత్యంత సంయమనం పాటిస్తూ ఫైరింగ్ చేయలేదని, శాంతిభద్రతల రక్షణ కోసమే తప్పనిసరి పరిస్థితుల్లో లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చిందని స్పష్టం చేశారు.ఢిల్లీలో చెలరేగిన ఈ ఉద్రిక్తతల వెనుక విదేశీ కుట్ర కోణం ఉందని బండి సంజయ్ సంచలన ఆరోపణ చేశారు. పాకిస్థాన్ కేంద్రంగా సోషల్ మీడియాలో నిమిషాల వ్యవధిలో విష ప్రచారం చేస్తూ, దేశంలో అశాంతిని రేపేందుకు కుట్రలు పన్నుతున్నారని వెల్లడించారు. దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, భారత్‌లో అసత్య ప్రచారాలు వ్యాప్తి చేస్తున్న పాకిస్థాన్‌కు చెందిన 480 సోషల్ మీడియా అకౌంట్లను తక్షణమే బ్లాక్ చేసిందని బండి సంజయ్ తెలిపారు.

# 10 ఏళ్ల జైలు, 10 కోట్ల జరిమానా..

మొదటిపేజీ తరువాయి

రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తున్నారు. వ్యవస్థీకృత నేరాలకు ఇప్పటికే కఠిన శిక్షలు ఉన్నప్పటికీ, తాజా సవరణలతో వాటిని మరింత పటిష్ఠం చేయనున్నారు.దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది విద్యార్థులు హాజరైన నీట్-యూజీ 2026 పరీక్ష పత్రం లీక్ కావడంతో, ఆ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించిన సంగతి విదితమే. ఈ పరిణామంతో పాటు పలు ఇతర పోటీ పరీక్షల్లోనూ అక్రమాలు చోటుచేసుకోవడంతో విద్యార్థి లోకం నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం
# మోపేందుకు కఠిన నిబంధనలు

మొదటిపేజీ తరువాయి

పలు కీలక సూచనలు చేశారు. విద్యా సంస్థల్లో డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి ఆయా సంస్థల యాజమాన్యాలను బాధ్యులను చేయాలని స్పష్టం చేశారు. క్యాంపస్ లోపల డ్రగ్స్‌కు సంబంధించి ఏ ఘటనకైనా యాజమాన్యాన్నే బాధ్యులను చేయాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో క్యాంపస్ బయట జరిగే యాక్టివిటీని గుర్తించి సమాచారాన్ని అందించే వ్యవస్థను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలకు అధికారంతో పాటు బాధ్యతను అప్పగించాలని తెలంగాణ సీఎం పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గుర్తించేందుకు యాజమాన్యాలు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకునేలా చూడాలని అన్నారు.

డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందించేందుకు విద్యాసంస్థల ఆవరణలో టోల్ ఫ్రీ నెంబర్, ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. గుర్తించడం, మాన్పించడం, శిక్షించడం.. ఈ మూడు దశలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం తెలిపారు.

డ్రగ్స్ స్వీకరించి పట్టుబడితే డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించాలని అన్నారు. తరచూ పట్టుబడితే కఠినంగా శిక్షించే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించేందుకు అవసరమైతే చట్టాన్ని రూపొందించే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులకు తెలంగాణ సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

# జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

మొదటిపేజీ తరువాయి

దృష్టికి తీసుకెళ్లారు. పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించిన స్థలాలను తీసుకుని.. ఆయా శాఖలకు వేరే చోట కేటాయించాలని రేవంత్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లను జనావాసాలకు దూరంగా కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశముందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజల పని ప్రదేశాలకు దగ్గరగా.. జనావాసాల పరిధిలో ఇళ్లు నిర్మిస్తే నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారన్నారు. క్యూర్ ఏరియాలోని పలు నియోజకవర్గాల్లో ఒక్కో ప్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో ఇళ్లు నిర్మించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ.11 లక్షలు ఖర్చవుతుండగా, దీనిలో ప్రభుత్వం రూ. 5 లక్షల మేర సబ్సిడీని అందించనుంది. మిగిలిన రూ.6 లక్షలు లబ్దిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. భూమికయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించనుంది. తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ఫ్లాట్లు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను వెంటనే గుర్తించి ఇళ్ల నిర్మాణానికి వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న ఖాళీ ప్రభుత్వ భూములపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దగ్గరగా ఉండే ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను గృహ నిర్మాణం కోసం వినియోగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఖాళీ ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిరుపేదలకు నగరానికి చేరువలోనే గృహాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజిగిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించనున్నారు. ఈ నియోజకవర్గాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే పక్రియను వేగవంతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి విస్తరణకు ప్రభుత్వం నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

సోలార్, పంప్డ్ స్టోరేజ్, విండ్, హైడ్రోజన్, రేర్ ఎర్త్ మినరల్స్, బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థలు పెరిగితే, క్రమంగా థర్మల్ విద్యుత్ మరియు బొగ్గు వినియోగం తగ్గే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కేవలం బొగ్గు తవ్వకాలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయాల వైపు చూడాలని చెప్పారు. కొత్తగూడెంలోని సింగరేణికి కార్యాలయంలో సింగరేణి, జెన్ కో ఉన్నతాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. తెలంగాణకు సింగరేణి ఆత్మ వంటిది. 130 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం మద్దతుగా ఉంటుందని ఆయన అన్నారు. గతంలో ఉత్పత్తి రంగంలో సింగరేణిది ఏకఛత్రాధిపత్యం ఉండేదన్నారు. ఏ ధర నిర్ణయిస్తే, ఆ ధరకే వినియోగదారులు బొగ్గును కొనుగోలు చేసేవారని ఆ న్నారు. నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని చెప్పారు. ప్రైవేటీకరణ విపరీతంగా పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల బహిరంగ వేలం విధానాన్ని తీసుకురావడంతో అనేక ప్రైవేట్ సంస్థలు రంగంలోకి వచ్చాయని చెప్పారు. దీనితో ప్రభుత్వరంవ సంస్థలు ప్రైవేట్ వారితో పోటీపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రైవేట్ సంస్థలతో నాణ్యత, నిర్వహణా వ్యయాన్ని తగ్గించుకోవడం, ఉత్తమ సేవల్లో పోటీపడి సింగరేణి స్థానాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. సింగరేణి ఉత్పత్తి చేసే బొగ్గు నాణ్యత విషయంలో ఏమాత్రం అలసత్వం వహించకూడదని అన్నారు. తవ్వకాల సమయంలో బొగ్గులో మట్టి, రాళ్లు కలవకుండా కఠినంగా పర్యవేక్షించాలని అధికారులకు ఆయన సూచనలు చేశారు. బొగ్గు శుద్ధీకరణకు సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. వేర్వేరు గ్రేడ్ల బొగ్గును సరైన నిష్పత్తిలో ÷-లబెండింగ్ చేసి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును అందించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ముందుచూపు, సుదీర్ఘ ప్రణాళికలు లేకపోవడం వల్ల సింగరేణి.. వేలంలో పాల్గొని నూతన బొగ్గు బ్లాకులను పొందకలేక పోయిందని అన్నారు. భద్రాద్రి, యాదాద్రి వంటి థర్మల్ పవర్ ఎ÷-లాంట్ల నిర్మాణంలో సరైన ప్రణాళికలు రూపొందించలేదని అన్నారు. వాటికి అవసరమయ్యే బొగ్గు బ్లాకులను కేటాయించుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ఒడిశాలోని నైనీ బ్లాక్, తాడిచర్ల-2 ప్రాజెక్టులపై ఉన్న భూసేకరణ, అటవీ అనుమతుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వేగవంతం చేసి పరిష్కరించిందని అన్నారు. సింగరేణి అనేది కేవలం ఒక వ్యాపార సంస్థ మాత్రమే కాదు, వేలాది మంది కార్మిక కుటుంబాల జీవితమని అన్నారు. సంస్థ లాభాల్లో ఉంటేనే కార్మికుల భవిష్యత్తు భద్రంగా ఉంటుందని అన్నారు. ప్రతి గని, మైన్ స్థాయిలో మేనేజ్‌మెంట్, కార్మిక సంఘాలు ప్రతి కార్మికుడితో ఓపెన్ చర్చలు ప్రారంభించాలని అన్నారు. సంస్థ మనుగడకు తీసుకోవాల్సిన చర్యలపై వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించి అందరినీ భాగస్వాములను చేస్తూ ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. రాబోయే 15 - 20 ఏళ్లలో ఇంధన రంగం విపరీతంగా మారబోతోందన్నారు. సోలార్, పంప్డ్ స్టోరేజ్, విండ్, హైడ్రోజన్, రేర్ ఎర్త్ ఆధారిత బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఇవి పెరిగితే థర్మల్ విద్యుత్, బొగ్గు వినియోగం తగ్గే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో సింగరేణి కేవలం బొగ్గు తవ్వకాలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయాల వైపు చూడాలని అధికారులకు సూచనలు చేశారు. సెమీకండక్టర్స్, చిప్స్, ఈవీ బ్యాటరీల తయారీకి అవసరమైన లిథియం, కోబాల్ట్ వంటి అరుదైన ఖనిజాల మైనింగ్ రంగానికి సింగరేణి విస్తరించాలన్నారు. ఆస్ట్రేలియా, సౌత్ ఆఫ్రికా వంటి దేశాల్లో క్రూషియల్ మినరల్స్ వేలంలో సింగరేణి పాల్గొనాలని చెప్పారు. సింగరేణి వద్ద దశాబ్దాల అనుభవం కలిగిన నిపుణులైన ఇంజనీర్లు, మైనింగ్ కార్మికులు ఉన్నారని అన్నారు. ఈ అపారమైన మానవ వనరులను అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్టులకు ఉపయోగించాలన్నారు. ఇకపై బోర్డు సమావేశాలు కేవలం రొటీన్ పరిపాలనా అంశాలకే పరిమితం కాకుండా, సంస్థ విస్తరణ, రాబోయే 10 ఏళ్ల రోడ్‌మాప్‌పై సుదీర్ఘంగా చర్చించాలని అధికారులకు ఉపముఖ్యమంత్రి సూచనలు చేశారు. కార్పొరేట్ సంస్థల మాదిరిగా టైమ్ లైన్ క్యాలెండర్ పెట్టుకుని లక్ష్యాలను పూర్తి చేయాలని బట్టి విక్రమార్క అధికారులకు దిశా నిర్దేశంచేశారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సుముఖంగా లేని కేంద్రం

**న్యూఢిల్లీ,జూలై24**

నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళనలు ఉద్ధృతం చేసినప్పటికీ, ఆయన రాజీనామాకు కేంద్ర ప్రభుత్వం సుముఖంగా లేదని తెలుస్తోంది. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

"రాజీనామా చేయడం చాలా తేలికైన నిర్ణయం. కానీ ప్రజలు మాకు అధికారం ఇచ్చింది బాధ్యతలను నిర్వర్తించడానికే తప్ప, పారిపోవడానికి కాదు. మేము వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం" అని ఉన్నత స్థాయి ప్రభుత్వ వర్గాలు వెల్లడించినట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడ్డాయి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)లో నెలకొన్న వ్యవస్థాగత సమస్యలను పరిష్కరించడం, పేపర్ లీక్ ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవడంపైనే ప్రస్తుతం ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించిందని ఆ వర్గాలు పేర్కొన్నాయి.శుక్రవారం జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న సీజేపీ విద్యార్థులతో కేంద్ర ప్రభుత్వం రెండో విడత చర్చలు జరిపింది. ప్రభుత్వ ప్రతినిధులుగా కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ ఈ చర్చల్లో పాల్గొన్నారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించడం, శాంతియుత నిరసనకారులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవడం వంటి అంశాలకు సూత్రప్రాయంగా అంగీకరించిన ప్రభుత్వం, మంత్రి రాజీనామా విషయంలో మాత్రం శనివారం మధ్యాహ్నం వరకు గడువు కోరినట్లు కాక్రోచ్ జనతా పార్టీ తెలిపింది. అయితే, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు ఆందోళనలు విరమించే ప్రసక్తే లేదని సీజేపీ నేతలు అశుతోష్ రాంకా, అభిజీత్ దీప్కే తేల్చి చెప్పారు.

ఇదిలా ఉండగా, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి వినీత్ జోషిని బదిలీ చేసి, కీలక విభాగాల్లో కొత్త అధికారులను నియమించింది. మరోవైపు, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇతర విద్యా సంబంధిత అంశాలపై సోషల్ మీడియాలో చురుకుగా వ్యవహరిస్తూనే, పేపర్ లీక్‌లకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను షేర్ చేస్తున్నారు.

# కాళేశ్వరం బ్యారేజీల భవిష్యత్ నిర్వహణపై కేంద్రానికి లేఖ

**అధికారులతో సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్,జులై 24** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల భవిష్యత్ నిర్వహణపై కేంద్ర ప్రభుత్వానికి వెంటనే సమగ్ర నివేదిక పంపాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ సూచించిన విధంగానే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు మూడు బ్యారేజీలను నీటి నిల్వ లేకుండా విధానంలో నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్ పాటు పలువురు సీనియర్ ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. భవిష్యత్తులో నీటి నిల్వ, పంపింగ్ కార్యకలాపాలు ప్రారంభించాలా వద్దా అన్న అంశంపై కేవలం రాజకీయ ఒత్తిళ్లు లేదా పైకి కనిపించే పరిస్థితుల ఆధారంగా కాకుండా, అర్హత కలిగిన సాంకేతిక సంస్థల లిఖితపూర్వక సిఫారసుల ఆధారంగానే నిర్ణయం తీసుకుంటామని మంత్రి తేల్చిచెప్పారు. జల్ శక్తి మంత్రిత్వ శాఖకు పంపే లేఖలో ఎన్‌డీఎస్ఏ నివేదికలోని కీలక సిఫారసులు, గత సాంకేతిక పరిశీలనల వివరాలు, కేంద్ర జల సంఘం నివేదికలు, గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ పరీక్షల ఫలితాలు, రాఫ్ట్ ఫౌండేషన్ కింద గుర్తించిన ఖాళీల వివరాలు, ఫోటోలు, ఇతర ఇంజినీరింగ్ ఆధారాలు అన్నింటినీ జతచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బ్యారేజీలను ఎందుకు నీటి నిల్వకు, పంపింగ్‌కు వినియోగించడం లేదన్న విషయాన్ని పూర్తి సాంకేతిక ఆధారాలతో కేంద్రానికి వివరించి, సమర్థ సాంకేతిక సంస్థల నుంచి అధికారిక అభిప్రాయం కోరాలి. ప్రభుత్వ నిర్ణయం మొత్తం అధికారిక రికార్డులో ఉండాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. జల్ శక్తి మంత్రిత్వ శాఖలోని ఉన్నతాధికారులకు వెంటనే అందేలా రాష్ట్ర ప్రభుత్వ రెసిడెంట్ కమిషనర్ ద్వారా లేఖను స్వయంగా అందజేయాలని కూడా మంత్రి ఆదేశించారు. సమీక్ష సందర్భంగా అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఇటీవల కేంద్ర జల్ శక్తి మంత్రి చేసిన ప్రకటనలు, మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన లేఖలు సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వాలే బ్యారేజీల నిర్వహణపై నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నప్పటికీ, ఎన్‌డీఎస్ఏ నివేదికలో స్పష్టంగా సూచించిన 'ఫ్రీ-ఫ్లో విధానంలో కొనసాగించాలి' అనే అంశంపై ప్రత్యేకంగా ఎలాంటి మార్గదర్శకాలు ఇవ్వలేదని వివరించారు. మంత్రి మాట్లాడుతూ, కాళేశ్వరం బ్యారేజీలపై జరుగుతున్న ప్రతి శాస్త్రీయ పరిశీలన, ప్రతి సాంకేతిక పరీక్ష కేంద్ర ప్రభుత్వం, ఎన్‌డీఎస్ఏ సూచనల ప్రకారమే నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల భద్రత, నిర్మాణాల స్థిరత్వం, శాస్త్రీయ ప్రమాణాల విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు. బ్యారేజీల పునరుద్ధరణ పనులపై జరిగిన సమీక్షలో అధికారులు మంత్రి దృష్టికి కీలక అంశాలను తీసుకువచ్చారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ తాజా జీపీఆర్ పరీక్షలు, ఇతర సాంకేతిక సమాచారం విశ్లేషణను తుది దశకు తీసుకెళ్లిందని తెలిపారు. అలాగే అన్నారం బ్యారేజీ రాఫ్ట్ ఫౌండేషన్ కింద కూడా ఖాళీలు ఉన్నట్లు సూచించే సాంకేతిక ఆధారాలు లభించాయని, ప్రస్తుత పరిస్థితుల్లో అక్కడ కూడా నీటిని నిల్వ చేయడం సురక్షితం కాదని అధికారులు వివరించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న అధ్యయనాల ఆధారంగా మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ కాన్సెప్ట్ డిజైన్ ఈ ఆగస్టు నెలాఖరులోగా సిద్ధమవుతుందని, మధ్య సెప్టెంబర్ నాటికి ప్రాథమిక వ్యయ అంచనాలు కూడా సిద్ధం కానున్నాయని అధికారులు తెలిపారు.

న్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన అదనపు సాంకేతిక విశ్లేషణలు మరో రెండు వారాల్లో పూర్తవుతాయని వెల్లడించారు. అనంతరం వాటిని టెక్నికల్ ఓవర్‌సైట్ కమిటీ ముందు ఉంచాలని మంత్రి ఆదేశించారు. పంపింగ్‌కు అవసరమైన అప్‌స్ట్రీమ్ నీటి మట్టం ప్రస్తుతం కొనసాగించే పరిస్థితి లేదని, తాత్కాలిక ఏర్పాట్లతో పంపింగ్‌కు ప్రయత్నించడం వల్ల ఫలితం లేకపోవడమే కాకుండా బ్యారేజీల కింద ఉన్న నిర్మాణ సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని వివరించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, 'కాళేశ్వరం బ్యారేజీల విషయంలో ఒక్క అడుగు కూడా రాజకీయ ఒత్తిళ్లతో వేయం. ప్రతి నిర్ణయం శాస్త్రీయ ఆధారాలు, ఇంజినీరింగ్ ప్రమాణాలు, నిపుణుల సిఫారసుల మీదే ఆధారపడి ఉంటుంది. ప్రజల భద్రతే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యం' అని స్పష్టం చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పురోగతిపైనా మంత్రి సమీక్ష నిర్వహించారు.

# దీన్ దయాళ్ నగర్‌లో ఘనంగా శ్రీ దుర్గా మాత ఆలయ ప్రథమ వార్షికోత్సవం

**-- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ ఏ-బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి**

బాలానగర్ జులై 25 ( పీపుల్స్ న్యూస్)
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ డివిజన్ పరిధిలోని దీన్ దయాళ్ నగర్ కాలనీలో శ్రీ దుర్గా మాత ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్, సభ్యుల ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ అధ్యక్షుడు, భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి వేడుకలకు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. నాగిరెడ్డి మాట్లాడుతూ, జగజ్జనని శ్రీ దుర్గా మాత కటాక్షం ప్రతి కుటుంబంపై నిలిచి, ప్రజలందరూ ఆయురా రోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించా రు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత మరింత బలోపేతం కావాలని



అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ వార్షికోత్స వాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక పూజలు, హారతులు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తి భావంతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో, పుష్పాలంకరణలతో శోభాయమానంగా అలంకరించ బడగా, వేడుకలు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూము సంతోష్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి, నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, మ హిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాం ్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్క రూ సహకరించాలని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కోరారు.


# దొంగతనాలకు పాల్పడుతున్న మైనర్ నేరస్థుడికి 2 సంవత్సరాల జైలు శిక్ష

హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 24 (పీపుల్స్ న్యూస్) :
దొంగతనాలకు పాల్పడుతున్న మైనర్ నేరస్థుడికి 2 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. ఈ సంఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం....... లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే అధికారుల క్వార్టర్లలో చోరీలకు పాల్పడిన ఒక మైనర్ (చట్టంతో ఘర్షణ పడుతున్న బాలుడు - జజూ) కు గౌరవ ఎ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం 2 సంవత్సరాల శిక్ష విధించింది. 16 సంవత్సరాల వయస్సు గల ఒక మైనర్ బాలుడు అలవాటుపడిన నేరస్థుడు గతంలో కూడా దాదాపు 8 నేరాలలో భాగస్వామిగా ఉన్నాడు. ఇటీవల లాలాగూడ పరిధిలోని రైల్వే అధికారుల బంగళాల్లోకి ప్రవేశించి నగదు , ఇతర విలువైన వస్తువులను దొంగిలించాడు. ఈ ఘటనలపై లాలాగూడ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. సిసిటివి కెమెరా దృశ్యాల ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు సదరు బాలుడిని గుర్తించి, అదుపులోకి తీసుకుని న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. శుక్రవారం నాంపల్లిలోని ఎ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి వి. సౌమ్య విచారణ పూర్తి చేసి తీర్పు వెలువరించారు. బాలుడిపై మోపబడిన నేరాలు రుజువు కావడంతో, అతడిని గాజులరామారంలోని ప్రభుత్వ బాలుర ప్రత్యేక గృహానికి 2 సంవత్సరాల కాలపరిమితికి పంపాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన దర్యాప్తు అధికారులు జి. అమర్ సింగ్ (ఎస్.ఐ) పి. ఛత్రపతి విలియమ్స్/విజయ్ (ఎస్.ఐ), ప్రాసిక్యూషన్ తరుపున వాదనలు వినిపించిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీలత, అలాగే కోర్టు విధుల పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టిన చిలకలగూడ డివిజన్ సీడిఓ పిసి 9891 సి. ప్రవీణ్ కుమార్ సేవలను అధికారులు అభినందించారు.

# పాలకుల వివక్షపై పాత్రికేయులు పోరాటాలకు సిద్ధం కావాలి: మామిడి సోమయ్య

**-- టీడబ్ల్యూజేఎఫ్ కూకట్‌పల్లి మహాసభ ఘనంగా నిర్వహణ**
**- నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**


బాలానగర్ జులై 25 ( పీపుల్స్ న్యూస్)
తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, ఎన్నో త్యాగాలకు సిద్ధమైన పాత్రికేయులు నేడు పాలకుల వివక్ష, నిర్లక్ష్యానికి గురవుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు కనీస అక్రెడిటేషన్ కార్డులు కూడా సక్రమంగా అందించలేని పరిస్థితి నెలకొనడం దురదృష్టకరమని, తమ హక్కుల కోసం రోడ్డెక్కి పోరాటాలు చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని పేర్కొన్నారు. శుక్రవారం కూకట్‌పల్లిలోని ఏఎస్ రాజు నగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ కూకట్‌పల్లి నియోజకవర్గ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ రాజీలేని పోరాటం చేస్తుందని, ప్రభుత్వం న్యాయమైన డిమాండ్లను నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలం బిస్తోందని, గతంలో ఉన్న రైల్వే ప్రయాణ చార్జీలపై 50 శాతం రాయితీని రద్దు చేయడం పాత్రికేయులకు తీవ్ర అన్యాయమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలపై




ఈ నెల 27న “ఛలో పార్లమెంట్” కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్‌ను మరింత బలోపేతం చేసి, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి గానీ, ఏ ఒక్క మీడియా సంస్థకు గానీ అనుబంధం కాదని, ఈ విషయంలో ఎలాంటి అపోహలకు తావివ్వొద్దని స్పష్టం చేశారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కట్టెల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ సభ్యుడు జగదీశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాగరాజు గౌడ్, సీనియర్ జర్నలిస్టులు విద్యా వెంకట్, ఎర్ర యాకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్, ఉపాధ్యక్షుడు కొండల్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. కూకట్‌పల్లి నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నికమహాసభ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం:అధ్యక్షుడు -- ఎర్ర యాకయ్యఉపాధ్యక్షుడు -- బొమ్మ గోపిప్రధాన కార్యదర్శి -- అంజిబాబుసంయుక్త కార్యదర్శి -- నాగార్జునకోశాధికారి -- షబ్బీర్కార్యవర్గ సభ్యులు -- నాగరాజు గౌడ్, సైదు, శ్యాం సుందర్, జె. నవీన్, సుజాతరాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు -- మహేందర్మహాసభలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాడాలని, పాత్రికేయుల హక్కుల పరిరక్షణే ఫెడరేషన్ ప్రధాన లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు.

# జేఎన్‌టీయూహెచ్‌లో ఎం.టెక్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజినీరింగ్ కోర్సును పునరుద్ధరించాలి

**- రీసెర్చ్ స్కాలర్ విద్యార్థులు.**


Date: 23-07-2026.

4254/2

To
The Registrar,
JNTU Hyderabad,
Kukatpally,500085.

Subject: Request for Restoration of M.Tech (Transportation Engineering) Programme in UCEST Hyderabad and Inclusion in Phase-II TGPGECET Counselling.

Respected Madam,

We, the students of the Department of Civil Engineering, respectfully submit this representation requesting the restoration of the M.Tech (Transportation Engineering) programme offered at the JNTUH University College of Engineering Science and Technology (UCEST) Hyderabad.

Transportation Engineering is one of the most important specializations in Civil Engineering, playing a vital role in the development of highways, smart cities, metro rail systems, intelligent transportation systems (ITS), traffic management, road safety, logistics, and sustainable mobility. As India continues to invest heavily in modern transportation infrastructure, the demand for qualified Transportation Engineers is increasing significantly.

We understand that the programme has been discontinued for the current academic year, reportedly due to the shortage of regular faculty. However, we respectfully submit that faculty shortage is a temporary issue and should not result in the permanent discontinuation of such an important academic programme. The University may consider engaging qualified contract or guest faculty until regular faculty recruitment is completed.

We also request the University to maintain uniformity in academic decisions, as similar postgraduate programmes have reportedly been permitted in other campuses despite faculty vacancies. Therefore, we request that the same consideration be extended to the M.Tech (Transportation Engineering) programme at UCESTH.

24/7/26
DISPATCH
JNTUH, Kukatpally
Hyderabad-50008

కూకట్ పల్లి, జూలై 24 (పీపుల్స్ న్యూస్):
జేఎన్టీయూ హైదరాబాద్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ హైదరాబాద్ లో 2026-27 సంవత్సర ఎ.టెక్ అడ్మిషన్ కి గాను పీజీ ఈసెట్ మొదటి దశ అడ్మిషన్ కౌన్సిలింగ్ లో ఎ. టెక్ ట్రాన్స్‌పోర్టేషన్ బ్రాంచ్ తీసివేయడం జరిగింది. శుక్రవారం యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రో . జయలక్ష్మి ని , రెక్టర్ ప్రో. దామోదరం ని కలిసి రెండవ దశలో కౌన్సిలింగ్ లో ట్రాన్స్ఫర్టేషన్ ఇంజనీరింగ్ బ్రాంచ్ పెట్టే విధంగా చొరవ చూపాలి అని లేఖను అందజేశారు. జేఎన్టీయూ హైదరాబాద్ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ లకావత్ భాను ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ భారతదేశం స్మార్ట్ రవాణా వ్యవస్థలు, స్మార్ట్ సిటీలు, ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్స్, ఎలక్ట్రిక్ మొబిలిటీ, మెట్రో రైళ్లు, హై-స్పీడ్ కారిడార్లు, ఎక్స్‌ప్రెస్‌వేలు, డిజిటల్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజినీర్ల అవసరం గణనీయంగా పెరుగుతోందన్నారు. ఇలాంటి సమయంలో జేఎన్‌టీయూహెచ్ పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న ఎం.టెక్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్ కోర్సును ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి నిలిపివేయడం పట్ల విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెగ్యులర్ ఫ్యాకల్టీ కొరత అనే కారణంగా చూపుతు తీసివేయడం సరియైన నిర్ణయమన్నారు. ఒకే రెగ్యులర్ ప్రిన్సిపాల్‌తో కొత్త యూనివర్సిటీ అనుబంధ కళాశాలల్లో పలు డిపార్ట్మెంట్ లు కొనసాగుతుండటం, లిజేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, సుల్తాన్‌పూర్ లో రెగ్యులర్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ లేకపోయినా ఎం.టెక్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ మూడు సంవత్సరాలుగా అనుమతులు ఇవ్వడం వంటి అంశాలు ఈ నిర్ణయంపై సందేహాలకు తావిస్తున్నాయని, విద్యార్థుల సంఖ్యను అవసరమైతే తాత్కాలికంగా తగ్గించడం, లేదా రెగ్యులర్ అధ్యాపకుల నియామకం పూర్తయ్యే వరకు కాంట్రాక్ట్/గెస్ట్ ఫ్యాకల్టీ ద్వారా కోర్సును కొనసాగించడం వంటి ప్రత్యామ్నాయాలను పరిశీలించాలి. కోర్సునే పూర్తిగా నిలిపివేయడం శాశ్వత పరిష్కారం కాదు,జేఎన్‌టీయూహెచ్ యాజమాన్యం, సంబంధిత ఉన్నత విద్యా అధికారులు పునఃసమీక్షించి, ఎం.టెక్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్ కోర్సును తక్షణమే పునరుద్ధరించి, కనీసం రెండో దశ కౌన్సెలింగ్‌లో ప్రవేశాలకు అవకాశం కల్పించాలని కోరుకుంటున్నాము. లేనియడల గవర్నర్ , రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం అని కోరారు. ఈ కార్యక్రమంలో తేజావత్ రాహుల్, అరవింద్,జగదీష్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్భాటాలకు దూరంగా.. సేవలో కేటీఆర్ జన్మదినం

**-- బాలానగర్‌లో రోగులకు పండ్ల పంపిణీ.. అనంతరం విద్యార్థులపై దాడులకు నిరసనగా ఇందిరా పార్క్ ధర్నాకు ఆవుల రవీందర్ రెడ్డి**

బాలానగర్ జులై 25 ( పీపుల్స్ న్యూస్)
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు జన్మదినాన్ని ఆర్భాటంగా కాకుండా ప్రజాసేవతో నిర్వహించాలని పార్టీ శ్రేణులకు ఇచ్చిన పిలుపు మేరకు బాలానగర్ డివిజన్‌లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుతూ ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఇటీవల ఢిల్లీలో విద్యార్థులు, యువతపై జరిగిన దాడులు, మరోవైపు రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురవక రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తన 50వ జన్మదిన వేడుకలను ఆర్భాటంగా నిర్వహించవద్దని, ఆ ఖర్చును సమాజ సేవకు వినియోగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆయన విజ్ఞప్తిని గౌరవిస్తూ బాలానగర్ డివిజన్‌లో ఈ సేవా కార్యక్రమం నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వచ్చిన రోగులకు, వారి కుటుంబ సభ్యులకు పండ్లు పంపిణీ చేశారు. రోగుల ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ఆకాంక్షిస్తూ వారికి ధైర్యం చెప్పి



పరామర్శించారు. సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడం, అవసరంలో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు పేర్కొన్నారు. అనంతరం ఢిల్లీలో విద్యార్థులు, యువతపై జరిగిన దాడులను నిరసిస్తూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద కేటీ రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు బాలానగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై పోరాటం చేయడంతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహించడం బీఆర్ఎస్ పార్టీ సంస్కృతి అని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, రైతుల సమస్యలు, యువత భవిష్యత్తు వంటి అంశాలపై పార్టీ ఎల్లప్పుడూ ప్రజల తరఫున నిలబడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భూముల హక్కుల శాశ్వత భద్రత కోసం భూ భారతి



**కోరుట్ల రూరల్, జూలై 24 :** ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా చేడుతున్న భూ భారతి రీసర్వేలో భూముల హక్కులకు శాశ్వత భద్రత లభిస్తుందని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని సంగెం గ్రామంలో సంగమేశ్వర ఫంక్షన్‌హల్‌లో నిర్వహించిన భూ భారతి రీసర్వే అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. భూ సర్వేలో రైతులు చురుకుగా పాల్గొన్ని సర్వేబృందానికి సహకారం అందించాలని సూచించారు. ప్రతి రైతుకు భూ భారతి చట్టం ప్రకారం9(1) నోటీసులు జారీ చేసి ముందస్తు సమాచారం అందజేస్తారని తెలిపారు. నోటీసులో పేర్కొన్న తేదీ, సమయానికి రైతులు తప్పనిసరిగా తమ భూమి వద్ద ఉండాలని సూచించారు. అనంతరం సంగమేశ్వర దేవాలయ సమీపంలో మొక్కలు నాటి వాటి పరిరక్షణకై టీగార్డులను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అదికారి జీవకర్ రెడ్డి, తహసిల్దార్ కృష్ణ చైతన్య, ఆర్ఐ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ చీటి స్వరూప వెంకటరావులతో పాటు గ్రామస్థులు, రెవ్వేనూ సిబ్బంది పాల్గొన్నారు.

# సంఘం అభివృద్ధి, సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలి

**- నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపినడా. చందుపట్ల కీర్తి రెడ్డి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, విశాలజ్యోతి:
జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని శాయంపేట మండల కేంద్రంలో నిర్వహించిన చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. చందుపట్ల కీర్తి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులు బాసని ప్రకాష్, ఉపాధ్యక్షులు దిడ్డి రమేష్, కార్యదర్శి వనం దేవరాజ్, కోశాధికారి బాసని నవీన్, డైరెక్టర్ వాల్పదాసు స్వరూప గార్లను శాలువాలతో ఘనంగా సన్మానించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా డా. చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ, చేనేత రంగం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం, అభ్యున్నతి కోసం



కేంద్ర ప్రభుత్వం ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. నూతన పాలకవర్గం చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, సహకార సంఘం అభివృద్ధితో పాటు సభ్యుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేసి ఆదర్శంగా నిల వాలని ఆకాంక్షించా ్. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నా యకులు రాయరాకుల మొగిలి, మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ, నాయకులు ఉప్పురాజు సంజీవ్, రాజశేఖర్, ఎర్ర రాకేష్ రెడ్డితో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, చేనేత సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

శనివారం,
జూలై 25, 2026
హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక



# జాతీయ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం.



**దౌల్తాబాద్ జూలై 24**
జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకుని సిద్దిపేట జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చిన ముత్యాల నర్సింలు రజక ధమ్మచారి, మహమ్మద్ సుల్తాన్ ఉమర్ లకు ఈ నెల 26వ తేదీ ఆదివారం ఉదయం 11:00 గంటలకు ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి ఉప్పర మల్లేశం తెలిపారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ జాతీయ స్థాయి అవార్డు గ్రహీతలకు దౌల్తాబాద్ మండల కేంద్రం శ్రీ వేంకటేశ్వర ఫంక్షన్ హాల్, రామాయంపేట రోడ్ లో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మహనీయుల సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, బుద్ధుడు – మహాత్మా జ్యోతిరావు ఫూలే–డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల ప్రచారం, సామాజిక చైతన్యం, సేవా కార్యక్రమాల్లో విశేష కృషి చేసినందుకు బీఎస్ఐ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు రజక ధమ్మచారికి జాతీయ "గౌతమ బుద్ధ" అవార్డు లభించింది. అలాగే సమాజ సేవ, విద్య, మానవతా కార్యక్రమాల్లో విశిష్ట సేవలు అందించినందుకు సోషల్ రీఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ సుల్తాన్ ఉమర్‌కు "జాతీయ సేవ రత్న" అవార్డు లభించిన సందర్భంగా వారిని కూడా ఈ వేదికపై ఘనంగా సన్మానించనున్నారు. ఈ కార్యక్రమాన్ని బీఎస్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ, బుద్ధ విహార్ మైత్రి సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ, ధమ్మపద ఫిలోమత్ సొసైటీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. కాబట్టి బౌద్ధ అభిమానులు, అంబేద్కర్ వాదులు, ప్రజాస్వామిక వాదులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు శంకర్ బోధి, ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు, కోశాధికారి సాయిబాబు, జిల్లా కమిటీ కమిటీ సభ్యులు తిరుపతి రావు, నాగరాజు, తిరుపతి, బాలపోచయ్య, మెండే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# బిజేపి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన సీనియర్ నాయకులు తాండ్ర వినోద్ రావ్ పుట్టినరోజు వేడుక.







**ఖమ్మం/జులై24/(పీపుల్స్ న్యూస్)**
భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో మరియు పైనంపల్లి గ్రామం లో బీజేపీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం పార్లమెంట్ కు పోటీచేసిన అభ్యర్థి గౌరవనీయులు శ్రీ తాండ్ర వినోద్ రావు పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది , అనంతరం స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో ఫ్రూట్స్ పంచడం జరిగింది ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ , ఉమ్మడి ఖమ్మం జిల్లా ముద్దు బిడ్డ,సమర్ధవంత నాయకులు, నిరంత్ర ప్రజా సేవకులు, స్నేహశీలి, విద్యావంతులు నిస్వార్ధ నాయకులు, సేవా దృపకదం గల నాయకులు గౌరవనీయులు,శ్రీ తాండ్ర వినోద్ రావు వారు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఉన్నంత పదవులు అధిరోహించాలని వారి సేవ ఖమ్మం జిల్లా ప్రజలకు మరియు బీజేపీ పార్టీ అవసరం అని అన్నారు, వారి జన్మదినం చేసుకోవడం అదృష్టం అని అన్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు షేక్ షర్ఫుద్దీన్, సూరెపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినూద్దీన్, జెల్లా సురేష్, కాళంగి వెంకటేశ్వర్లు, కందరబోయిన గోపి, పిట్టల సూరిబాబు,ఎలిగేటి గిరి తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థినులకు ఏకరూప దుస్తుల పంపిణీ: మండల విద్యాధికారి గజ్జేల కనకరాజు.





**దౌల్తాబాద్, జూలై 24**
దౌల్తాబాద్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో విద్యార్థినులకు ఏకరూప దుస్తులను మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. కేజీబీవీల్లో చదువుతున్న విద్యార్థినులకు ఏకరూప దుస్తుల పంపిణీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థినులతో మాట్లాడి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శారద, సీఆర్టీలు మంజుల, రమాదేవి, అనిత, మమత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా త్రాగునీటి అవసరాలకు గోదావరి జలాలు... రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

● ఏన్కూరు కెనాల్ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించిన డిప్యూటీ సీఎం







**ఖమ్మం/ జూలై24/(పీపుల్స్ న్యూస్)**
రాష్ట్రంలో నెలకొన్న 'ఎల్ నినో' తీవ్ర వాతావరణ పరిస్థితుల వల్ల ఖమ్మం జిల్లా ప్రజలు తాగునీటి ఎద్దడి ఎదుర్కోకుండా ప్రజా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. భద్రాచలం వద్ద సీతారామ ప్రాజెక్టు నుంచి గోదావరి జలాలను తాగునీటి అవసరాల కోసం ఖమ్మం జిల్లాకు అందిస్తోందని ఆయన అన్నారు. రెండు రోజులుగా నీటిని తరలిస్తున్న గోదావరి జలాలను డిప్యూటీ సీఎం భట్టి శుక్రవారం సాయంత్రం ఏన్కూర్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ రెడ్డిగూడెం వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఎల్ నినో ప్రభావం ఎంత ఉన్నప్పటికీ, జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఉపముఖ్యమంత్రి దిశా నిర్దేశం దిశానిర్దేశం చేశారు. ఏన్కూర్ రెగ్యులేటర్ వద్ద నాగార్జునసాగర్ (చీరా) కాలువలోకి సీతారామ ఎత్తిపోతల పథకం నీటి పంపిణీ ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. సీతారామ ప్రాజెక్టు నుంచి సుమారు 1,500 క్యూసెక్కుల గోదావరి నీటిని ఏన్కూర్ రెగ్యులేటర్ వద్దకు తీసుకువచ్చి, అక్కడి నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా పలు చెరువులకు, ప్రాజెక్టులకు నీటిని తరలింపు జరుగుతోంది. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కోనాయిపల్లిలో ఎస్ఐఆర్ పూర్తి.. అంగన్వాడీ టీచర్ మంజులకు ఘన సన్మానం.



**దౌల్తాబాద్, జూలై 24 )**దౌల్తాబాద్ మండలం కొనాయిపల్లి గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతంగా, సమర్థవంతంగా పూర్తి చేయడంలో విశేష కృషి చేసిన అంగన్వాడి టీచర్ మంజులను గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మంజుల అంకితభావంతో పనిచేసి గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చారని ప్రశంసించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఇంటింటికీ వెళ్లి ప్రక్రియను వేగంగా పూర్తి చేయడంలో ఆమె చేసిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, సిబ్బంది తదితరులు పాల్గొని మంజులకు శుభాకాంక్షలు తెలిపారు.

# జర్నలిస్టులకు అండగా టి.డబ్ల్యూ.జే.ఎఫ్

**కూకట్ పల్లి, జూలై 24: (పీపుల్స్ న్యూస్)**
జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే వరకు నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య అన్నారు. కూకట్ పల్లిలోని ఏ ఎస్ రాజు నగర్ కమ్యూనిటీ హాలులో శుక్రవారం రోజు కూకట్ పల్లి నియోజకవర్గం మహాసభ నిర్వహించారు. ఆ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సోమయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డుతో పాటు హెల్త్ కార్డు ఇతర సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వంతో పోరాటం చేస్తామన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా జర్నలిస్టులను మోసం చేసింది అన్నారు. మూడు నెలలు గడుస్తున్నప్పటికీ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వలేని అసమర్థ స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. సంఘం ఏర్పాటు నుండి నేటి వరకు నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ ఐక్యమత్యం తోనే అన్ని సాధ్యమవుతాయన్నారు. జర్నలిస్టులను విడదీయడం వల్ల వారి సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగే విధంగా ఇతర సంఘాలు కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వంతోపాటు వారితో కుమ్మక్కైన జర్నలిస్టు సంఘాల ఎత్తులను చిత్తు చేసే విధంగా భవిష్యత్తులో వ్యూహాత్మక పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఐక్యత లోపించడం వల్ల కూకట్ పల్లి నియోజకవర్గంలోని జర్నలిస్టులు ఇప్పటికే చాలా వరకు నష్టపోయారని గుర్తు చేశారు. అనంతరం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం కూకట్ పల్లి నియోజకవర్గ కమిటీని ప్రతిపాదించగా మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించిగా.. అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య, ఉపాధ్యక్షులుగా బొమ్మ గోపి, ప్రధాన కార్యదర్శిగా నాగుల అంజిబాబు, కోశాధికారిగా షబ్బీర్, కార్యవర్గ సభ్యులుగా నవీన్, సుజాత, నాగరాజు గౌడ్, శ్యాంసుందర్, సైదులు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ విద్యా వెంకట్, టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు దామెర జగదీశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాగరాజు గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ రవికుమార్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు వంగాల కొండల్ రెడ్డి, చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సాంకేతికత ఆధారిత పోలీసింగ్‌తోనే సైబర్ నేరాలకు సమర్థవంతమైన అడ్డుకట్ట వేయవచ్చు

**● రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి. ఆనంద్**






**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో జూలై 24 (పీపుల్స్ న్యూస్) :** సాంకేతికత ఆధారిత పోలీసింగ్‌తోనే సైబర్ నేరాలకు సమర్థవంతమైన అడ్డుకట్ట వేయవచ్చని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి. ఆనంద్ అన్నారు. గురువారం రాష్ట్రంలోని అన్ని పోలీసు యూనిట్ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డీజీపీ, సైబర్ సెక్యూరిటీ, ఈ–జీరో ఎఫ్ఐఆర్ , క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ అమలుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ పెరుగుతున్న సైబర్ నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే తెలంగాణ పోలీసులు సాంకేతికతలో ఎప్పటికప్పుడు ముందుండాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన అన్ని సైబర్ భద్రత ప్రమాణాల్లో తెలంగాణ అత్యుత్తమ పనితీరు కనబరిచి జాతీయ స్థాయిలో అగ్రస్థానాన్ని సాధించేలా అన్ని పోలీసు యూనిట్లు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. , ప్రధానమంత్రి ప్రగతి వేదిక ద్వారా దేశవ్యాప్తంగా కీలక ప్రాజెక్టులు, పాలనకు సంబంధించిన కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. దేశంలో రోజురోజుకు పెరుగుతున్న సైబర్ మోసాలు, ముఖ్యంగా “డిజిటల్ అరెస్ట్” పేరుతో జరుగుతున్న మోసాలపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోందన్నారు. కేంద్ర హోంశాఖ పరిధిలోని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (×4జ) రాష్ట్రాల సైబర్ భద్రత పనితీరును క్రమం తప్పకుండా సమీక్షిస్తోందని డీజీపీ తెలిపారు. మొత్తం తొమ్మిది కీలక పనితీరు సూచికల (ఖూ×ం) ఆధారంగా రాష్ట్రాలకు జాతీయ ర్యాంకులు కేటాయిస్తారని, ఆ అన్ని అంశాల్లో తెలంగాణ పోలీసులు మరింత సమర్థవంతంగా పనిచేసి జాతీయ స్థాయిలో అగ్రస్థానాన్ని సాధించాలని సూచించారు. రాష్ట్రంలో ఈ–జీరో ఎఫ్ఐఆర్ వ్యవస్థ అమలు ఇంకా పూర్తిస్థాయిలో జరగాల్సి ఉందని డీజీపీ పేర్కొన్నారు. ప్రతి యూనిట్ ఈ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. సైబర్ నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్న డీజీపీ, కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాలతో పాటు ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించాలని సూచించారు. సాంకేతిక ఆధారిత దర్యాప్తు విధానాలపై ప్రత్యేక దృష్టి సారించాలని డీజీపీ పేర్కొన్నారు. సైబర్ నేరాల దర్యాప్తుతో పాటు సాధారణ పోలీసింగ్‌లో కూడా క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ ను పూర్తిస్థాయిలో వినియోగించి దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయెల్, టీ–స్పార్క్ ఎస్పీ రూపేష్, సైబర్ సెక్యూరిటీ ఎస్పీ సాయి శ్రీ తో పాటు రాష్ట్రంలోని వివిధ పోలీసు యూనిట్ల సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రిటైర్ ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలి

**- ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్**



**భద్రాద్రి కొత్తగూడెం**
రిటైర్ అయిన ఉద్యోగుల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, కవి సినీగీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. పెండింగ్ బకాయిల విషయంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందించినట్లుగా పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ నెలలో రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగుల అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత మూడు సంవత్సరాలుగా బకాయిలు రానటువంటి ప్రభుత్వ ఉద్యోగుల జీవితాలు రోడ్డున పడ్డాయని దాదాపు 80 మందికి పైగా ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల పట్ల చూపిన నిర్లక్ష్యాన్ని ఉదాసీనతను అన్యాయాన్ని జీర్ణించుకోలేని ప్రభుత్వ ఉద్యోగులు అందరూ కూడా సంఘటితంగా ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు నిచ్చి గత ప్రభుత్వాన్ని గద్దె దింపడం జరిగిందని అటువంటి అభిమానించే ప్రభుత్వ ఉద్యోగులను దూరం చేసుకోవద్దని ప్రభుత్వ ఉద్యోగులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు మనుగడ సాగించలేదని హితవు చెప్పారు. సమస్యపై మల్లు భట్టి విక్రమార్క స్పందిస్తూ గత ప్రభుత్వం అవినీతి అరాచకాలతో గద్దె దిగుతూ ఖాళీ ఖజానా తమకు అందించిందని ప్రజలకు ఇచ్చిన ఆరు స్కీముల వాగ్దానాల అమలుతో పాటు రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలన్నిటిని కూడా చెల్లించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందని చెప్పినట్లుగా శివకుమార్ పేర్కొన్నారు. త్వరలోనే జూన్ నాటికి రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగుల అన్ని రకాల బకాయిలను తప్పకుండా చెల్లిస్తామని మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పినట్లుగా శివ కుమార్ వివరించారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**- పరిశోధక విద్యార్థుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం**



**కాకతీయ యూనివర్సిటీ,:**
నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంత్రి పదవి నుంచి తొలగించాలని ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జిని నిరసిస్తూ కేయూ మొదటి గేటు వద్ద పరిశోధక విద్యార్థుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 152 పరీక్షల పేపర్లు లీకయని, పరీక్ష పేపర్ లీకేజీ వల్ల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, 29 ఏళ్ల క్రితం ఒడిశా లో పేపర్ లీకేజ్ కి వ్యతిరేకంగా ఆందోళన చేసిన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రస్తుతం నీట్ పేపర్ లీకేజీ తో విద్యార్థులు నష్టపోతే ఎందుకు రాజీనామా చేయడం లేదని ప్రశ్నించారు. నీట్ పేపరు లీకేజ్ కి కారణమైన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థులపై కర్కశంగా వ్యవహరించి లాఠీచార్జి చేయడం దుర్మార్గమైన చర్యా అని లాఠీచార్జిపై ప్రధాని మోడీ స్పందించి విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని , విద్యార్థులపై లాఠీ చార్జి కి చేసిన వారిని సస్పెండ్ చేయాలని, ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు నష్టపరిహారం అందించాలని , విద్యాశాఖ మంత్రిని పదవ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేయూ పరిశోధక విద్యార్థులు కలకోట్ల సుమన్, మట్టెడ కుమార్, డి.తిరుపతి, మహబూబ్ పాషా, గుండేటి సుమన్, బొచ్చు తిరుపతి, చింత ఆంజనేయులు లు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తును దోచుకుంటున్న పాలకులపై ఉద్యమిద్దాం

**వనపర్తిలో ఘనంగా ఎఐవైఎఫ్ 3వ జిల్లా మహాసభలు**

**ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర**






**వనపర్తి,జూలై 24 (పీపుల్స్ న్యూస్) :** యువత భవిష్యత్తును దోచుకుంటున్న పాలకులపై ఉద్యమించాలని, బీజేపీ నిరంకుశ విధానాలు దేశానికి ప్రమాదకరమని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. ఎఐవైఎఫ్ వనపర్తి జిల్లా 3వ మహాసభ వనపర్తి లోని సిపిఐ కార్యాలయం కటికనేని గోపాల్ రావ్ భవన్ లో జిల్లా అధ్యక్షుడు మహేష్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. మహాసభల సూచికగా యువజన సంఘ జెండాను ఎఐవైఎఫ్ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సురేష్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర. మాట్లాడుతూ వనపర్తి జిల్లా యువత నేడు తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందన్నారు, నిరుద్యోగం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జాప్యం, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ విధానాలు, పరిశ్రమల కొరత, నైపుణ్యాభివృద్ధి అవకాశాల లేకపోవడం, రైతు కుటుంబాల యువత ఉపాధి కోసం వలస వెళ్లాల్సిన పరిస్థితి, ప్రభుత్వ విద్య,వైద్య రంగాల నిర్లక్ష్యం, గిగ్ వర్కర్ల దోపిడీ వంటి సమస్యలు యువత భవిష్యత్తును చీకటిలోకి నెట్టుతున్నాయన్నారు . ప్రజల పన్నులతో నడవాల్సిన ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేసి, కార్పొరేట్ ప్రయోజనాల కోసం యువత జీవితాలతో చెలగాటమాడుతున్న పాలకులను ఎఐవైఎఫ్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. జిల్లా అభివృద్ధి అంటే కేవలం ప్రకటనలు కాదని, శాశ్వత ఉద్యోగాలు, పరిశ్రమలు, ప్రభుత్వ విద్యా సంస్థలు, నాణ్యమైన వైద్యం, క్రీడా నైపుణ్య కేంద్రాలు కల్పించడమే నిజమైన అభివృద్ధి అని వారు స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా నీట్ పరీక్షల నిర్వహణలో పారదర్శకత, విద్యార్థులకు న్యాయం, విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం ఢిల్లీలో కొనసాగుతున్న విద్యార్థి––యువజన ఉద్యమాలు దేశ యువత ఆవేదనకు ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. విద్యను హక్కుగా కాకుండా వ్యాపారంగా మార్చే విధానాలు, పరీక్షల నిర్వహణలో లోపాలు, విద్యార్థుల భవిష్యత్తును అనిశ్చితిలోకి నెట్టే పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వం వెంటనే బాధ్యత వహించి సమగ్ర సంస్కరణలు చేపట్టాలని ఎఐవైఎఫ్ డిమాండ్ చేస్తోందన్నారు. విద్యను కార్పొరేట్ లాభాల సాధనంగా కాకుండా రాజ్యాంగబద్ధమైన హక్కుగా పరిరక్షించాలన్నదే ఎఐవైఎఫ్ ఉద్యమాల ప్రధాన లక్ష్యమన్నారు. సీపీఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కే. విజయరాములు. మాట్లాడుతూ నేటి యువత కేవలం ఉద్యోగం సాధించడం మాత్రమే కాకుండా, సమాజాన్ని శాస్త్రీయ దృక్పథంతో అర్థం చేసుకునే సైద్ధాంతిక అవగాహన కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. “శాంతి,అభ్యుదయం, శాస్త్రీయ సోషలిజం” అనే ఎఐవైఎఫ్ సిద్ధాంతాన్ని యువతలో విస్తృతంగా తీసుకెళ్లి, ప్రజా సమస్యలపై చైతన్యం పెంపొందిస్తూ ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. రాష్ట్ర మహాసభలు యువతకు సైద్ధాంతిక దిశానిర్దేశం చేసి, ప్రజా ఉద్యమాలను మరింత శక్తివంతం చేసే వేదికగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బిజ్జ శ్రీనివాసులు. మాట్లాడతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రైవేటీకరణ, కార్మిక వ్యతిరేక విధానాలు, విద్య––ఉపాధి రంగాలపై పెరుగుతున్న కార్పొరేట్ ఆధిపత్యం యువత ఆశయాలను దెబ్బతీస్తున్నాయన్నారు . మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కూడా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వేగంగా అమలు చేయాల్సిన బాధ్యత నుంచి తప్పించుకోకూడదన్నారు. ఈ పరిస్థితుల్లో యువతను ఐక్యం చేసి, విద్య––ఉపాధి––సామాజిక న్యాయం కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేయడం ఎఐవైఎఫ్ తీసుకుందన్నారు. సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదగిరిగుట్ట, యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగే ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేసి, వనపర్తి నుంచే ప్రజా ఉద్యమాల కొత్త అధ్యాయాన్ని ప్రారంబించాలని వారు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ మహాసభలో ఎఐవైఎఫ్ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ. కూతుబ్, సీపీఐ జిల్లా నేత, ఎఐవైఎఫ్ జిల్లా నిర్మాణ భాద్యులు రమేష్,ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్,ఎఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు విష్ణు, మహబూబ్, పరమేష్, సంతోష్, ప్రసాద్, వెంకటేష్, అశోక్, మోహన్, శ్రీకాంత్, బాలకృష్ణ, మురళి, రాజేష్, భాను ప్రకాష్, వెంకట్ స్వామి, రాము, రామాంజనేయులు లతో పాటు వివిధ మండలాల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీడీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తలపెట్టిన విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

**- బీడీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్**




**కామారెడ్డి జిల్లా,**
కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలోని విద్యాసంస్థలు బంద్ సంపూర్ణం అని బిడిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ అన్నారు. నీట్ పరీక్షల్లో నిర్వాహనలో జరిగిన వర్ష వైపల్యాల పేపర్ లీకేజీలు అవగతవకలు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీలో నేడు రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థలు బంద్ సంపూర్ణ మద్దతు ఇచ్చాయి. బిడిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నిరసన సందర్భంగా జరిగినలాటి ఛార్జ్ ను ఖండిస్తూ ప్రభుత్వ ప్రవేట్ విద్యాసంస్థలు బంద్ పిలుపునిచ్చిన బిడిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ తెలిపారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ని వెంటనే తొలగించాలని ఎన్ టి ఏ ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని విద్యాసంస్థలు బంద్ సంపూర్ణం అన్ని వర్గాల ప్రజలు విద్యార్థులు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుదర్శన్, జిల్లా నాయకుడు గైని శ్రీకాంత్ పాల్గొన్నారు.

శనివారం, జూలై 25, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 6

# పార్లమెంట్ వద్ద నాలుగో రోజూ విపక్ష ఎంపీల నిరసన



**ఢిల్లీ,** నీట్ యూజీ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్ష ఎంపీలు శుక్రవారం పార్లమెంట్ మకరద్వారం వద్ద వరుసగా నాలుగో రోజు నిరసన చేపట్టారు. ఈ క్రమంలో విపక్ష ఎంపీలు కేంద్రం, ధరేంద్ర ప్రధాన్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. అలాగే ధరేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని నినాదాలు చేశారు. కాగా, గురువారం పార్లమెంట్ మకరద్వారం వద్ద ఎన్‌డీఏ, ఇండియా కూటమి ఎంపీలు ఒకేసారి నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. అయితే, విపక్షం ధరేంద్ర ప్రధాన్ రాజీనామాకు పట్టుపట్టగా, నీట్ పేపర్ లీక్ అంశంపై చర్చను ఉద్దేశపూర్వ కంగా విపక్షాలు అడ్డుకుంటున్నాయని అధికార పక్షం ఆరోపిస్తోంది. విపక్షాల డిమాండ్లు ఇవే : కాంగ్రెస్‌నీట్ పేపర్ లీక్‌పై ఆందోళనల వేళ ప్రతిపక్షాల మూడు ప్రధాన డిమాండ్లను కాంగ్రెస్ వెల్లడించింది. " దేశ యువతకు సంబంధించి మాకు మూడు డిమాండ్లు ఉన్నాయి. వాటిని తప్పక కేంద్రం నెరవేర్చాలి. మొదటిది– కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి. రెండోది– విద్యార్థులపై హింసకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి. మూడోది– ప్రధాని నరేంద్ర మోదీ దేశ యువతకు క్షమాపణ చెప్పాలి." అని ఎక్స్‌లో హస్తం పార్టీ పోస్ట్ పెట్టింది. మరోవైపు, పేపర్ లీక్ సంక్షోభం గురించి ప్రధాని నరేంద్ర మోదీ సభలో ప్రకటన చేస్తేనే ఆయన మాటలను తాము ప్రామాణికంగా పరిగణి స్తామని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలిపారు. అర్ధరాత్రి 12 గంటలకు ప్రకటన జారీ చేయడానికి బదులుగా మోదీ సభలోనే మాట్లాడాలని కోరారు. మోదీ హామీ అసత్యమైనది : కేజ్రీవాల్పేపర్ లీక్ చేసిన దోషులను కఠినంగా శిక్షించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటనపై ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. నీట్–2024 పేపర్ లీక్ కేసులో జరిగిన పరిణామాలు ప్రధాని ఇచ్చిన ఆ హామీకి విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. నీట్–2024 పేపర్ లీక్ కేసులో ప్రధాన సూత్రధారి అయిన సంజీవ్ ముఖియాకు బెయిల్ లభించిందని పేర్కొన్నారు. అంతేకాకుండా అతనిపై ఎటువంటి ఆధారాలు లభించలేదని సీబీఐ కోర్టుకు తెలిపిందని గుర్తు చేశారు. నీట్ పేపర్ లీక్ చేసింది సంజీవ్ ముఖియా కాకపోతే ఇంకెవరని ప్రశ్నించారు. నిందితులపై ఆధారాలు సమర్పించనప్పుడు ప్రతిపాదిత ఫాస్ట్ ట్రాక్ కోర్టుల వల్ల ప్రయోజనం ఏముంటుందన్నారు. ప్రధాని ఒక వీడియోను విడుదల చేశారు. అందులో పేపర్ లీక్ కేసుల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసేలా సోమవారం పార్లమెంట్‌లో చట్టం తీసుకురానున్నట్లు దేశ ప్రజలకు చెప్పారు. అయితే ప్రధాని ఇచ్చిన ఈ హామీ ఎంత అసత్యమైనదో నిన్ననే రుజువైంది. పేపర్ లీక్ మాఫియాను మీరు ఎందుకు కాపాడాలనుకుంటున్నారు? దేశానికి ఇలాంటి అసత్య హామీలు ఎందుకు ఇస్తున్నారు? దీనివల్ల దేశ యువత ఇబ్బందులు పడుతోంది."– కేజ్రీవాల్, ఆప్ అధినేతఈ రోజు రాత్రి మమ్మల్ని దీప్కేకేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసే వరకు తమ పార్టీ ఆందోళన కొనసాగుతుందని అభిజీత్ దిప్కే స్పష్టం చేశారు. పరీక్షల అక్రమాలకు బాధ్యత వహించాలనే ఉద్యమ ప్రధాన డిమాండ్ విషయంలో మాత్రం తమ వైఖరిలో మార్పు లేదని తేల్చి చెప్పారు. కేంద్రంతో జరగబోయే చర్చల విషయంలో పార్టీ వైఖరిని పునరుద్ఘాటించారు. చర్చలు ఏవైనా సరే తటస్థ వేదికపైనే జరగాలని కోరారు. తమకు అందిన సమాచారం ప్రకారం శుక్రవారం రాత్రి సీజేపీ బృంద సభ్యులు అరెస్టయ్యే అవకాశం ఉందన్నారు. తమ అరెస్టు తర్వాత కూడా దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని కొనసాగించాలని ఆయన నిరసనకారులకు పిలుపునిచ్చారు. "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు మా నిరసన కొనసాగుతుంది. సోనమ్ వాంగ్‌చుక్ తన నిరాహార దీక్షను విరమించడం మాకు చాలా సంతోషాన్ని, ఊరటను కలిగించింది, ఎందుకంటే ఆయన నిరాహార దీక్ష 26 రోజులకు పైగా సాగింది. ఈ దేశానికి ఆయన ప్రాణం ఎంతో విలువైనది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు జంతర్ మంతర్ వదిలి వెళ్లబోం."– అభిజీత్ దీప్కే, కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు'దేశ యువతను మోసం చేయలేరు'ఫాస్ట్ ట్రాక్ కోర్టుల విషయంలో ప్రభుత్వం ఇస్తున్న హామీలు సరిపోవని సీజేపీ అధికార ప్రతినిధి దీపక్ బలియాన్ తెలిపారు. ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసే వరకు నిరసనలు నిరాటంకంగా కొనసాగుతాయని వెల్లడించారు. ఈ దేశ యువత మేల్కొన్నారని, వారిని మోసం చేయడం సాధ్యం కాదని అన్నారు. తమ ప్రతినిధి బృందం వేదిక వద్ద కేంద్రంతో చర్చలు జరపనుందని చెప్పారు. నీట్ రద్దు చేయాలని చెన్నైలో నిరసనమరోవైపు, నీట్ వివాదం చెన్నైను కుదిపేసింది. నీట్‌ను రద్దు చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది విద్యార్థుల శుక్రవారం చెన్నైలోని బాలన్ ఇల్లం వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

# మహిళా నిరసనకారిని అసభ్యకరంగా తాకిన పోలీస్.



**ముంబై:** విద్యార్థుల నిరసన సందర్భంగా ఒక మహిళా నిరసనకారిని పోలీస్ అధికారి అసభ్యకరంగా తాకాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విమర్శలు వెల్లువెత్తాయి. అయితే ఆ అధికారి ప్రవర్తనను పోలీస్ డిపార్ట్‌మెంట్ సమర్థించింది. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. దాదర్ ప్రాంతంలో విద్యార్థుల నిరసన సందర్భంగా సివిల్ డ్రెస్‌లో ఉన్న పోలీస్ అధికారి ఒక మహిళ పట్ల అనుచితంగా ప్రవర్తించాడు. ఆమెను అభ్యంతరకర రీతిలో పట్టుకుని లాక్కెళ్లాడు. కాగా, ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ముంబై కాంగ్రెస్ అధ్యక్షురాలు వర్షా గైక్వాడ్ ఆ పోలీస్ అధికారి ప్రవర్తనను తప్పుపట్టారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని ఎక్స్ పోస్ట్‌లో డిమాండ్ చేశారు. సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌కు దీనిని ట్యాగ్ చేశారు. మరోవైపు ముంబై పోలీస్ శాఖ ఆ అధికారికి అండగా నిలిచింది. వీడియోలో కనిపించే పోలీస్ అధికారి ఒక పురుష నిరసనకారుడిని పక్కకు లాగుతుండగా, ఆ మహిళ వారి మధ్యలోకి వచ్చిందని ముంబై పోలీసులు తెలిపారు. ఆ సమయంలో ఆ అధికారి వేరే వైపు చూస్తున్నట్లు పేర్కొన్నారు. సీనియర్ అధికారులు ఆ వీడియోను పరిశీలించారని, ఆ అధికారి ప్రవర్తనలో ఎలాంటి తప్పు లేదని వారు అభిప్రాయపడినట్లు ఎక్స్ పోస్ట్‌లో బదులిచ్చారు. అయితే పోలీస్ అధికారి అనుచిత ప్రవర్తనకు సంబంధించిన పూర్తి వీడియో క్లిప్ వెలుగులోకి వచ్చింది. ఆ మహిళను పట్టుకుని లాగుతున్నప్పుడు ఆయన స్పష్టంగా ఆమె వైపే చూశాడు. అలాగే ఆ మహిళ ముందు భాగంపై ఉంచిన తన చేతిని వెనక్కి తీయకపోగా అలాగే ఉంచాడు. ఈ నేపథ్యంలో ఆ పోలీస్ అధికారి ప్రవర్తనను ముంబై పోలీస్ విభాగం సమర్థించడంపై విమర్శలు వెల్లువెత్తాయి.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నిర్ణయం తీసుకోనున్న కేంద్రం



**ఢిల్లీ, జులై 24:** నీట్ పేపర్ లీకేజీ అంశంపై సీజేపీ నేతలతో కేంద్ర ప్రభుత్వం శుక్రవారం చర్చలు జరిపింది. ప్రధాన డిమాండ్ అయిన విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అంశంపై కేంద్రం శనివారం నిర్ణయం తీసుకోనుంది. ఈ మేరకు ఒక రోజు సమయం కోరినట్లు సీజేపీ ప్రతినిధులు తెలిపారు. ఢిల్లీలోని విటల్ పటేల్ హౌజ్‌లో సీజేపీ నేతలు, కేంద్ర మంత్రుల మధ్య శుక్రవారం మధ్యాహ్నం చర్చలు జరిగాయి. సీజేపీ తరపున అధికార ప్రతినిధి సౌరవ్ దాస్, జాతీయ అధికార ప్రతినిధి అశుతోష్ రాంకా చర్చల్లో పాల్గొన్నారు. కేంద్రం తరపున మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ హాజరయ్యారు. వీరి మధ్య దాదాపు రెండు గంటల వరకు చర్చలు సాగాయి. ఈ సందర్భంగా కీలక అంశాలపై చర్చించారు. ఈ చర్చల్లో మూడు ప్రధాన డిమాండ్లను సీజేపీ ప్రతినిధులు కేంద్రం ముందు ఉంచారు. వాటిలో ఒకటి ఇటీవలి ఆందోళనలో పాల్గొన్న ప్రతినిధులపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకూడదు. రెండోది నీట్ పేపర్ లీక్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు పరిహారం అందించడం. ఈ రెండు ప్రధాన డిమాండ్లకు కేంద్రం అంగీకరించిందని చర్చల అనంతరం సీజేపీ ప్రతినిధులు మీడియాకు వెల్లడిచంచారు. అయితే, మరో ప్రధాన డిమాండ్ విషయంలో కేంద్రం సమయం కోరిందన్నారు. నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్ విషయంలో కేంద్రం ఒక రోజు గడువు కోరిందన్నారు. ఈ అంశంపై చర్చించి, శనివారం నిర్ణయం తీసుకుంటామని కేంద్రం చెప్పిందన్నారు. ఈ నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్‌ను కేంద్రం పదవి నుంచి తొలగిస్తుందని భావిస్తున్నట్లు సీజేపీ నేతలు చెప్పారు. ఇదే సమయంలో నీట్ నిర్వహణ, పేపర్ లీకేజీ అరికట్టే అంశంపై ఐదు సూచనలు చేసినట్లు చెప్పారు. మరోవైపు సీజేపీ నేతలతో శనివారం మరో దఫా చర్చలు జరుపుతామని కేంద్ర మంత్రి జేపీ నడ్డా వెల్లడించారు. కేంద్రం తమ పూర్తి డిమాండ్లు నెరవేర్చేవరకు తమ ఆందోళన కొనసాగుతుందని సీజేపీ నేతలు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన భవితవ్యం రేపు తేలనుంది.

# గుజరాత్, అసోంలో వర్ష బీభత్సం 67మందిని రక్షించిన రెస్క్యూ సిబ్బంది



**గుజరాత్:** గుజరాత్‌లో వరద బీభత్సం కొనసాగుతోంది. వల్సాడ్ జిల్లాలో భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. వాపి సిటీ రెవెన్యూ అధికారి కాంతిభాయ్ పర్యవేక్షణలో రెస్క్యూ కార్యకలాపాలు చురుకుగా కొనసాగుతున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పడవలు వినియోగిస్తున్నారు. కొన్ని చోట్ల హెలికాప్టర్లను వాడుతున్నారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, స్థానిక విపత్తు స్పందన దళాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. బాధితులకు అవసరమైన ఆహారం, తాగునీరు, అత్యవసర వైద్య సదుపాయాలను అందించేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా నివారించేందుకు అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. 67 మందిని రక్షించిన రెస్క్యూ సిబ్బందినవసారి జిల్లా సరిఖురాద్ గ్రామంలో వరద నీటిలో చిక్కుకున్న 67 మందిని ఎన్?డీఆర్?ఎఫ్ బృందాలు రక్షించాయి. ఆకస్మిక వరదలతో గ్రామంలో ప్రజలు చిక్కుకుపోయారన్న సమాచారం మేరకు 6వ బెటాలియన్ కు చెందిన ఎన్?డీఆర్ఎఫ్ సిబ్బంది హుటాహుటిన రంగంలోకి దిగి ఈ సహాయక చర్యలు చేపట్టారు. రెస్క్యూ సిబ్బంది కాపాడిన వారిలో 25 మంది మహిళలు, 22 మంది చిన్నారులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఇంకా ఎవరైనా వరద నీటిలో చిక్కుకున్నారా అన్న అనుమానంతో ఆ ప్రాంతంలో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతోందని అధికారులు తెలిపారు. గుజరాత్‌లోని సురేంద్రనగర్ జిల్లాలో భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. లఖ్తర్ తాలూకాకు చెందిన ఓలాక్ గ్రామాన్ని ఒక్కసారిగా వరద నీరు ముంచెత్తడంతో స్థానికులు జలదిగ్బంధంలో చిక్కుకు పోయారు. విపత్కర పరిస్థితులను గమనించిన జిల్లా యంత్రాంగం, పోలీసు, అగ్నిమాపక శాఖల అధికారులు అప్రమత్తమై సంయుక్తంగా సహాయక చర్యలు చేపట్టారు. ఈ రెస్క్యూ ఆపరేషన్ లో భాగంగా వరదల్లో చిక్కుకున్న 27 మంది గ్రామస్తులను సిబ్బంది కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రస్తుత పరిస్థితులపై గుజ రాత్ డిప్యూటీ సీఎం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మరోవైపు అసోంలో వరద బీభత్సం కొనసాగుతోంది. రాజధాని గువాహటిలో భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. హాటిగావ్, అనిల్ నగర్, బెల్టోలలో వరద తీవ్రత ఎక్కువగా ఉంది. పలుచోట్ల మోకాళ్ల లోతు నీరు చేరడంతో అనేక ఇళ్లు, దుకాణాలు, ప్రభుత్వ పాఠశాలల్లోకి వరద నీరు ప్రవేశించింది. గువాహటిలో చాలా వరకు రోడ్లు జలదిగ్బంధంలో చిక్కుకోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. వరదలు కారణంగా ఇప్పటి వరకు 47 మంది మరణించినట్లు రాష్ట్ర విపత్తు తెలిపింది. విద్యాసంస్థలన్నింటికీ జిల్లా యంత్రాంగం సెలవు ప్రకటించింది. అసోం రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఏఎస్?డీఎంఏ, స్థానిక కామ్రూప్ మెట్రో జిల్లా యంత్రాంగం సహాయక చర్యలను ముమ్మరం చేశాయి. రాబోయే రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మరింత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని, అప్రమత్తంగా ఉండాలని అధికారులు మార్గదర్శకాలను జారీ చేశారు. ఇదిలా ఉండగా ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహించేందుకు శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రభావిత జిల్లాల్లోని డిప్యూటీ కమిషనర్లు, సీనియర్ అధికారులతో సమావేశం కానున్నట్లు అసోం సీఎం హిమంత బిశ్వశర్మ తెలిపారు. సంభవించాయి. దీని వల్ల పలు ఇళ్లు దెబ్బతిన్నాయి. పంటలు నీట మునిగాయి. ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే, ఆకస్మిక వరదలు, కొండచరియల వల్ల జరిగిన నష్టాన్ని అధికారులు వేయడం ప్రారంభించారు.

# లీకేజీలకు పాల్పడితే ఇక అంతే కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయాలు




**ఢిల్లీ, జులై 24:** పోటీ పరీక్షల్లో వరుస పేపర్ లీకేజీలు, అక్రమాలపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమైంది. పేపర్ లీకేజీలకు పాల్పడే వ్యవస్థీకృ త గ్యాంగ్‌లు, నిందితులపై కఠిన చర్యలు తీసుకునేందుకు వీలుగా 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్ట్, 2024' చట్టానికి సవరణలు చేసేందుకు ఇవాళ్టి కేంద్ర కేబినెట్ భేటీలో చర్చించనున్నారు. 1. సుదీర్ఘ జైలు శిక్షలు, భారీ జరిమానాలు: ప్రస్తుతం ఉన్న జైలు శిక్షా కాలాన్ని మరింత పెంచడంతో పాటు, ఆర్థిక జరిమానాలను భారీగా పెంచేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. 2. కలపరిమితితో కూడిన విచారణ : పేపర్ లీకేజీ కేసుల విచారణ ఏళ్ల తరబడి సాగకుండా, ఏడాది లేదా అంతకంటే తక్కువ వ్యవధిలోనే విచారణ పూర్తిచేసి బాధ్యులకు వేగంగా శిక్ష పడేలా నిబంధనలు తీసురానున్నారు. 3. ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టులు: విచారణను వేగవంతం చేయడానికి ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని మోదీ ఇప్పటికే ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న చట్టం ఏం చెబుతోంది? 2024 జూన్‌లో తీసుకొచ్చిన చట్టం ప్రకారం.. వ్యక్తిగతంగా అక్రమాలకు పాల్పడితే 3 నుంచి 5 ఏళ్ల జైలు శిక్ష, రూ. 10 లక్షల వరకు జరిమానా విధిస్తారు. అదే గ్యాంగ్‌లు/వ్యవస్థీకృత నెట్‌వర్క్ గా లీకేజీలకు పాల్పడితే 5 నుంచి 10 ఏళ్ల జైలు శిక్ష, రూ. 1 కోటి వరకు జరిమానా విధించే నిబంధన ఉంది. ఇప్పుడు ఈ శిక్షలను మరింత కఠినతరం చేయనున్నారు. మరొకవైపు, పరీక్షల విధానంలో సంస్కరణలు, నీట్ లీకేజీపై విచారణ డిమాండ్‌తో 26 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ సామాజిక వేత్త సోనమ్ వాంగ్‌చుక్ గురువారం రాత్రి తన దీక్షను విరమించారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌లు గుర్గావ్‌లోని మేదాంత ఆసుపత్రిలో ఆయనను కలిసి ప్రభుత్వం తరపున హామీ పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం ఇచ్చే ప్రధాన హామీలు: సభలో విస్తృత చర్చ: ఈ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో పేపర్ లీకేజీలు, విద్యా సంస్కరణలపై సమగ్ర చర్చ జరుపుతామని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు నష్టపరిహారం: నీట్ పేపర్ లీక్ ఆవేదనతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు తగిన పరిహారం అందిం చేందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. శాంతియుత నిరసనకారులపై కేసులు నమోదు చేయరు: శాంతియుతంగా ఆందోళన తెలిపిన విద్యార్థులు, యువతపై ఎలాంటి కేసులు పెట్టబోమని రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. సభలో విపక్షాల ఆందోళనలు, బయట విద్యార్థుల నిరసనల నడుమ కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని మరింత కఠినతరం చేయడం ద్వారా విద్యా ర్థుల్లో, తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని ఖ వేగంగా అడుగులు వేస్తోంది.

# రాజ్యసభ ముందుకు 'వందేమాతరం' బిల్లు



**ఢిల్లీ, జులై 24:** జాతీయ గీతం 'జనగణమన..' స్థాయిలో వందేమాతరం గేయానికి చట్టపరమైన రక్షణలు కల్పించే దిశగా కేంద్రం కీలక అడుగు వేసింది. హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ నేడు రాజ్యసభలో వందేమాతరం బిల్లును ప్రవేశపెట్టారు. వందేమాతరం గేయాన్ని అవమానిస్తే జైలు శిక్ష పడేలా బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. అయితే, ఈ బిల్లుపై విపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభ సోమవారానికి వాయిదా పడింది. వందేమాతరం గేయం ఆలాపనను కావాలని అడ్డుకున్నా, గేయం ఆలాపన జరుగుతున్న సమయంలో ఇబ్బందులు కలిగించినా నేరంగా పరిగణించేలా ప్రివెన్షన్ ఆఫ్ ఇన్‌సల్ట్స్ టూ నేషనల్ ఆనర్ 1971 చట్టానికి కేంద్రం తాజా బిల్లులో మార్పులు ప్రతిపాదించింది. అయితే, విపక్షాలు మాత్రం ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాయి. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛాహక్కుకు భంగం కలిగించేలా బిల్లులో నిబంధనలు ఉన్నాయని చెబుతున్నాయి. ఈ బిల్లుపై అభ్యంతరం చెబుతూ సీపీఐ(ఎం) రాజ్యసభ ఎంపీ జాన్ కేంద్రానికి లేఖ రాశారు. బిల్లును వెనక్కు తీసుకునే అంశాన్ని పరిశీలించాలని హోం మంత్రి అమిత్‌షాకు విజ్ఞప్తి చేశారుకాశం ఉందని హెచ్చరించారు. బీజేపీ మాత్రం ఈ బిల్లును "వందేమాతరంలో ఒకప్పుడు కొన్ని చరణాలను మాత్రమే ఆలపించేవారని, ఇప్పుడు పూర్తిస్థాయిలో పాడుతున్నారని బీజేపీ రాజ్యసభ ఎంపీ సంజయ్ సేథ్ అన్నారు.

# ఫ్రాన్స్‌లో వ్యాపిస్తున్న దావానలం.



**పారిస్:** ఫ్రాన్స్‌లో దావానలం వ్యాపిస్తున్నది. క్యాప్ ఫెర్రెట్ ద్వీపకల్పంలో భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. దీంతో అక్కడ ఉన్న వందలాది మందిని బోట్లలో సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్నారు. బోర్డియాక్స్‌కు పశ్చిమంగా ఉన్న టూరిస్టు స్పాట్ నుంచి ఇప్పటికే వేల సంఖ్యలో జనాన్ని మరో ప్రాంతానికి తరలించారు. గిరోండే ప్రాంతంలో ఎగిసిపడుతున్న అటవి మంటల్ని ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది గత కొన్ని రోజుల నుంచి ప్రయత్నిస్తున్నది. సౌమోస్ ప్రాంతంలో మంగళవారం అటవీ మంటలు వ్యాపించాయి. అక్కడ కార్చిచ్చు వల్ల ఇప్పటికే సుమారు 21 వేల ఎకరాల అటవీ దగ్ధమైంది. క్యాప్ ఫెర్రెట్ ద్వీపకల్పం నుంచి ఇప్పటికే 4 వేల మందిని తరలించినట్లు ఫ్రెంచ్ మంత్రి లారెంట్ నూనెజ్ తెలిపారు. సుమారు 80 ఇండ్లు దగ్ధం అయ్యాయి. మరో 50 ఇండ్లు ధ్వంసం అయ్యాయి. మరో వైపు స్పెయిన్‌లో జాతీయ ఎమర్జెన్సీ ప్రకటించారు. దేశ రాజధాని మాడ్రిడ్‌కు సమీపం వరకు కూడా మంటలు కనిపిస్తున్నాయి.

# మణిపుర్ హింస కేసులపై సుప్రీంకోర్టు కీలక ప్రతిపాదన



**ఢిల్లీ,** 2023లో మణిపుర్‌లో జరిగిన జాతి ఘర్షణలకు సంబంధించిన క్రిమినల్ కేసుల విచారణను వేగవంతం చేసేందుకు సుప్రీంకోర్టు కీలక ప్రతిపాదన చేసింది. ఈ కేసుల్లో రోజు వారీ విచారణ నిర్వహించేందుకు ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలని సూచించింది. అలాగే పెండింగ్‌లో ఉన్న దర్యాప్తులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సీబీఐ, రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్‌ఐటీ)ను ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీ, జస్టిస్ వీ మోహన్‌తో కూడిన ధర్మాసనం మణిపూర్ హింసకు సంబంధించిన పిటిషన్లను విచారిస్తూ ఈ ఆదేశాలు జారీ చేసింది. వారంలోగా చార్జ్‌షీట్లు ఇవ్వాలిమణిపుర్ హింసకు సంబంధించిన పిటిషన్లపై విచారణ సందర్భంగా పలువురు బాధితులు, వారి కుటుంబ సభ్యులకు ఇప్పటికీ చార్జ్‌షీట్ల ప్రతులు అందలేదన్న అంశాన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది. బాధితుల తరఫున ఉచిత న్యాయ సహాయం అందిస్తున్న న్యాయవాదులు సంబంధిత హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తుల కార్యాలయాలను సంప్రదిస్తే, వారంలోగా చార్జ్‌షీట్ల ప్రతులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించింది. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది వృందా గ్రోవర్, గతంలో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఇద్దరు మృతుల కుటుం బాలకు ఇప్పటికీ చార్జ్‌షీట్లు అందలేదని ధర్మా సనం దృష్టికి తీసుకొచ్చారు. ఒక న్యాయ సహా య న్యాయవాదికి మాత్రమే ప్రతులు అందా యని, మరికొందరు ఇంకా ఎదురుచూస్తున్నా రని తెలిపారు. దీనిపై స్పందించిన కేంద్ర తరపు న్యాయాధికారి, చార్జ్‌షీట్లు సున్నితమైన క్రిమినల్ పత్రాలని, బాధితులు లేదా వారి న్యాయవాదులకు మాత్రమే ఇవ్వాల్సి ఉంటుందని కోర్టుకు వివరించారు. మణిపుర్ ప్రభుత్వానికి కూడా ఆదేశాలుదర్యాప్తు సంస్థలకు మణిపుర్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

# సంపాదకీయం




## బొద్దింకలను తేలికగా తీసుకోరాదు !

దేశంలో ఏ ఆందోళన జరిగినా దాని వెనక రాజకీయాలు ఉన్నాయని ఆరోపించడం పాలకులకు అలవాటుగా మారింది. అంతే తప్ప ఆ ఆందోళనల వెనక ఉన్న సత్యాలను గుర్తించడం లేదు. ఆక్రందనలను వినడం లేదు. ఆందోళనల వెనక ఉన్న సమస్యలను గుర్తించడం లేదు. దేశంలో కాంగ్రెస్, బిజెపిలు ఎవరు పాలకులుగా ఉన్నా జరుగుతున్నది ఇదే. రాష్ట్రాల్లో కూడా ఇదే తరహా పాలనను కొనసాగిస్తున్నారు. దేశంలో ఇప్పుడు కాక్రోచ్ జనతాపార్టీ చేస్తున్న ఆందోళనను ముందే గ్రహించి, చర్యలు తీసుకోవడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. నీట్ పేపర్ లీక్ అయిన వెంటనే పలు రకాలుగా నిరసనలు వ్యక్తం అయ్యాయి. కానీ కేంద్రం చూసీచూడనట్లు ఉంటూ వచ్చింది. తమకు తోచిన విధంగా చర్యలు తీసుకుంది. మళ్లీ పరీక్ష నిర్వహణకు షెడ్యూల్ ప్రకటించింది. అయితే ఇప్పుడు బొద్దింకల ఆందోళన వెనక కేవలం ఒక్క నీట్ పరీక్ష మాత్రమే లేదన్న సత్యాన్ని ఇప్పటికీ పాలకులు గుర్తించడం లేదు. బొద్దింకలు ఎవరన్నదాని పై ఆరా తీసి, వారి వెనక పాకిస్థాన్, అమెరికా, కాంగ్రెస్, ఆప్ ఉందన్న ఆరోపణలను ముందుకేసి, సమస్యలను పక్కన పెడుతున్నారు. కానీ బొద్దింకల వెనక ఆక్రోశం ఉంది. ఆందోళన ఉంది. ఆవేదనా ఉంది. దీనిని అర్థం చేసుకోవడంలో, పరిష్కరించడంలో పాలకులు ఏళ్లుగా విఫలం అవుతున్నారు. ఎల్‌నినో వస్తే నీటి కరువు లేకుండా చేసుకునే ఆలోచనలు కూడా పాలకులల వద్దలేదు. జలవనరులను శాశ్వతంగా ఉపయోగించుకునే ప్రణాళికలు లేవంటే వీరిని ఏమనాలి. అందుకే ఇవన్నీ కలగలిపిన నిరసనలే ఢిల్లీలో బొద్దింకల ఆందోళనలకు ప్రతిరూపంగా చూడాలి. దేశాంలో నిరాశా,నిస్పృహలో ఉన్న యువత వేదిక కోసం చూస్తోంది. బొదింకల గుంపు వెనకాల ఉండి తమ ఆందోళనల ఆజ్యాన్ని పోశారు. అంతే తప్ప వీటి వెనక ఎవరున్నారన్నది వారికి అవసరం లేదు. బిజెపి 12 ఏళ్ల పాలనలో పేరుకుపోతున్న అనేకానేక సమస్యలపై యువతలో దాగివున్న ఆగ్రహం పెల్లుబికింది. అంతకుముందు యూపిఎ పదేళ్ల పాలనలోనూ ఇలాంటి కోపమే యువతలో ఆవహించింది. దానిని బిజెపి క్యాష్ చేసుకుని అధికారానికి వచ్చింది. అధికారంలో ఉన్న వారు సమస్యలను గుర్తెరిగి పరిష్కరించడం అలవాటు చేసుకోవడం లేదు. ఎసి గదుల్లో కూర్చుని పోలీసులు ఇచ్చిన నివేదికలను ముందేసుకుని చేస్తున్న చర్చ కారణంగా ప్రజల మనస్సులను తెలుసుకోలేక పోతున్నారు. దేశంలో ధరలు పెరుగుతున్నాయి. విద్య, వైద్యం ఖరీదైనదిగా మారింది. ఆస్పత్రులు మాఫియాగా మారాయి. ప్రజల రక్తాన్ని జలగల్లా పీలుస్తున్నాయి. స్కూళ్లు, కాలేజీలు లక్షల్లో ఫీజులు గుంజుతున్నాయి. నిరుద్యోగం ఏటికేడు పెరుగుతోంది. అలాగే రూపాయి విలువ పడిపోతోంది. ఇవన్నీ కూడా తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలు. పాలకులు అన్నవారికి ఇవే ముఖ్యం కావాలి. కానీ సమస్యలను గుర్తించకుండా, వీటిపై ఎక్కడా మోడీ ప్రభుత్వం ఫోకస్ పెట్టిన దాఖలాలు లేవు. నాయకులు జీతాలు పెరిగాయి. అలా అనడం కన్నా పెంచేసుకున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపిల జీతాలు, భత్యాలను ఇబ్బడిముబ్బడిగా పెంచుకున్నారు. కార్లు, విమాన ప్రయాణాలు అన్నీ ప్రజల డబ్బుతోనే ఎంజాయ్ చేస్తున్నారు. అధికారంలోకి రాగానే కోట్లు వెచ్చించి బంగళాలు కట్టుకుంటున్నారు. ప్రాజెకట్‌ఉల పేరుతో ప్రజాధనం వృధా చేస్తున్నారు. కమీషన్లకు కక్కుర్తి పడుతున్నారు. కానీ వీటివలల్ల ప్రజలకు మిగిలింది సున్నా. తెలివి ఉండి కాస్తా చదువుకున్న వారంతా విదేశాలకు వెళ్లిపోతున్నారు. ఇక్కడే ఉన్నవారు తిండికి లేక, ఉద్యోగం రాక, కూలీ దొరక్క అల్లాడిపోతున్నారు. చదువుకున్న వారి పరిస్తితి మరీ దయనీయంగా ఉంది. బిజెపి అధికారంలోకి వచ్చిన తరవాత పెద్ద ఎత్తున పరిశ్రలమ స్థాపన లాంటివి జరగడం లేదు. ఉన్న పరిశ్రమలను మూసేస్తున్నారు. ఇలాంటివన్నీ కూడా నిరుద్యోగ, చదువుకున్న యువతలో అసహనం పెంచుతోంది. సర్ ప్రక్రియ లాంటిదే తీసుకుంటే చాలా క్లిష్టంగా ఉంది. చదువుకున్న వారే ఈ ప్రక్రియలో పాల్గొనడం కష్టంగా ఉంది. దేశంలో మోసాలు, దగాలు, రకరకాల ఆన్‌లైన్ మోసాలు పెరిగాయి. చట్టాలు ఉన్నా, ఉన్నవాడికే చుట్టంగా మారాయి. ప్రధాని మోడీ ప్రజలతో మమేకం అయి వుంటే ఇవన్నీ తెలిసేవి. కానీ మోడీ పార్లమెంటుకు రావడం తక్కువే. అక్కడ చర్చలో పాల్గొనడం కూడా తక్కువే. గతంలోలాగా ఇప్పుడు పార్లమెంటులో చర్చలకు అవకాశం లేకుండా పోయింది. ప్రపంచవ్యాప్తంగా నియంతృత్వ ధోరణులను వ్యతిరేకించే వారంతా రోడ్డెక్కుతున్నారు. ఆక్రమిత కాశ్మీర్ కావచ్చు, అర్జెంటీనా కావచ్చు... ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలకు దిగుతున్నారు. సమస్య చిన్నదే అని మనం అనుకుంటే సరిపోదని గుర్తించాలి. ఎందుకంటే అంతరాంతరాల్లో దాగివున్న ఆందోళనలకు, ఆగ్రహానికి ప్రతిరూపమే కాక్రోచ్ ఉద్యమం. గనులు, భూములు, ఫ్యాక్టరీల మీద ఆధిపత్యం ఉన్నవాళ్లంతా అధికారంలో ఉంటున్నారు. ఆ సంపదపై ఆధిపత్యాన్ని కొనసాగించటానికి అధికారం అడ్డం పెట్టుకుంటున్నారు. ఇలాంటి సమయాల్లో సోషల్ మీడియా ప్రజాగ్రహాన్ని కొంతమేరకు కదిలించేలా చేయగలుగుతోంది. కోట్లాది గొంతుకలను ఏకం చేస్తోంది. గతంలో ఎప్పుడూ ఇంతటి వైవిధ్య, విశాల వేదిక ప్రజలకు అందుబాటులో లేదు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించలేని పరిస్థితిని సృష్టించిన తర్వాత సోషల్ మీడియానే జననాడిగా మారుతోంది. అసమ్మతులకూ, అసంతృప్తులకూ వేదికగా మారక తప్పటంలేదు. టీవీలూ, పత్రికలూ అధికార పార్టీలకు బాకాలుగా మారిన ప్రస్తుత ప్రపంచంలో సోషల్ మీడియా ప్రజలను ఏకతాటిపైకి తెస్తోంది. అన్ని దేశాల్లోనూ యువత సోషల్ మీడియానే ఆసరాగా చేసుకుని ప్రభుత్వాలను ప్రశ్నించటం మొదలు పెట్టారు. పాలకులు చేస్తున్న తప్పులపై ఎప్పటికప్పుడు విమర్శలు చేస్తున్నారు. జవాబుదారీతనం కోసం డిమాండు చేస్తున్నారు. అలా చేయడంలో భాగంగానే నీట్‌లో జరిగిన అవకతవకలకు బాధ్యతగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిగిపోవాలని కోరటం ద్వారా కాక్రోచ్ పార్టీ కార్యక్షేత్రంలోకి దిగింది.పనీపాటాలేని కొందరు యువత సోషల్‌మీడియా ద్వారా అనవసరంగా యాగీ చేస్తున్నారనీ, సమాజ జీవనానికి వారు బొద్దింకలుగా మారారని సాక్షాత్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యలు చేసినట్లుగా వచ్చిన వార్తలు దావానలంగా మారి ఒక ఉద్యమరూపాన్ని సంతరించుకోవటం యాదృచ్ఛికం కాదు. ఇది ఒక ప్రేరణ మాత్రమే. ప్రతిపక్షాలు కూడా విశ్వసనీయత కోల్పోవడంతో యువత ఇక తామే కార్యక్షేత్రంలోకి దిగడం అన్నది కాక్రోచ్ పార్టీని చూస్తే అర్థం అవుతోంది. నైతిక బాధ్యతే లేకపోతే ప్రజాస్వామ్యానికి విలువే లేదు. ప్రజాస్వామ్యం,జవాబుదారీతనం కోసమే యువత వీధులకు ఎక్కింది. 2011 నాటి అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమం, శ్రీలంకలో ఆర్థిక సంక్షోభానికి వ్యతిరేకంగా సాగిన నిరసనలు, బంగ్లాదేశ్ విద్యార్థుల ఆందోళనలు, నేపాల్‌లో తిరుగు బాటు, కెన్యాలో జెన్‌జీ ఉద్యమం లాంటివన్నీ సోషల్ మీడియానే అధికంగా ఉపయోగించుకున్నాయి. పాలకుల అపసవ్య విధానాలపై ప్రశ్నలు తలెత్తగానే స్పందించి ఉంటే సమస్యలు రావు. బొద్దింకలు ఎన్ని మందుల కొట్టినా, పుట్టుకుని వస్తూనే ఉంటాయి. పరిష్కారం చూపనంతవరకు సమస్యలు పుడుతంటాయి. యువత పాలకులను ప్రశ్నిస్తూనే ఉంటుంది. పాలకుల ఆలోచనా విధానం మారాలి. దేశం కోసం అసవర మైన పనులనే చేయాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది. మాటలతో ఎంతోకాలం మభ్య పెట్టలేమని గుర్తిస్తే, బొద్దింకల బాధా ఉండదు.

# జంతర్ మంతర్ ఆందోళనకు దూరంగా ఉండాలి

### • విద్యార్థులకు ఢిల్లీ యూనివర్సిటీ అడ్వయిజరీ జారీ • యూనివర్సిటీల తీరుపై మండిపడ్డ రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ,జూలై24:** జంతర్‌మంతర్ వద్ద జరుగుతున్న సీజేపీ నిరసనలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఢిల్లీ విశ్వవిద్యాలయం జారీ చేసిన అడ్వైజరీపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో స్పందించారు. ప్రజాస్వామ్య హక్కులను వినియోగిస్తున్న విద్యార్థులను బెదిరించడం అంగీకారయోగ్యం కాదని మండిపడ్డారు. విద్యార్థుల హక్కులను హరించే ప్రయత్నం చేస్తున్న వారే భవిష్యత్తులో జవాబుదారీగా నిలవాల్సి వస్తుందని రాహుల్ హెచ్చరించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజాస్వామ్య హక్కులను వినియోగిస్తున్న విద్యార్థులను బెదిరించే హక్కు మీకెవరిచ్చారంటూ ప్రశ్నించారు. సమయం వచ్చినప్పుడు దీనికి మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఢిల్లీ వర్సిటీని ఎంపీ రాహుల్ గాంధీ హెచ్చరించారు. కాగా, నీట్-యూజీ ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో జంతర్‌మంతర్ వద్ద కొనసాగుతున్న నిరసనల దృష్ట్యా ఢిల్లీ విశ్వవిద్యాలయం విద్యార్థులు, అధ్యాపకులకు భద్రతా సూచనలు జారీ చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం జంతర్‌మంతర్‌లో నిరసనలు కఠిన నియంత్రణలో ఉంటాయని పేర్కొంది. చట్టవిరుద్ధంగా నిర్వహించే సభలు, ఆందోళనల్లో పాల్గొంటే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి రావచ్చని హెచ్చరించింది. అలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల వ్యక్తిగత భద్రతకు ముప్పు ఏర్పడటంతో పాటు విద్యాభ్యాసం, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపింది. అందువల్ల విద్యార్థులు జంతర్‌మంతర్ వద్ద జరిగే ఆందోళనలకు దూరంగా ఉండి, తమ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. సోషల్ మీడియాలో తప్పుడు, తప్పుదోవ పట్టించే సమాచారం విస్తృతంగా ప్రచారం అవుతోందని డీయూ పేర్కొంది. ఎలాంటి సమాచారాన్నైనా విశ్వసించి, ఇతరులతో పంచుకునే ముందు నిజానిజాలు నిర్ధారించుకోవాలని విద్యార్థులకు సూచించింది. ఈ క్రమంలో నీట్ లీక్‌పై సీజేపీ ఆధ్వర్యంలో జరుగుతోన్న ఆందోళనలకు దూరంగా ఉండాలని పలు యూనివర్సిటీలు విద్యార్థులను హెచ్చరించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో జరుగుతోన్న తప్పులను ప్రశ్నించడానికి.. విద్యార్థులు తమ ప్రజాస్వామ్య హక్కులను వినియోగించుకుంటున్నారన్నారు. వారిని ఆందోళనల్లో పాల్గొన వద్దని హెచ్చరించడానికి మీకెంత ధైర్యం అంటూ మండిపడ్డారు. సమయం వచ్చినప్పుడు ఇలాంటి చర్యలకు ఆయా విశ్వవిద్యాలయాలు జవాబుదారీగా ఉండాల్సి ఉంటుందన్నారు. జంతర్‌మంతర్ వద్ద జరిగే ఆందోళనలపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని.. అందువల్ల ఎవరూ ఆ ప్రాంతానికి వెళ్లొద్దని ఢిల్లీ యూనివర్సిటీ, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రూర్కీ, ఐఐటీ మద్రాస్ సహా పలు విద్యాసంస్థలు తమ విద్యార్థులకు సూచించాయి. సోషల్ మీడియాలో కూడా నిరసనలకు సంబంధించి ఎలాంటి పోస్టులు చేయొద్దని కోరాయి. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఈ హెచ్చరిక జారీ చేసినట్లు తెలిపాయి. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ స్పందించారు. విశ్వవిద్యాలయాలు ఇచ్చిన సర్క్యులర్‌పై పలువురు ప్రముఖులు సైతం విమర్శలు గుప్పిస్తున్నారు. 'ఢిల్లీ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిగా.. పార్లమెంట్ సభ్యుడిగా డీయూ విడుదల చేసిన ఈ ప్రకటనను ఖండిస్తున్నాను. జంతర్ మంతర్ వద్ద ప్రదర్శనలు చట్టవిరుద్ధమని ఎవరు ప్రకటించారు. ఇలాంటి విషయాల్లో తప్పుడు ప్రచారాలు చేయడం సిగ్గుచేటని ఎంపీ దీపేందర్ హుడా తెలిపారు. విద్యార్థుల గొంతులను అణచివేస్తే వారి భద్రత మరింత ప్రమాదంలో పడుతుంది. మనకు నిజంగా వారి భవిష్యత్తుపై ఆందోళన ఉంటే.. మౌనంగా ఉండకుండా విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులకు మద్దతు ఇవ్వాలని నటి, చిత్రనిర్మాత పూజాభట్ అన్నారు.

# సిజెపి ఆందోళను ఆసరగా దుష్ప్రచారాలు

### ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ ఇలాంటివే ప్రచారం

### 480కి పైగా సోషల్ మీడియా ఖాతాలు గుర్తించిన పోలీసులు

**న్యూఢిల్లీ,జూలై24:** ప్రస్తుత సీజేపీ ఆందోళనల నేపథ్యంలో పాకిస్థాన్‌కు చెందిన 480కి పైగా సోషల్ మీడియా ఖాతాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఢిల్లీ పోలీసులు ఆరోపించారు. ఈ ఖాతాల ద్వారా వదంతులు, నకిలీ పోస్టులు, ఎడిట్ చేసిన వీడియోలను వ్యాప్తి చేసి విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. ఈ ఖాతాలను గుర్తించి బ్లాక్ చేసే పక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. తాజాగా గుర్తించిన ఈ ఖాతాల ద్వారా 'ఆపరేషన్ సిందూర్' సమయంలో కూడా తప్పుడు సమాచారం ప్రచారమైందని ఢిల్లీ పోలీసులు తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియాలో కనిపించే ప్రతి సమాచారాన్ని నమ్మకుండా, అధికారిక వర్గాల ద్వారా ధ్రువీకరించుకోవాలని సూచించారు. ఆందోళనలు ప్రారంభమైనప్పటి నుంచి సోషల్ మీడియాలో వైరల్ అయిన కనీసం 18 తప్పుడు ప్రచారాలను ఇప్పటికే ఖండించామని తెలిపారు. నిరసనకారులపై పోలీసులు దాడి చేశారని, ఓ బాలిక మరణించిందని, కొందరు నాయకులను అదుపులోకి తీసుకున్నారని, గోళీలు లేదా మేకులు అమర్చిన లాఠీలు వాడారని వచ్చిన ప్రచారాలు వాస్తవం కాదని పోలీసులు స్పష్టం చేశారు (ఈజీ! ని।లిబ). సోషల్ మీడియాలో వచ్చే సందేశాలు, వీడియోలు లేదా పోస్టులను నిజానిజాలు తెలుసుకోకుండా ఫార్వర్డ్ చేయొద్దని, ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం సృష్టించడం లేదా ప్రచారం చేయడం చట్టపరమైన చర్యలకు దారితీస్తుందని హెచ్చరించారు.

# విద్యార్థుల నిరసనలపై ప్రభుత్వ తీరు గర్హనీయం

### మోడీ ప్రభుత్వంపై మండిపడ్డ కాంగ్రెస్ ఎంపి సోనియా

### వైఫల్యాలను ఏకరవు పెడుతూ ప్రకటన విడుదల



**న్యూఢిల్లీ,జూలై24:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. విద్యా వ్యవస్థలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, విద్యార్థుల నిరసనలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టారు. ముఖ్యంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోవడాన్ని ప్రశ్నించారు. ఈ మేరకు సోనియాగాంధీ ఓ ప్రకటన విడుదల చేశారు. విద్యా వ్యవస్థలో తీవ్రమైన వైఫల్యాలు వెలుగులోకి వచ్చినప్పటికీ సదరు కేంద్ర మంత్రి బాధ్యత వహించకుండా పదవిలో ఇంకా కొనసాగుతున్నారని సోనియా గాంధీ ధ్వజమెత్తారు. గత 12 ఏళ్లలో దేశవ్యాప్తంగా 152 పేపర్ లీక్ ఘటనలు జరిగాయని ప్రస్తావించారు. జాతీయ పరీక్షల నిర్వహణ వ్యవస్థలో లోపాలపై మోదీ ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కాంట్రాక్టర్ల చేతుల్లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహణను ఉంచడం వల్లే ఈ పరీక్షల విశ్వసనీయత దెబ్బతిందని ఆరోపించారు. పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, బాధ్యతాయుతమైన విధానాలు అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల నిరసనలపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని కూడా సోనియా గాంధీ తీవ్రంగా తప్పుపట్టారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న యువతను దేశ భవిష్యత్తుగా చూడాల్సిందిపోయి దేశద్రోహులుగా చూస్తున్నారని ధ్వజమెత్తారు. జులై 20వ తేదీన విద్యార్థులపై టియర్ గ్యాస్ ప్రయోగించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటన కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యవేక్షణలోనే జరిగిందని ఆరోపించారు. అలాగే మోదీ హయాంలో పాఠశాల విద్యకు 50 శాతం, ఉన్నత విద్యకు 33 శాతం మేర బ్జడెట్ తగ్గించారని సోనియా గాంధీ దుయ్యబట్టారు. విద్యా రంగాన్ని బలోపేతం చేయాల్సిన సమయంలో మోదీ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సోనియాగాంధీ ఆగ్రహించారు.

# ఇప్పుడు మౌనం వహిస్తే..మరెప్పుడూ ప్రశ్నించలేం

### ధర్మేంధ్ర ప్రధాన్ రాజీనామా చేసేవరకు వెనక్కి తగ్గం

### విద్యార్థుల భవిష్యత్ కోసమే తమ ఆందోళన

### కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వెల్లడి

**న్యూఢిల్లీ,జూలై24:** కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకూ తమ ఆందోళనలు కొనసాగుతాయని కాక్రోచ్ జనతా పార్టీ స్పష్టం చేసింది. అదే తమ ప్రధాన డిమాండ్ అని తెలిపింది. గతంలో తమకు ఆందోళనలు చేసిన నేపథ్యం ఏమీ లేదని.. విద్యార్థుల భవిష్యత్తు కోసమే పోరాటం కొనసాగిస్తున్నామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వెల్లడించారు. విద్యా వ్యవస్థ నాశనమైనందుకు దేశంలో యువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని.. అందుకే కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నామన్నారు. కొందరు వ్యక్తులకు భయపడి ప్రశ్నించకపోతే భవిష్యత్తు ఉండదని.. ఇప్పుడు మౌనం వహిస్తే, దేశం ఇంకెప్పటికీ ముందుకు సాగదని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగు తున్నాయని.. ప్రజల మద్దతును ఎప్పటికీ మరిచిపోబోమని దీప్కే పేర్కొన్నారు.

యువత మద్దతుతోనే ఇన్ని రోజులు జంతర్‌మంతర్ వద్ద నిరసనలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. చర్చల కోసం తాము కేంద్రమంత్రి జేపీనడ్డా నివాసానికి వెళ్లబోమని.. జంతర్‌మంతర్ వద్దే చర్చలు జరగాలని డిమాండ్ చేశారు. కేంద్రంతో చర్చలు తటస్థ వేదికపైనే జరుగుతాయని స్పష్టం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను మంత్రివర్గం నుంచి తప్పించడమే.. ఈ విషయంలో తీసుకునే కఠిన చర్య అని పేర్కొన్నారు. విద్యార్థులపై ఢిల్లీ పోలీసుల దమనకాండను ఖండించారు. సీజేపీ నేడు దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది.

# కలలో స్వామివారి సాక్షాత్కారం- శ్రీనివాస మంగాపురంలో సాక్షాత్కార వైభవోత్సవాలు ఎందుకు నిర్వహిస్తారో తెలుసా?



శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో అతి ప్రాచీన ఉత్సవమైన సాక్షాత్కార వైభవోత్సవాలు జులై 17 నుంచి జూలై 19 వరకు వైభవంగా జరగనున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి విశేష పూజలు, స్నపన తిరుమంజనం, వివిధ వాహన సేవలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా అసలు సాక్షాత్కార వైభవోత్సవాలు అంటే ఏంటి, ఈ ఉత్సవాల విశిష్టత ఏంటి అనే విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

### సాక్షాత్కార వైభవోత్సవాలు అంటే ఏమిటి?

పూర్వం ఒక అర్చకుడి కలలో శ్రీ వేంకటేశ్వర స్వామివారు సాక్షాత్కరించి, ఆలయ పరిసరాలను శుభ్రం చేసి పూజలు నిర్వహించాల్సిందిగా ఆదేశించినట్లు స్థల పురాణం చెబుతుంది. స్వామివారు సాక్షాత్కరించిన ఆ పవిత్రమైన రోజును పురస్కరించుకుని ఏటా ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

### సాక్షాత్కార వైభవోత్సవాలు ఎప్పుడు?

జూలై 17, శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే సాక్షాత్కార వైభవోత్సవాలు జూలై 19, ఆదివారంతో ముగియనున్నాయి. ఈ సందర్భంగా స్వామివారికి ఏ రోజు ఎలాంటి సేవలు, ఉత్సవాలు జరగనున్నాయి చూద్దాం.
కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంతో తొలి రోజు కార్యక్రమాలు ప్రారంభంశ్రీనివాస మంగాపురంలో మూడు రోజుల పాటు జరగనున్న సాక్షాత్కార వైభవోత్సవాలలో భాగంగా జులై 14, మంగళవారం వేకువజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 7 నుంచి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం జరుగుతుంది. తిరిగి మధ్యాహ్నం 12.30 నుంచి భక్తులను యధావిధిగా దర్శనానికి అనుమతిస్తారు.జూలై 20వ తేదీ ఉదయం తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన, శాత్తుమొర జరుగుతుంది. ఉదయం 7 నుంచి 11 గంటల వరకు ఉత్సవ మూర్తులు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య పార్వేట ఉత్సవం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆస్థానం, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస మంగాపురం క్షేత్రం గురించి కొన్ని ముఖ్య విషయాలు ప్రస్తావించుకుందాం.

### బుగ్గన చుక్కతో నిత్యపెళ్లికొడుకుగా

సహజంగానే శ్రీ వేంకటేశ్వరస్వామి మహా సౌందర్యవంతుడు. మనోహరమైన ఆయన మూలమూర్తిని చూడగానే మనసు పులకించి పోతుంటుంది. శ్రీనివాసుడు అలంకారప్రియుడు కావడం వల్ల, వివిధ రకాల పూలమాలికలతోను అనేక రకాల ఆభరణాలతోను కనువిందు చేస్తుంటాడు. ఇక పూలమాలికలు ఆభరణాలతో పాటు బుగ్గన చుక్క గల వేంకటేశ్వరుడు ఒక్క శ్రీనివాస మంగాపురంలోనే దర్శనమిస్తూ ఉంటాడు.

### పురాణ ప్రాశస్త్యం

చారిత్రక నేపథ్యం గల శ్రీనివాస మంగాపురం క్షేత్రం తిరుపతి సమీపంలో విలసిల్లుతోంది. కొత్త పెళ్లి కొడుకుగా ఆ వైకుంఠనాథుడిని దర్శించి తరించి పోయే మహద్భాగ్యం భక్తులకు ఒక్క ఈ క్షేత్రంలోనే కలుగుతుంది. ఇక కొత్త పెళ్లి కూతురైన అమ్మవారు ఆయన వక్షస్థలంలోనే కొలువై మురిసిపోతుంటుంది. అమ్మవారికి చీరసారెలు పెట్టి, ఇక్కడి నుంచే పుట్టింటి వారు తిరుమలకు సాగనంపినట్టు తెలుస్తోంది. అందుకే ఈ క్షేత్ర సందర్శనకు వచ్చిన వారు ఇక్కడి పవిత్రమైన నేలను కళ్లకు అద్దుకుని పులకించిపోతారు.

### సుందరమూర్తి

వేంకటేశ్వరస్వామి ఎంతటి అందగాడు అనే విషయం శ్రీనివాసమంగాపురంలో మూలమూర్తిని చూస్తే తెలుస్తుంది. ప్రశాంతమైన వాతావరణంలో అలరారుతోన్న ఈ క్షేత్రంలో గర్భాలయం నిండుగా నిలువెత్తు రూపంలో కనిపించే ఈ స్వామివారిని దర్శించడం మరపురాని అనుభూతి. ఆలయ ప్రాంగణంలో విశాలమైన పుష్కరిణి, స్వామివారిని ఊరేగించే రథం కనిపిస్తుంటాయి. ఇక ఎత్తయిన రాజగోపురం, పొడవైన ప్రాకారాలు, ప్రాకార మంటపాలు ఆలయ వైభవాన్ని ఉంటాయి.

### స్థలపురాణం

ఆలయ నిర్మాణం స్వామి వారి పట్ల ఆనాటి రాజులకు గల భక్తి శ్రద్ధలకు నిదర్శనంగా కనిపిస్తూ ఉంటుంది. స్వామివారు అమ్మవారిని వివాహం చేసుకుని తిరుమల కొండకు వెళుతూ ఇక్కడ కొంతకాలం పాటు విడిది చేసినట్టుగా స్థలపురాణం చెబుతోంది. ఆ సమయంలో ఇంద్రాది దేవతలు మహర్షులు ఈ క్షేత్రానికి వచ్చి శ్రీనివాసుని సేవించుకునేవారంట! ఆ తరువాత శ్రీవారు అమ్మవారిని వెంటబెట్టుకుని తిరుమల కొండపైకి చేరుకున్నాడు.

### నూతన దంపతులు దర్శించాల్సిన క్షేత్రం

శ్రీనివాసుడు, పద్మావతి దేవి నూతన దంపతులుగా విడిది చేసినందున ఆనాటి నుంచి ఈనాటి వరకూ నూతన దంపతులు ముందుగా ఈ క్షేత్రానికి వచ్చి ఇక్కడి వేంకటేశ్వరుడిని అలమేలుమంగమ్మను దర్శించి వారి ఆశీర్వాదాన్ని పొందుతుంటారు. ఆ తరువాతనే తిరుమల కొండపైకి చేరుకుంటూ ఉంటారు. ఈ విధంగా చేయడం వలన సంతాన సౌభాగ్యాలతో, సుఖ సంతోషాలతో వైవాహిక జీవితం సాగిపోతుందని భక్తుల విశ్వాసం. మనం కూడా శ్రీనివాస మంగాపురంలో జరగనున్న సాక్షాత్కార వైభవోత్సవాలను తిలకించడానికి తరలి వెళ్దాం. శ్రీనివాసుని సకల శుభాలు పొందుదాం.

# తొలి ఏకాదశినే శ్రీమహావిష్ణువు యోగ నిద్రలోకి ఎందుకు వెళ్తారు? ఈ పర్వదినం వెనుకున్న విశిష్టత, పురాణ కథ ఇదే!





తెలుగు పంచాంగం ప్రకారం తిథుల్లో ఏకాదశి విశిష్టమైనది. ఒక సంవత్సరంలో వచ్చే 24 ఏకాదశుల్లో కొన్ని చాలా పవిత్రమైనవి. వాటిల్లో ఆషాఢ మాసంలో వచ్చే తొలి ఏకాదశి, కార్తీక శుద్ధ ఏకాదశి, మార్గశిర మాసంలో వచ్చే ముక్కోటి ఏకాదశి అత్యంత పవిత్రమైనవి. పురాణాల ప్రకారం ఈ మూడు ఏకాదశులు శ్రీ మహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైనవని తెలుస్తోంది. ఈ సందర్భంగా తొలి ఏకాదశి విశిష్టతను గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

### తొలి ఏకాదశి ఎప్పుడు?

ఆషాఢ మాసంలో శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు. ఈ ఏడాది జులై 25, శనివారం ఆషాఢ శుద్ధ ఏకాదశి సందర్భంగా ఈ రోజునే తొలి ఏకాదశి పర్వదినాన్ని జరుపుకోవాలని పంచాంగ కర్తలు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా తొలి ఏకాదశికి ఆ పేరు ఎలా వచ్చింది? ఈ పర్వదినం విశిష్టత ఏమిటో చూద్దాం.

### తొలి ఏకాదశితో తోసుకొచ్చే పండుగలు

హిందూ సంప్రదాయంలో పండుగలకు అత్యంత ప్రాధాన్యం ఉంది. తొలి ఏకాదశి హిందువులకు అత్యంత విశిష్టమైన పండుగ. ఈ ఏకాదశినే శయన ఏకాదశి అని దేవశయని ఏకాదశి అని కూడా అంటారు. అతి ప్రాచీన తెలుగు పంచాంగం ప్రకారం తొలి ఏకాదశి నుంచి తెలుగు సంవత్సరంలో పండుగలు ప్రారంభం అవుతాయి. అందుకే 'తొలి ఏకాదశితో పండుగలు తోసుకొస్తాయి' అనే నానుడి ప్రచారంలోకి వచ్చింది. ఈ తొలి ఏకాదశి రోజున ఉపవాస జాగారాలతో శ్రీమహావిష్ణువును పూజిస్తే కోరిన కోర్కెలన్నీ నెరవేరుతాయని ప్రతీతి.

### తొలి ఏకాదశి విశిష్టత

శ్రీ మహా విష్ణువు యోగ నిద్రలోకి ప్రవేశించే పుణ్యతిథి తొలి ఏకాదశి. ఈ ఏకాదశి రోజు స్వామి నిద్రకు ఉపక్రమిస్తాడు కనుక ఈ రోజును శయనేకాదశి అని కూడా అంటారు. తొలి ఏకాదశి రోజున శ్రీ మహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పంపై యోగనిద్రలోకి వెళ్తాడని పురాణాలు కూడా చెబుతున్నాయి. తొలి ఏకాదశి రోజు యోగనిద్రలోకి వెళ్లే శ్రీ మహావిష్ణువు తిరిగి 4 నెలల తరువాత అంటే కార్తిక శుద్ధ ఏకాదశి రోజు మేల్కొంటాడని విష్ణు పురాణంలో, స్కంద పురాణంలో వివరించి ఉంది. ఈ నాలుగు నెలల కాలాన్ని చాతుర్మాసం అని అంటారు. ఈ ఈ చాతుర్మాసం నాలుగు నెలల కాలం ఆధ్యాత్మిక సాధనకు, పూజలు, వ్రతాలకు, దానధర్మాలకు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. అలాగే శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి వెళ్లడంతో సృష్టి, స్థితి, లయ కారకత్వాలు పరమశివుడికి, ఇతర దేవతలకు అప్పగించబడతాయని కూడా విశ్వాసం.

### ఏకాదశి ఎలా ఏర్పడింది?

పురాణాల ప్రకారం శ్రీ మహావిష్ణువు మురాసురుడనే రాక్షసునితో యుద్ధం చేస్తూ అలిసిపోయి సింహావతి అనే గుహలో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఆ రాక్షసుడు మాయోపాయంతో శ్రీ మహావిష్ణువును సంహరించాలని చూస్తాడు. అప్పుడు విష్ణుమూర్తి శరీరం నుంచి యోగమాయ శక్తి రూపంలో వెలువడి మురాసురుని సంహరించింది. ఈ శక్తి స్వరూపం పౌర్ణమి నుంచి 11వ రోజు జన్మించినందున విష్ణువు ఆ శక్తిని ఏకాదశి తిథిగా ఉంటూ పూజలందుకోమని వరాన్ని అనుగ్రహించాడు. ఆనాటి నుంచి ఆ శక్తి స్వామికి ప్రియమైన ఏకాదశి తిథిగా పూజలందుకుంటోంది.

### తొలి ఏకాదశి పూజా విధానం

తొలి ఏకాదశి రోజున ఉపవాసం ఉండి, విష్ణుమూర్తిని పూజించడం వల్ల సకల పాపాలు తొలగిపోయి, కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢమైన విశ్వాసం. ఈ ఒక్క ఏకాదశి రోజున ఉపవాసం, జాగరణ దీక్ష చేస్తే కోటి పుణ్యాలు లభిస్తాయని పండితులు చెబుతారు. ఈ రోజున సూర్యోదయంతో నదీస్నానం చేయాలి. వీలుకాని వారు ఇంట్లో స్నానం చేసే నీటిలో సమస్త నదీ జలాలు ఆవాహన చేసుకుని స్నానం చేస్తే నదీ స్నానం చేసిన ఫలితం దక్కుతుంది. పూజామందిరంలో ఆవునేతితో దీపారాధన చేసి, లక్ష్మీ నారాయణులను ప్రతిష్టించుకోవాలి. విష్ణుమూర్తిని పంచామృతాలతో, గంగా జలంతో అభిషేకించాలి. పసుపు రంగు పూలతో, తులసి దళాలతో శ్రీమన్నారాయణుని పూజించాలి. విష్ణు సహస్రనామ పారాయణ విధిగా చేయాలి. శ్రీ మహావిష్ణువుకు ప్రీతికరమైన చక్రపొంగలి, కొబ్బరికాయ, అరటిపండ్లు వంటి ప్రసాదాలు నివేదించాలి. చివరగా మంగళ హారతి ఇచ్చి నమస్కరించుకోవాలి.

### ఆలయ దర్శనం

సాయంకాల సమయంలో విష్ణువు ఆలయానికి వెళ్లి విష్ణువును దర్శించి, తులసి మాలను సమర్పించాలి. ఈ రాత్రంతా భగవంతుని కీర్తనలు పాడుతూ, భాగవత కథలు వింటూ జాగారం చేయాలి.

### తొలి ఏకాదశి ప్రత్యేకం పేలపిండి

తొలి ఏకాదశి రోజు వడ్లతో చేసిన పేలాల్లో బెల్లం, యాలకులు వేసి దంచి మెత్తని పిండిగా చేసి శ్రీ మహావిష్ణువుకు నివేదించి ప్రసాదంగా స్వీకరిస్తారు. ఆరోగ్యప్రదాయిని అయిన ఈ పేలపిండిని సేవించడం వలన వర్షాకాలంలో వచ్చే వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని విశ్వాసం. అలాగే రైతులు తమ పంట పొలాల్లో ఈ పేలపిండిని చల్లుతారు. ఇలా చేయడం వలన వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండుతాయని నమ్మకం.

### ద్వాదశి పారణ

మరుసటి రోజు ఉదయాన్నే తలారా స్నానం చేసి నిత్య పూజాదికాలు ముగించుకోవాలి. ద్వాదశి ఘడియలు సమీపించగానే ఒక సద్బ్రాహ్మణునికి భోజనం పెట్టి దక్షిణ తాంబూలాలు సమర్పించి నమస్కరించాలి. అనంతరం భోజనం చేసి ఉపవాసాన్ని విరమించవచ్చు. ఏకాదశి నియమాలు పాటించేవారు జ్ఞానవంతులు అవుతారని, గత జన్మ పాపాలు తొలగి మోక్షానికి అర్హులు అవుతారని పురాణాలు చెబుతున్నాయి. ఈ తొలి ఏకాదశి పండుగను మనం కూడా శాస్త్రోక్తంగా శ్రీహరి అనుగ్రహానికి పాత్రులవుదాం.

# బద్ధకాన్ని తగ్గించుకోవాలంటున్నారా?



ఉదయం అలారం మోగినప్పుడు నిద్రలేవకుండా 'ఇంకొక్క 5 నిమిషాలు' అని స్నూజ్ నొక్కడం లేదా పరీక్షలు దగ్గరపడుతున్న 'రేపు చదవచ్చులే' అని పుస్తకాన్ని పక్కన పెట్టడం లాంటివి మనలో చాలామంది చేస్తుంటారు. ఈ వాయిదా వేసే అలవాటు వల్ల సమయం వృథా అవ్వడమే కాకుండా, చివరకు మానసిక ఒత్తిడి పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఇవన్నీ బద్ధకం లక్షణాలే అని చెబుతున్నారు. దీన్ని తగ్గించుకోకపోతే మనం వ్యక్తిగత జీవితం, పర్సనల్ లైఫ్ రెండూ కూడా ఇబ్బందుల్లో పడతాయని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో బద్ధకం తగ్గించుకోవడానికి ఏం చేయాలనో ఇప్పుడు తెలుసుకుందాం!

5 సెకన్ల రూల్ : ఒక పని చేయడానికి ఇంట్రెస్ట్ లేనప్పుడు, వాయిదా వేయాలని అనిపిస్తుంది. ఇలాంటప్పుడు 5 సెకన్ల రూల్ ఫాలో అవ్వామంటున్నారు నిపుణులు. ఇందులో భాగంగా మనసులో 5 అంకెలు లెక్కపెట్టమని చెబుతున్నారు. దీనివల్ల పనిచేయాలనే ఆసక్తి వస్తుందని వివరిస్తున్నారు.


కొద్దికొద్దిగా పనులు చేయడం : ఈ పద్ధతిని కైజెన్ అంటారు. ఇది జపనీస్ జీవన విధానం. ఎలాగంటే, మీకు ఏదైనా పని చేయడం చాలా బద్ధకంగా ఉంటే.. ఆ పనిని ప్రతిరోజూ కచ్చితంగా ఒకే సమయానికి కేవలం ఒక్క నిమిషం పాటు మాత్రమే చేయాలట. 'ఒక్క నిమిషమే కదా' అని మన మెదడు చాలా సులభంగా ఒప్పుకుంటుందని నిపుణులు చెబుతున్నారు. తద్వారా బద్ధకాన్ని తగ్గించుకోవచ్చంటున్నారు.

తెల్ల జుట్టుతో ఇబ్బంది పడుతున్నారా? – ఈ "ఇన్‌స్టంట్ హెయిర్ కేర్"తో సమస్య సాల్వ్?!

2 నిమిషాల రూల్ : ఏదైనా ఒక పని 2 నిమిషాల కంటే తక్కువ సేపులో పూర్తి అయితే ఆ పనిని వెంటనే చేయమంటున్నారు నిపుణులు. అటువంటి పనిని వాయిదా వేయవద్దట. దీనివల్ల బద్ధకం తగ్గుతుందని తెలియజేస్తున్నారు. 10 నిమిషాల టైమర్ : మీకు ఇష్టం లేని పని చేయాల్సి వచ్చినప్పుడు మీ మనసులో ఈ పనిని కేవలం 10 నిమిషాలు మాత్రమే చేస్తాను అని అనుకొని మొదలు పెట్టమని నిపుణులు సూచిస్తున్నారు. తర్వాత ఆటోమేటిక్?గా పని కంటిన్యూ అవుతుందని తెలియజేస్తున్నారు. ఇలా కూడా బద్ధకం తగ్గించుకోవచ్చుట :స్ట్రెచింగ్స్ : రోజులో అప్పుడప్పుడు స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలని సూచిస్తున్నారు. దీనివల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుందని, తద్వారా బద్ధకం తగ్గుతుందంటున్నారు. నిద్రలేచిన వెంటనే : ఉదయం నిద్రలేచిన వెంటనే పడకగదిని సర్దుకోమంటున్నారు నిపుణులు. దుప్పట్లు మడతపెట్టడం లాంటివి చేయాలని సూచిస్తున్నారు. దీనివల్ల బద్ధకం అదుపులోకి వస్తుందని సలహా ఇస్తున్నారు.

గదిని క్లీన్ చేసుకోవడం : మీ గదిని నిత్యం క్లీన్?గా ఉంచుకోవాలంటున్నారు నిపుణులు. కేవలం మూడు నుంచి ఐదు నిమిషాల్లో గదిని క్లీన్ చేయాలని మీకు మీరే టార్గెట్ పెట్టుకోమని చెబుతున్నారు. దీనివల్ల బద్ధకం తగ్గుతుందని పేర్కొంటున్నారు. గడువు పెట్టుకోవడం : ప్రతి పనికి ఒక డెడ్?లైన్ పెట్టుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఆఫీస్ వర్క్ లేదా ఇంటి పని ఫలానా టైం లోపల పూర్తి చేయాలని అనుకోవాలని సూచిస్తున్నారు. దీనివల్ల నిర్దేశించిన గడువులోపే పనిని పూర్తి చేయడం అలవాటు అవుతుందని, ఫలితంగా బద్ధకం ఎగిరిపోతుందని చెబుతున్నారు. గ్లాసు నీరు : ఉదయం నిద్రలేవగానే ఒక గ్లాసు నీరు తాగడం ఆరోగ్యానికి మంచిదని అందరికి తెలిసిందే. దీనివల్ల బద్ధకం కూడా తగ్గుతుందని

# టీనేజర్ల ఆలోచనలను పేరెంట్స్ - తల్లిదండ్రుల ప్రేమను పిల్లలు అర్థం చేసుకుంటే అన్నీ హ్యాపీడేసే!



టీనేజీలో ఉన్న పిల్లలు .. రెక్కలు తొడుకున్న పక్షుల్లా, రంగు రంగుల సీతాకోక చిలుకల్లా స్వేచ్ఛగా తమ లోకంలో విహరించాలనుకుంటున్నారు. దీంతో నిన్నటి వరకూ తమ చాటున పెరిగిన వాళ్ల వ్యవహారశైలి తల్లిదండ్రులకు ఓ పట్టాన మింగుడుపడదు. అలాగని తప్పంతా ఒకరిదే అనుకోవద్దంటున్నారు నిపుణులు. మరి, ఈ సమస్యకు పరిష్కారం తెలియాలంటే ఇరువర్గాలూ అర్థం చేసుకోవాల్సిన కొన్ని విషయాలు ఉన్నాయని చెబుతున్నారు. మరి,అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!పేరెంట్స్ గమనించండి :వాదించకండి : పిల్లల్ని దారికి తెచ్చుకోవడానికి మొండితనం వద్దంటున్నారు నిపుణులు. వాదనలకు అసలే దిగొద్దట. వాళ్లేం చెబుతున్నారో వినడానికి మీరు సిద్ధంగా ఉండాలని చెబుతున్నారు. ఏదైనా విషయాన్ని ముక్కు సూటిగా కుదరదంటే కుదరదని చెప్పవద్దని సూచిస్తున్నారు. ఒకవేళ మీకు ఇష్టం లేకపోతే కొన్నాళ్లు వాయిదా వేయామని చెప్పాలట. అవసరమైతే కొన్ని షరతులతో ఒప్పుకోమని సలహా ఇస్తున్నారు. ఒప్పుకొంటే అందుకు వారిపై ఉన్న ప్రేమే కారణమని వారికి అర్థమయ్యే విధంగా వ్యవహరించాలట.
బలవంతంగా వద్దు : పిల్లలతో ఏదైనా పనిని బలవంతంగా చేయించాలనుకునే కొద్దీ మరింతగా ప్రతిఘటిస్తారట. అలాగని వదిలేయమని కాదు. నెమ్మదిగా నచ్చజెప్పామంటున్నారు నిపుణులు. ఎందుకు ఇష్టపడటం లేదో తెలుసుకోమని చెబుతున్నారు. ఆ పనిలో అలవాటు పడే వరకూ మీరు తోడుగా ఉండమని సలహా ఇస్తున్నారు. ఎక్కడైనా తగ్గాల్సి వస్తే మీరే ముందుకు రావాలని పేర్కొంటున్నారు. అలాగైనా మీకు వారిపై ఉన్న ప్రేమని అర్థం చేసుకుంటారట.

వయస్సు పెరిగే కొద్ది వేధించే చర్మ సమస్యలు – ఇలా చేస్తే సహజంగా తగ్గించుకోవచ్చుట!

ప్రత్యామ్నాయాలు ఇవ్వండి : ఎదిగే పిల్లలు, అభిప్రాయాలు, తెలుసుకోవాలంటున్నారు నిపుణులు. అలా కాకుండా ప్రతి పనిలోనూ ఇలా చేయి, అలా చేయి అని చెబుతుంటే అయిష్టత పెంచుకుంటారని హెచ్చరిస్తున్నారు. ఆ పనులు చేయకుండా ఉండేందుకు ప్రయత్నించడం లేదా వాళ్లకి నచ్చినట్లు చేయడం లాంటివి చేస్తారని తెలియజేస్తున్నారు. అందుకే, ప్రతి పనికీ కొన్ని ప్రత్యామ్నాయాలు ఇస్తే సరిపోతుందని సూచిస్తున్నారు. వారికి ఆప్షన్ ఇచ్చినట్లూ ఉంటుందని సలహా ఇస్తున్నారు. దీంతో మీరు కోరుకున్నదీ జరుగుతుందట. అజమాయిషీ వద్దు : అజమాయిషీ చేయడం వల్ల తమ ఆలోచనలకి, ఇష్టాయిష్టాలకు మీరు అడ్డుపడుతున్నారని పిల్లలు భ్రమపడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. అలా కాకుండా, ఓ ఫ్రెండ్?గా వారితో గడపాలని సూచిస్తున్నారు. అప్పుడే, మనసు విప్పి మాట్లాడతారని తెలియజేస్తున్నారు. ఏదైనా వారికి అదే పనిగా ఉపన్యాసంలా కాకుండా సలహాలు, సూచనలు ఇస్తున్నట్లే ఏ విషయమైనా చెప్పాలని సలహా ఇస్తున్నారు. ఇంట్లో పనులు లేదా ఉద్యోగం రీత్యా మీరు టైం లేకున్నా.. రోజులో కొంత సమయం వాళ్లకు కేటాయించామంటున్నారు. ఇది మీ మధ్య బంధాన్ని బలపరుస్తుందని వివరిస్తున్నారు. పిల్లలూ ఆలోచించండి :ఆ ఉద్దేశం తెలుసుకోండి : పేరెంట్స్ అనుభవంతో చెబుతారు. సలహాలు ఇవ్వడం, ఆంక్షలు పెట్టడం వెనుక ఉద్దేశం మీ సంక్షేమమే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే, వాళ్లేం చెబుతున్నారో ఓ సారి వినాలంటున్నారు. వారి బాధ, ఆందోళనల్ని అర్థం చేసుకోమని పేర్కొంటున్నారు. ఆ తర్వాత వాళ్లకు ఏం చెప్పాలి? ఎలాంటి భరోసా ఇవ్వాలనేది మీకే తెలుస్తుందని వివరిస్తున్నారు. ఉక్రోషం వద్దు : అనుకున్నది సాధించాలనే పంతం ఉండటం మంచిదే. కానీ, ఈ ఉక్రోషం కాస్తా కోపంగా మారితే.. మాటలే తూటాలవుతాయంటున్నారు నిపుణులు. ఆ ఒత్తిడిలో ఎదుటివారు నొచ్చుకునేలా దూసుకెళ్తాయని చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎదిరించడం, వాదించడం వల్ల సమస్య మరింత పెద్దది అవుతుందని పేర్కొంటున్నారు. మీరు చెప్పాలనుకున్న విషయం ఏదైనా శాంతంగా చెప్పామని సూచిస్తున్నారు. మీరు కోరింది ఏదైనా ఇప్పుడే కావాలని తెలియజేస్తున్నారు. ఈ రోజే చేయాలని అనొద్దట. వారికి ఆలోచించుకునే అవకాశం ఇవ్వాలని చెబుతున్నారు. మీరు టైం తీసుకోమంటున్నారు. వారి ప్రశ్నలకు సమాధానం చెప్పితే.. కచ్చితంగా మిమ్మల్ని అర్థం చేసుకుంటారట. స్పష్టంగా చెప్పండి : మీ మనసులో వంద కోరికలు, ఆలోచనలు ఉండొచ్చు. వాటిని లోపలే ఉంచుకుని బయటికి మాత్రం వేరే విషయాలపై గొడవపడటం వల్ల ఉపయోగం ఉండదంటున్నారు నిపుణులు. మీరేం అనుకుంటున్నారో వారితో ధైర్యంగా చెప్పామని చెబుతున్నారు. అంతేకాదు, ఆ పని చేయడం వల్ల మీ హద్దుల్ని మరిచిపోననే విషయంలో వారికి భరోసా ఇవ్వమంటున్నారు. అప్పుడు వాళ్లూ మిమ్మల్ని నమ్ముతారని వివరిస్తున్నారు. రాజీ పడాల్సిందే : పేరెంట్స్, టీనేజర్లు ఇద్దరూ కొన్నిసార్లు రాజీ పడాలంటున్నారు నిపుణులు. ఎలాగంటే, ఫ్రెండ్స్?తో ఎక్కువ సమయం గడపాలనుకుంటే.. పేరెంట్స్ పెట్టిన సమయ పరిమితిని అంగీకరించాలని సలహా ఇస్తున్నారు. ఎలాంటి బంధంలోనైనా సర్దుకుపోయినప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొంటున్నారు. సలహా తీసుకోండి : ప్రతి సమస్యనూ మేమే పరిష్కరించుకోగలమని అనుకోవద్దంటున్నారు నిపుణులు. కొన్నింటికి అనుభవం అవసరమని చెబుతున్నారు. అందుకే, కష్టాన్ని, ఇబ్బందుల్ని మనసులో పెట్టుకోవద్దని తెలియజేస్తున్నారు. అమ్మానాన్నలతో మనసు విప్పి మాట్లాడటం, సలహా తీసుకోవడం మంచిదట. టీనేజీ పిల్లలు స్వతంత్రంగా ఉండాలనుకోవడం, ఫ్రెండ్స్?తో గడపాలనుకోవడం సర్వసాధారణం. ఆ మార్పుని పేరెంట్స్? గుర్తించడమే కాదు, అంగీకరించాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మీ పిల్లలు చేసే పనులు మీకు నచ్చకపోవచ్చుట. కానీ, అవి హానికరం కానంత వరకూ చూసి చూడనట్లు వదిలేయడమే మేలని చెబుతున్నారు. అదే సమయంలో పొరపాటు జరిగినా సరే, పిల్లలు వచ్చి చెప్పుకొనే కమ్యూనికేషన్ మీ మధ్య ఉండాలని సూచిస్తున్నారు. అలాగే, పిల్లలు కూడా ఓ విషయాన్ని అర్థం చేసుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ వయసులో ఉత్సాహం, ఉద్రేకం అన్నీ ఎక్కువగానే ఉంటాయట. మీరు చేసే పని ఏదైనా సరే.. మీ కల్చర్, విలువలు, కుటుంబ పరిస్థితులకి సరిపడుతుందా? మీ ఫ్యామిలీ అంగీకరిస్తుందా అన్నది ఆలోచించుకోవాలని పేర్కొంటున్నారు. అలా కాకుండా ఇతరుల్లా మీరు ఉండాలనుకోవడం, పీర్ ప్రెజర్?లో పడి ఎదుటి వారిలా మీరూ ఉండాలని ప్రయత్నించడం మంచిది కాదని తెలియజేస్తున్నారు. ఏ సమస్య ఉన్న పేరెంట్స్?తో చెబితే సరిపోతుందని సూచిస్తున్నారు. వాళ్లు అర్థం చేసుకోవడం లేదనిపిస్తే అవసరాన్ని బట్టి మానసిక నిపుణుల సాయం తీసుకోవడం మంచిదట.

# ధర్నా చౌక్‌కు పటాన్‌చెరు నుంచి భారీ ర్యాలీ

**– ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో యువత కదలిక**
**– విద్యార్థుల పోరాటానికి బీఆర్ఎస్ మద్దతు**
**– కేంద్ర ప్రభుత్వంపై ఎమ్మెల్యే విమర్శలు**



**హైదరాబాద్, జూలై 24 :** దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులు, యువత చేపడుతున్న నిరసనలకు మద్దతుగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబా ద్‌లోని ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ నుంచి ద్విచక్ర వాహనాలు, 300కు పైగా కార్లతో వందలాది మంది విద్యార్థులు, యువకులు ధర్నా చౌక్‌కు బయలుదేరారు. ఎమ్మెల్యే జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. తమ భవిష్యత్తు కోసం పోరాటం చేస్తున్న విద్యార్థులపై దమనకాండ కొనసాగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు భారత రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు ఇస్తుందని, వారి హక్కుల కోసం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.
గత 12 సంవత్సరాల ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో 158 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని గూడెం మహిపాల్ రెడ్డి ఆరోపించారు. నీట్ వంటి జాతీయ స్థాయి పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కావడం వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని అన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరులో పారదర్శకత లోపించిందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రశ్నాపత్రాల లీకేజీలపై న్యాయం చేయాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు శాంతియుతంగా నిరసన చేపడుతుంటే వారిపై లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగించడం దురదృష్టకరమని గూడెం మహిపాల్ రెడ్డి ఆరోపించారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రశ్నించడం నేరంగా మారిందా అని ప్రశ్నించారు. విద్యార్థుల గొంతు నొక్కే చర్యలను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని పేర్కొన్నారు.విద్యార్థుల సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన కోరారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడకుండా వారి నమ్మకాన్ని నిలబెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఆదర్శ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువత, విద్యార్థి విభాగం కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ధర్నా చౌక్‌కు చేరుకున్న అనంతరం విద్యార్థుల డిమాండ్లకు మద్దతుగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

# విదాశాఖ మతి ధరేద పధాన్ ను వెటనే బరరఫ్ చేయాలి!

**– బీజేపీ పభుత లో విదారులకు పతీ పరీక్షలో అనాయమే? విదారులపై లాఠీ చార్ ఖడిసునా!**
**– మారపెలి కాతి కుమార్‌బి ఎస్ ఎస్ అధక్షులు.**



**శాయపేట, జులై 24 :** నీటి పేపర్ లీకేజ్ నిరసనగా జతర్ మతర్ వద రాలీ చేసున విదారులపై పోలీసులు చేసిన లాఠీ చార్ ఖడిచిన బహుజన సక్షేమ సఘ .
శుకవార శాయపేట మడల కేదలో బహుజన సక్షేమ సఘ ఆధరలో శాతియుత రాలీ చేసునటువటి నీట్ విదారులపై చేసిన లాఠీ చార్ నీ ఖడిసూ ధరా నిరహిచడ జరిగిది.
ఈ సదరగా బహుజన సక్షేమ సఘ బిఎస్ఎస్ వవసాపక అధక్షులు మారపలి కాతి కుమార్ మాటాడుతూ, కేద విదా శాఖ మతి ధరేద పధాన్ వెటనే రాజీనామా చేయాలని డిమాడ్ చేశారు. నీట్ విదారుల జీవితాలతో చెలగాటమాడుతూ పేపర్ లీకేజీలు చేసిన ధరేద పధాన్ ను పభుత నుడి బరరఫ్ చేయాలని అనారు. బిజెపి పభుత విదారులతోని మరియు రైతులతోని ఈ దేశలో ఉనటువటి మెజారీ పజల సమసలు పటిచుకోకుడా నియతత ధోరణితో వవహరిసుదని వాపోయారు. ఈ దేశమతా విదారుల పక్షాన నిలబడితే బిజెపి పభుత మాత రాజకీయాలు చేసూ పబ గడుపుతుదని తెలిపారు. విదారులే ఈ దేశానికి భవిషతు అని, విదారులు లేని ఈ దేశ అభివదికి ఆమడ దూరలో ఉటుదని అనారు. బిజెపి పభుత పజా సమసలు పటిచుకోవడ మరిపోయిదని, సొత లాభాల కోస, దేశ భవిషతును నాశన చేయడ లక్షగా పరిపాలిసుదని తెలిపారు. శాతియుత పజాసామబదగా చేసునటువటి రాలీని వారి డిమాడను నెరవేరడలో పభుత విఫలమైదని అనారు. ఈ కారకమలో బహుజన సక్షేమ సఘ దీూా ఉమడి వరగల్ జిలా అధక్షులు మొగ సుమన్, హనుమకొడ జిలా పధాన కారదరి మారేపలి విజయ్ కుమార్, శాయపేట మడల అధక్షులు మారపలి సుధాకర్, నాయకులు అలి అరున్ తదితరులు పాలొనారు.

# విద్యలో జిల్లాను ముందుకు తీసుకెళ్లాలి

**– ఉపాధ్యాయుల నిబద్ధతతోనే మెరుగైన ఫలితాలు**
**– శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచన**
**– గద్వాలలో శిక్షణ శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్**



**గద్వాల, జూలై 24 :** ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తేనే విద్యలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని, జిల్లాను విద్యారంగంలో ముందంజలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గద్వాలలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న సమీకృత ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన సందర్శించి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధ్యాయులు వివిధ శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని తమ బోధనా నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన సాగిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక పునశ్చరణ తరగతులు నిర్వహించాలని, ప్రతి తరగతిలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండి ఒకరు బోధిస్తే మరొకరు విద్యార్థుల అభ్యాసాన్ని పరిశీలించే విధానం అమలు చేయాలని సూచించారు.ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించేలా బోధన సాగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. దీనివల్ల భవిష్యత్తులో వారు వివిధ పోటీ పరీక్షల్లో మెరుగైన ప్రతిభ కనబర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. కృత్రిమ మేధ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా బోధనలో వినియోగించి విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గత ఏడాది కూడా ఇదే తరహా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని గుర్తుచేసిన కలెక్టర్, వాటి ద్వారా నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో ఎంతవరకు అమలు చేస్తున్నామో ప్రతి ఉపాధ్యాయుడు స్వయంగా సమీక్షించుకోవాలని అన్నారు. విద్యార్థులు బట్టీ విధానానికి పరిమితం కాకుండా పాఠ్యాంశాలను అర్థం చేసుకుంటూ నేర్చుకునేలా బోధించాలన్నారు. అలా చేస్తే ఎక్కువ కాలం విషయాలను గుర్తుంచుకుని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు.నాణ్యమైన బోధనతో పాటు విద్యార్థుల అభ్యాస స్థాయిని నిరంతరం అంచనా వేస్తూ అవసరమైన మార్పులు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. శిక్షణలో నేర్చుకున్న పద్ధతులను తరగతి గదిలో అమలు చేయడం ద్వారా విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే ఉపాధ్యాయుల ప్రధాన లక్ష్యంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి మైఖేల్, శిక్షకులు గోపాల్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, శ్రీదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుకా దేవి తదితరులు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యతను మరింత పెంచేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు.

# విద్యార్థులపై లాఠీచార్జ్ ఖండనీయం: దాస్యం వినయ్ భాస్కర్

**– నీట్ వ్యవహారంలో ప్రభుత్వాలపై విమర్శలు**
**– విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమంటూ ఆగ్రహం**
**– కాకతీయ విశ్వవిద్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం**




**హనుమకొండ, జూలై 24 :** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పరీక్షా పత్రం లీకేజీ వ్యవహారంపై నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఖండించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలోని జాఫర్ నిజాం హాల్‌లో ఉమ్మడి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల ప్రతినిధులు నీట్ పరీక్ష నిర్వహణ, పరీక్షా పత్రం లీకేజీ, విద్యార్థుల సమస్యలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. సమావేశంలో మాట్లాడిన దాస్యం వినయ్ భాస్కర్, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు వారిపై బలప్రయోగానికి పాల్పడడం దురదృష్టకరమని వ్యాఖ్యానిం చారు. నిరసన తెలిపే ప్రజాస్వామ్య హక్కును కాలరాయడం సరికాదని అన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై ఆందోళన వ్యక్తం చేస్తుంటే వారితో చర్చించి సమస్యలకు పరిష్కారం చూపాల్సిందిపోయి లాఠీచార్జ్ చేయడం ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు.నీట్ పరీక్షా పత్రం లీకేజీ వ్యవహారంతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని దాస్యం వినయ్ భాస్కర్ ఆరోపించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, విశ్వసనీయతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. అలాంటి పరిస్థితుల్లో పరీక్షల నిర్వహణలో లోపాలు చోటుచేసుకోవడం వల్ల విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆందోళనలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించాలని సూచించారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం కారణంగా పలువురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని దాస్యం వినయ్ భాస్కర్ ఆరోపించారు. అలాంటి ఘటనల నేపథ్యంలో విద్యార్థుల కుటుంబాలకు జరిగిన అన్యాయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో జరిగిన లోపాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు అమలు చేయాలని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తు దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉందని, అందువల్ల విద్యా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంచే విధంగా ప్రభుత్వాలు వ్యవహరించాలని దాస్యం వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. విద్యార్థుల ఆందోళనలను అణచివేయడం కంటే వారి సమస్యలను వినిపించి పరిష్కరించడం ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత అని వ్యాఖ్యానించారు. విద్యా రంగంలో సంస్కరణలు చేపట్టి పరీక్షల నిర్వహణను మరింత పారదర్శకంగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ప్రతినిధులతో పాటు పలు విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. నీట్ పరీక్షా విధానం, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యా రంగంలో చేపట్టాల్సిన మార్పులపై సమావేశంలో చర్చించారు. విద్యార్థుల హక్కులను పరిరక్షించేందుకు పోరాటాన్ని కొనసాగిస్తామని విద్యార్థి సంఘాల నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

# పిత్తులు తగ్గడానికి ఇంటి చిట్కాలు, మన పెరట్లో ఉండే బూడిద గుమ్మడికాయ చాలు!



మన జీవనశైలి మారేకొద్దీ మనం తినే ఆహారపు అలవాట్లు మన పొట్ట ఆరోగ్యంపై నేరుగా ప్రభావం చూపుతాయి. కడుపులో గ్యాస్ నిండిపోవడం, పిత్తులు రావడం అనేది కేవలం శారీరక రుగ్మత మాత్రమే కాదు నలుగురిలో ఉన్నప్పుడు అకస్మాత్తుగా ఎదురయ్యే ఒకపెద్ద ఆత్మాభిమాన సమస్య. ఈ ఇబ్బందికర పరిస్థితి నుంచి బయటకు రావడానికి కెమికల్స్‌తో కూడిన సిరప్‌లు లేదా మాత్రలు వాడటం తాత్కాలిక పరిష్కారం మాత్రమే కానీ శాశ్వతం కాదు. కాబట్టి మన వంటింట్లో సులభంగా అందుబాటులో ఉండే బూడిద గుమ్మడికాయ ఈ సమస్యకు చెక్‌పాయింట్‌లా పనిచేస్తుంది. పొట్టలో పేరుకుపోయిన యాసిడ్లను సమతుల్యం చేస్తూ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.మన నిత్య జీవితంలో చాలా మంది బయటకు చెప్పడానికి ఇబ్బందపడే తీవ్రమైన సమస్యల్లో కడుపులో గ్యాస్ ఏర్పడటం, పిత్తులు రావడం ఒకటి. సమయానికి ఆహారం తీసుకోకపోవడం, జంక్ ఫుడ్స్ తినడం, తగినంత శారీరక శ్రమ లేకపోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ఈ సమస్య వచ్చినప్పుడు పొట్ట ఉబ్బరంగా మారడమే కాకుండా నలుగురిలోకి వెళ్లినప్పుడు చాలా అసౌకర్యంగా, సంకోచంగా అనిపిస్తుంది. అయితే దీని కోసం ఎన్నో రకాల మందులు వాడి విసిగిపోయిన వారికి మన ప్రకృతి అందించిన ఒక అద్భుతమైన సహజ ఔషధం బూడిద గుమ్మడికాయ.పురాతన ఆయుర్వేదం నుంచి నేటి ఆధునిక పోషకాహార నిపుణుల వరకు అందరూ బూడిద గుమ్మడి జ్యూస్‌ని ఒక గొప్ప దివ్యౌషధంగా సిఫార్సు చేస్తూనే ఉన్నారు. ఇదే విషయాన్ని అధ్యయనం సైతం పేర్కొంది. ఈ జ్యూస్ తాగడం వల్ల కడుపులోని వ్యర్థాలు తొలగిపోవడమే కాకుండా గ్యాస్ తయారయ్యే ప్రక్రియ పూర్తిగా అదుపులోకి వస్తుంది. ఇది శరీరాన్ని చల్లబరిచి జీర్ణవ్యవస్థను సమర్థవంతంగా పునరుద్ధరించడంలో అద్భుతంగా తోడ్పడుతుంది. అందుకే ఈ సహజ సిద్ధమైన గుమ్మడికాయతో పిత్తులు, గ్యాస్ సమస్యల నుంచి శాశ్వతంగా ఉపశమనం పొందవచ్చో వివరంగా తెలుసుకుందాం..మన జీర్ణవ్యవస్థలో సరిగ్గా అరగని ఆహారం కుళ్లిపోవడం వల్ల కడుపులో అధికంగా దుర్వాసనతో కూడిన గ్యాస్, పిత్తులు ఏర్పడుతాయి. బూడిద గుమ్మడికాయలో ఉండే ఫైబర్ పేగుల కదలికలను మెరుగుపరిచి ఆహారం త్వరగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. ఇది కడుపులోని వ్యర్థాలను, టాక్సిన్లను బయటకు పంపి గ్యాస్ మళ్లీ మళ్లీ ఊరకుండా అడ్డుకుంటుంది.దీనిలోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు పేగుల్లో పేరుకుపోయిన పాత వ్యర్థాలను శుభ్రం చేసి పిత్తుల సమస్యను సమూలంగా తగ్గిస్తాయి. క్రమం తప్పకుండా బూడిద గుమ్మడికాయ జ్యూస్ తీసుకోవడం వల్ల కడుపు తేలికగా మారి పొట్ట ఉబ్బరం, తిమ్మిరి వంటివి త్వరగా తగ్గుతాయి.బూడిద గుమ్మడికాయకు సహజంగానే శరీరాన్ని చల్లబరిచే, కడుపులోని వేడిని తగ్గించే మంచి గుణం ఉంటుంది. కడుపులో యాసిడ్ స్థాయిలు పెరిగినప్పుడు జీర్ణక్రియ మందగించి కడుపు ఉబ్బరంగా మారి ఎక్కువ గ్యాస్ ఉత్పత్తవుతుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల ఇది సహజ యాంటాసిడ్‌లా పనిచేసి కడుపులోని జూం స్థాయిలను వెంటనే సమతుల్యం చేస్తుంది.యాసిడ్ రిఫ్లక్స్, గుండెల్లో మంట వంటి సమస్యలు తగ్గడంతో పాటు ఆహారం సక్రమంగా అరిగిపోయి పిత్తుల ఉత్పత్తి తగ్గుతుంది. పొట్టలోని మంటను తగ్గించి జీర్ణకోశ గోడలను ఆరోగ్యంగా ఉంచడానికి బూడిద గుమ్మడికాయ జ్యూస్ అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుంది.
పిత్తులు అధికంగా రావడానికి, దుర్వాసన కలగడానికి అతిముఖ్యమైన ప్రధాన కారణాల్లో మలబద్ధకం ఒకటి. బూడిద గుమ్మడికాయ జ్యూస్‌లో సుమారు 96 శాతం నీరు ఉండటం వల్ల ఇది పేగుల్లో తేమను నిలిపి ఉంచి మలన్నా పల్చగా చేస్తుంది. మలబద్ధకం తగ్గడం వల్ల పేగుల్లో మలం నిల్వ ఉండకుండా సులువుగా బయటకు వెళ్లిపోతుంది.
దీనివల్ల గ్యాస్ పట్టే అవకాశం ఉండదు. ఇందులోని ప్రీబయోటిక్స్ పొట్టలో మంచి బ్యాక్టీరియాను పెంచి జీర్ణవ్యవస్థకు అవసరమైన సహజ వాతావరణాన్ని అందిస్తాయి. రోజువారీగా దీని వినియోగం వల్ల పేగుల ఆరోగ్యంతో పాటు జీర్ణక్రియ తీరు మెరుగుపడి పిత్తుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

# బాడీలో పెరిగిన కొలెస్ట్రాల్ తగ్గేందుకు ప్రతి రోజు తినాల్సిన ఏకైక పండు, పరిశోధన ప్రకారం ఏం తినాలో తెలుసా?



నేటి బిజీ లైఫ్‌స్టైల్, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు కారణంగా చాలా మంది చెడు కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే గుండెపోటు, స్ట్రోక్ వంటి ప్రాణాంతక సమస్యల ముప్పు పెరుగుతుంది. అయితే, కొన్ని లైఫ్‌స్టైల్ మార్పులతో పాటు సరైన ఆహారం తీసుకుంటే కొలెస్ట్రాల్ ముప్పు తగ్గుతుంది. లేటెస్ట్ రీసెర్చ్ ప్రకారం ఒక పండు తినడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గాయని పరిశోధకులు కనుగొన్నారు.
ఈ రోజుల్లో చాలా మంది చెడు కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. బాడీలో చెడు కొలెస్ట్రాల్ ఎక్కువైతే గుండెపోటు, స్ట్రోక్ వంటి ప్రమాదాల ముప్పు పెరుగుతుంది. అందుకే చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించుకోవాలి. చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించుకోవడం తినే ఆహారం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పరిశోధనలు వెల్లడించిన వివరాల ప్రకారం శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపర్చడానికి ప్రతిరోజూ తినాల్సిన ఆ ఏకైక పండు అవకాడో. జర్నల్ ఆఫ్ క్లినికల్ లిపిడాలజీప్రచురితమైన 'హాబిచువల్ డైట్ అండ్ అవకాడో ట్రయల్' అధ్యయనం ప్రకారం.. ప్రతిరోజూ ఒక అవకాడో తినడం వల్ల రక్తంలో చెడు కొలెస్ట్రాల్ ప్రమాదకర స్థాయిలు తగ్గుతాయని తేలింది.అధిక బరువు ఉన్నవారిపై 6 నెలల పాటు నిర్వహించిన ఈ పరిశోధనలో, సాధారణ ఆహారం తిన్నవారితో పోలిస్తే రోజూ అవకాడో తిన్నవారి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ కణాలు గణనీయంగా తగ్గినట్లు గుర్తించారు. ఈ రీసెర్చ్‌లో అధిక బరువు ఉన్నవారిని రెండు గ్రూపులుగా విభజించారు. ఒక గ్రూపు ఆరు నెలల పాటు ప్రతిరోజూ ఒక అవకాడోను తినగా, రెండో గ్రూపు వారి సాధారణ ఆహారాన్ని కొనసాగించింది. అధ్యయనం ముగింపులో ప్రతిరోజూ అవకాడో తిన్నవారి రక్తంలో హానికర కణాలు తక్కువగా ఉన్నాయని పరిశోధకులు కనుగొన్నారు.

# రాత్రి భోజనం తరువాత పండ్లను తినవచ్చా.. ఏయే సమస్యలు ఉన్నవారు తినకూడదు..?



పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అందరికీ తెలిసిందే. అయితే వాటిని ఎప్పుడు తింటున్నామనేదీ అంతే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రి భోజనం చేసిన వెంటనే పండ్లు తినే అలవాటు కొందరిలో జీర్ణ సమస్యలకు దారితీస్తుందని సూచిస్తున్నారు. ఇది ప్రతి ఒక్కరిలో ఒకేలా ఉండకపోయినా, సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారు ఈ విషయాన్ని తప్పకుండా గమనించాలని నిపుణులు పేర్కొంటున్నారు. రాత్రి భోజనం చేసిన వెంటనే పండ్లు తినడం వల్ల కడుపులో వెంటనే పులియడం (ఫెర్మెంటేషన్) జరుగుతుందనే అభిప్రాయం చాలామందిలో ఉంది. అయితే వాస్తవానికి కడుపులో ఉండే అధిక ఆమ్లత్వం నిజమైన ఫెర్మెంటేషన్‌ను అడ్డుకుంటుంది. అయినప్పటికీ భారీ భోజనం తర్వాత పండ్లు తీసుకుంటే జీర్ణక్రియ ఆలస్యం కావడం వల్ల గ్యాస్, ఉబ్బరం, అసౌకర్యం వంటి సమస్యలు కనిపిస్తాయి. వ్యక్తి జీర్ణశక్తి, పేగుల్లో ఉండే మంచి బ్యాక్టీరియా (గట్ మైక్రోబయోటా), మొత్తం జీర్ణవ్యవస్థ ఆరోగ్యం వంటి అంశాలపై ఈ ప్రభావం ఆధారపడి ఉంటుంది.ఈ లక్షణాలు కనిపిస్తే..భారీగా భోజనం చేసిన తర్వాత జీర్ణాశయం ఆ ఆహారాన్ని జీర్ణం చేయడానికి ఎక్కువ సమయం తీసుకుంటుంది. ఈ సమయంలో పండ్లు కూడా కడుపులో ఎక్కువసేపు ఉండటంతో కొందరిలో ఉబ్బరం, భారంగా అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనిని చాలామంది పొరపాటున పండ్లు కడుపులో పులిశాయని భావిస్తారు. పండ్లలో ఉండే సహజ చక్కెరలు సాధారణంగా త్వరగా జీర్ణమవుతాయి. కానీ అవి భారీ భోజనం తర్వాత తీసుకుంటే, ఇప్పటికే జీర్ణక్రియలో నిమగ్నమైన జీర్ణాశయంపై అదనపు భారం పడుతుంది. దీంతో గ్యాస్ ఏర్పడటం, కడుపు నిండిపోయిన భావన, అసౌకర్యం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. రాత్రి భోజనంలో అన్నం, రొట్టెలు, ప్రోటీన్లు, కొవ్వులు వంటి విభిన్న ఆహార పదార్థాలు కలిపి తీసుకున్నప్పుడు వాటి జీర్ణ సమయం కూడా వేర్వేరుగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వెంటనే పండ్లు తింటే కొందరిలో జీర్ణక్రియ మందగించి ఉబ్బరం లేదా గ్యాస్ సమస్యలు కనిపిస్తాయి. అయితే ఇది ప్రతి ఒక్కరిలో ఒకే విధంగా ఉండదు.సమయమే ముఖ్యం..సమస్య పండ్లలో లేదని, వాటిని తినే సమయమే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. పండ్లు కొవ్వులు, ప్రోటీన్లతో పోలిస్తే వేగంగా జీర్ణమవుతాయి. కానీ భారీ భోజనం చేసిన వెంటనే వాటిని తీసుకుంటే జీర్ణక్రియలో అంతరాయం ఏర్పడి అసౌకర్యం కలిగే అవకాశం ఉంటుంది. ఇరిటబుల్ బవెల్ సింద్రోమ్ తరచూ ఎసిడిటీ, బలహీనమైన జీర్ణశక్తి లేదా ఇతర గట్ సమస్యలు ఉన్నవారిలో రాత్రి భోజనం తర్వాత పండ్లు తినడం వల్ల లక్షణాలు మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. అలాంటి వారు తమ ఆహారపు అలవాట్ల విషయంలో పోషకాహార నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. పండ్లు తినడానికి ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవడం ఉత్తమ సమయంగా భావిస్తారు. ఈ సమయంలో జీర్ణక్రియ వేగంగా సాగడంతో పాటు పోషకాల శోషణ కూడా మెరుగ్గా జరుగుతుంది. అలాగే రెండు భోజనాల మధ్య పండ్లు తీసుకోవడం కూడా మంచి అలవాటే.

# సింగరేణి భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

- : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లులి
- సింగరేణిని లాభాల బాటలో నడిపించడం అందరి బాధ్యత
- పోటీ ప్రపంచంలో సింగరేణిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టాలి
- కొత్త బొగ్గు బ్లాకుల అభివృద్ధితో పాటు క్రిటికల్ మినరల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లోకి విస్తరించాలి
- సమిష్టి కృషితో సింగరేణిని మరింత బలోపేతం చేయాలి







**కొత్తగూడెం/మణుగూరు, జూలై 24** :సింగరేణి సంస్థను కాపాడుకోవడం, లాభాల బాటలో నడిపించడం, పోటీ ప్రపంచంలో మరింత బలోపేతం చేయడం, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడం అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, యాజమాన్యం అందరి ఉమ్మడి బాధ్యత అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సింగరేణి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, సంస్థ భవిష్యత్తుకు అవసరమైన ప్రతి నిర్ణయానికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్), తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ (టీఎస్‌జెన్‌కో) ఉన్నతాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ అంకిత్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఎస్‌సీసీఎల్ ఛైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, ఐఏఎస్, టీఎస్‌జెన్‌కో ఛైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్ హరీష్, ఐఏఎస్, ఎస్‌సీసీఎల్ డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ ఒ వెల్ఫేర్) గౌతమ్ పొట్రూ, జనరల్ మేనేజర్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌సీసీఎల్ ఛైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, బొగ్గు ఉత్పత్తి, కొత్త బొగ్గు గనుల అభివృద్ధి, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, ఆధునిక సాంకేతికత వినియోగం, ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ, సంస్థ దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలను వివరించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణకు సింగరేణి ఆత్మవంటిదని, 130 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన ఈ సంస్థను కాలానుగుణంగా మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒకప్పుడు బొగ్గు ఉత్పత్తి రంగంలో సింగరేణిదే ఏకఛత్రాధిపత్యమని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల బహిరంగ వేలం విధానాన్ని అమలు చేయడంతో అనేక ప్రైవేట్ సంస్థలు రంగంలోకి వచ్చి పోటీ తీవ్రంగా పెరిగిందన్నారు. ఈ పరిస్థితుల్లో నాణ్యత, ఉత్పాదకత, ఆధునిక సాంకేతికత, వ్యయ నియంత్రణ ద్వారా పోటీతత్వాన్ని పెంచుకుంటేనే సింగరేణి భవిష్యత్తు మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఒకప్పుడు బీఎస్ఎన్ఎల్ దేశంలో అత్యంత బలమైన ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్నప్పటికీ పెరుగుతున్న పోటీని సమర్థంగా ఎదుర్కోలేక వెనుకబడిన విషయాన్ని గుర్తు చేస్తూ, అలాంటి పరిస్థితి సింగరేణికి రాకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. జెన్‌కోతో పాటు ఇతర విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు సరఫరా చేసే బొగ్గు అత్యున్నత నాణ్యతతో ఉండాలని స్పష్టం చేశారు. తవ్వకాల సమయంలో బొగ్గులో మట్టి, రాళ్లు, ఇతర మలినాలు కలవకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట బొగ్గు వాషింగ్ చేపట్టి యాష్ కంటెంట్ తగ్గించాలని సూచించారు. గ్రేడ్-4, గ్రేడ్-5, గ్రేడ్-6 ప్రమాణాల ప్రకారం బొగ్గును శాస్త్రీయంగా బ్లెండింగ్ చేసి సరఫరా చేయడం ద్వారా వినియోగదారుల విశ్వాసం పెరుగుతుందని, మార్కెట్లో సింగరేణి ప్రత్యేకత మరింత పెరుగుతుందని తెలిపారు. సింగరేణి లాభాల్లో ఉంటేనే వేలాది మంది కార్మికులు, వారి కుటుంబాల భవిష్యత్తు భద్రంగా ఉంటుందని పేర్కొంటూ, సంస్థను లాభాల బాటలో నడిపించడం ప్రతి అధికారి, ఉద్యోగి, కార్మికుడి బాధ్యత అని స్పష్టం చేశారు. జనరల్ మేనేజర్లు, డైరెక్టర్లు, అధికారులు, కార్మికులు కలిసి ప్రతి గని స్థాయిలో చర్చలు నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. సొంత కుటుంబ అభివృద్ధికి చూపే నిబద్ధతతోనే సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత దశాబ్ద కాలంలో కొత్త బొగ్గు బ్లాకుల అభివృద్ధిలో ఆశించిన పురోగతి సాధించలేకపోయామని పేర్కొన్న ఉప ముఖ్యమంత్రి, యాదాద్రి, భద్రాద్రి తదితర థర్మల్ విద్యుత్ కేంద్రాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త బొగ్గు బ్లాకులను గుర్తించి వేగంగా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒడిశాలోని నైనీ బ్లాక్, తాడిచర్ల-2 ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, అటవీ అనుమతుల సమస్యలను వేగంగా పరిష్కరించినట్లు తెలిపారు. రాబోయే 15 నుంచి 20 ఏళ్లలో ఇంధన రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకోనున్న నేపథ్యంలో సింగరేణి కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా థర్మల్ పవర్, సోలార్, పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో కూడా విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

సెమీకండక్టర్లు, ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు, చిప్ తయారీకి అత్యంత కీలకమైన లిథియం, కోబాల్ట్, రేర్ ఎర్త్ మినరల్స్ వంటి క్రిటికల్ మినరల్స్ అన్వేషణ, మైనింగ్ రంగంలో సింగరేణి ప్రవేశించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ ఖనిజాలకు భారీ డిమాండ్ ఉన్నందున ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా వంటి దేశాల్లో క్రిటికల్ మినరల్స్ బ్లాకుల వేలంలో పాల్గొనే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. సింగరేణిలో ఉన్న మైనింగ్ నిపుణులు, ఇంజనీర్లు, కార్మికుల అనుభవాన్ని అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్టుల్లో వినియోగించి సంస్థకు కొత్త ఆదాయ వనరులు సృష్టించాలని పేర్కొన్నారు.

ఇకపై సింగరేణి బోర్డు సమావేశాలు కేవలం పరిపాలనా అంశాలకు పరిమితం కాకుండా సంస్థ విస్తరణ, పెట్టుబడులు, సాంకేతిక ఆధునికీకరణ, రాబోయే పదేళ్ల అభివృద్ధి వ్యూహంపై చర్చించే వేదికగా మారాలని సూచించారు. కార్పొరేట్ సంస్థల మాదిరిగా స్పష్టమైన లక్ష్యాలు, కాలపట్టిక రూపొందించి నిర్దిష్ట గడువులో పనులు పూర్తి చేసే విధంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా పనులను వేగవంతం చేయాలని, వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ అంశాలను ప్రతిరోజూ సమీక్షిస్తూ ప్రత్యేక కార్యాచరణతో పరిష్కరించాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో నిర్ణీత గడువులో లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎల్-నినో ప్రభావం నేపథ్యంలో సింగరేణి సంస్థ తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై కూడా సమావేశంలో సమీక్ష నిర్వహించారు. సంబంధిత శాఖలు సమన్వయంతో ముందస్తు కార్యాచరణ చేపట్టి ఎల్-నినో ప్రభావాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఆదాయం ఆర్జించే ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణిని మరింత అభివృద్ధి చేసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే సంస్థగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ఉద్యోగులు, కార్మికులు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పిలుపునిచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్లు, డైరెక్టర్లు, జెన్‌కో అధికారులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయి, బిజెపి లడాయి

- తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి.
- బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి






**కొత్తగూడెం, జూలై24** :.యువ మోర్చా మరియు మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఫీజు రియంబర్స్మెంట్ పై మరియు స్కాలర్షిప్ల సమస్యల పై జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి అధ్యక్షతన ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయి లను వెంటనే విడుదల చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఫీజు బకాయి బిజెపి లడాయి పోస్టర్ను రిలీజ్ చేయడం జరిగింది అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని
రాష్ట్ర ప్రభుత్వం 40లక్షల మంది విద్యార్థులకు రావాల్సిన 15 వేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను కాలంలో కాలేజీల యాజమాన్యానికి చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, లేదంటే విడతలవారీగా ఉద్యమాలు చేస్తామని డిమాండ్ చేశారు. పర్యటనలు, పోటీలకు ఉన్న నిధులు విద్యార్థులకు ఎందుకు లేవని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు ధ్రువపత్రాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. మొత్తం రూ. 15వేల కోట్ల బకాయిలు ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్, జిల్లా కార్యదర్శి పుణ్య నాయక్, మీడియా కన్వీనర్ రామారావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు జుజ్జూరు మోహనకృష్ణ, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాకేష్ బాబు, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షురాలు స్వాతి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు జటంగి కృష్ణ, చుంచుపల్లి మండలాధ్యక్షుడు బలగం శ్రీధర్, లక్ష్మీదేవి పల్లి మండలాధ్యక్షుడు నవీన్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు రాపాక రమేష్, బీజేవైఎం సభ్యులు మిట్టపల్లి శ్రీను, ముత్యాల వంశీ, మంగీలాల్, గడ్డం అజయ్ కుమార్, బాలసాని శివమణి, నాంపల్లి రేష్వంత్, తదితరులు పాల్గొన్నారు..

# కంఠబన్నుగూడ బాలికల పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్ కు హాజరైన అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



**అరకులోయ** :మండల కేంద్రంలోని కంఠబ న్నుగూడ బాలికల పాఠశాలలో మెగా పిటిఎం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పండుగలు, సెలవులు మినహా మిగిలిన కాలమంతా విద్యార్థులు ఉపాధ్యాయుల పర్యవేక్షణలోనే ఉంటున్నందున, వారి ప్రవర్తన మరియు చదువులో వచ్చే మార్పులను ఉపాధ్యాయులు స్పష్టంగా గమనించగలరు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య స్నేహపూర్వక ఆలోచనా విధానాన్ని పెంపొందించడమే ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం. తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో సత్సంబంధాలు కలిగి ఉండి, వారి సూచనలు పాటిస్తే పిల్లల భవిష్యత్తును విజయవంతంగా తీర్చిదిద్దవచ్చని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ సూపర్ 50 కి వెళ్తేనే మార్కులు వస్తాయనే అపోహను తొలగించి, మా పాఠశాలలోనే ఉండి 500 మార్కులకు పైగా సాధించేలా ఉపాధ్యాయులు అహర్నిశలు శ్రమించారు.?ఉపాధ్యాయుల కృషి, ఉత్తీర్ణత శాతం: తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మరియు మ్యాథ్స్ ఉపాధ్యాయుల కృషితో విద్యార్థులు అత్యధిక శాతంలో ఉత్తీర్ణత సాధించి అద్భుతమైన ఫలితాలను అందించారు. విద్యార్థుల విజయం చూసి తల్లిదండ్రుల ముఖాలలో వెల్లివిరిసిన సంతోషం వర్ణనాతీతం. "పుత్రుని కనుగొని నలుగురు పొగడగ పుత్రోత్సహంబునాడు పొందర సుమతీ" అన్నట్లుగా, నలుగురి ముందు పిల్లలు ప్రశంసలు పొందడమే తల్లిదండ్రులకు నిజమైన ఆనందం అని ఆమె అన్నారు. ఒక పాఠశాలలో ఉపాధ్యాయులు తమ విద్యార్థుల భవిష్యత్తు కోసం పడే తపన, వారి అంకితభావం మాటల్లో చెప్పలేనటువంటిది. గుత్తులపుట్టు పాఠశాలకు విద్యార్థులను పంపడానికి తొలుత ఇష్టపడని ఉపాధ్యాయులు, మా పాఠశాలలో ఉంటే మంచి మార్కులు రావా? అనే ఒక బలమైన పట్టుదలతో ముందుకు సాగారు. కుటుంబాలను కూడా పక్కనపెట్టి, తమ పిల్లలుగా భావించి ప్రతి విద్యార్థి యొక్క లోటుపాట్లను సరిదిద్దుతూ అహర్నిశలు కష్టపడి చదివించారు.?ఈ పోటీతత్వం కేవలం ఉపాధ్యాయులలోనే కాకుండా విద్యార్థులలో కూడా స్పష్టంగా కనిపిస్తోందని వక్తలు తెలిపారు. తెలుగు ఉపాధ్యాయులు రాణి, ప్రభ పర్యవేక్షణలో 95% ఉత్తీర్ణత సాధించగా, హిందీ మేడమ్ సేవలు అందించిన తరగతుల్లో ముగ్గురికి ముగ్గురు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే ఇంగ్లీష్, మ్యాథ్స్ ఉపాధ్యాయులు సైతం కఠినమైన శ్రమకోర్చి విద్యార్థులను ఉత్తీర్ణులను చేయడంలో కీలక పాత్ర పోషించారు. మ్యాథ్స్ అంటే భయపడే విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో ప్రెషర్ పెట్టి మరీ పాస్ అయ్యేలా కృషి చేశామని ఉపాధ్యాయులు గుర్తుచేసుకున్నారు.?ఈ సందర్భంగా సమీరా మరియు ఇతర విద్యార్థుల తల్లుల ముఖాలలో కనిపించిన ఆనందం తమకు ఎంతో సంతృప్తినిచ్చిందని ఉపాధ్యాయులు తెలిపారు. సుమతీ శతకంలోని పుత్రుని కనుగొని నలుగురు పొగడగ పుత్రోత్సప ాంబునాడు పొందర సుమతీ అనే పద్యం ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లల విజయం చూసి పొందే ఆనందం ఎంత గొప్పదో వివరించారు. చిన్న పిల్లలకు విద్యనందించడం చాలా కష్టమైనప్పటికీ, లక్ష్మి, సోనీ, భారతి వంటి ఎస్.జి.టి ఉపాధ్యాయులు ఎంతో ఓర్పు, సహనంతో 24 గంటలు విద్యార్థులతోనే ఉంటూ విద్యాబోధన అందిస్తున్నారని అభినందించారు. పాఠశాలలో భోజన వసతులు, క్రమశిక్షణ వంటి అంశాలను వార్డెన్లు ఎంతో శ్రద్ధతో పర్యవేక్షిస్తున్నారని పేర్కొంటూ, విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అరకులోయ, డుంబ్రిగూడ మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు స్వాభి రామ్మూర్తి, పాంగి పంశురాం, సీనియర్ నాయకులు కే.అశోక్, జె. నరసింగరావు, నాగేశ్వరరావు, జగబంధు, ఎస్ఎంసి చైర్మన్, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కందుకూరులో ట్రాఫిక్ సమస్యల నివారణకు ట్రయల్ ప్రారంభం

- అంకమ్మతల్లి ఆలయం నుంచి ఎల్ఐసీ సెంటర్ వరకు రోడ్డుకు మధ్యలో ద్విచక్ర వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు



**కందుకూరు, జూలై 23** : ప్రజల సమస్యలను ప్రజల ఇబ్బందులను వెలుగులోకి తీసుకువచ్చే కానుక దినపత్రిక వార్తకు మరోసారి స్పందన లభించింది కందుకూరు పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపే దిశగా ట్రాఫిక్ పోలీసు శాఖ, పోలీసు శాఖ మరియు మున్సిపల్ శాఖ సంయుక్తంగా ట్రయల్ విధానాన్ని ప్రారంభించాయి. ఈ ట్రయల్‌లో భాగంగా అంకమ్మతల్లి ఆలయం నుంచి ఎల్ఐసీ సెంటర్ వరకు రోడ్డుకు మధ్య భాగంలో ద్విచక్ర వాహనాల పార్కింగ్‌ను ఏర్పాటు చేశారు. దీంతో రహదారి ఇరువైపులా వాహనాల రాకపోకలకు మరింత స్థలం లభించి ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. పట్టణంలోని ప్రధాన వ్యాపార ప్రాంతంలో తరచూ ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రయోగాత్మక ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ట్రయల్ విజయవంతమైతే అవసరమైన మార్పులు చేసి శాశ్వతంగా అమలు చేసే అవకాశాన్ని పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాహనదారులు ట్రాఫిక్ సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాలని, రహదారిపై క్రమశిక్షణతో వాహ నాలు నడపాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నియంత్రణలో ప్రజలు సహకరిస్తే పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ఫోటో క్యాప్షన్ :కందుకూరులో అంకమ్మతల్లి ఆలయం నుంచి ఎల్ఐసీ సెంటర్ వరకు రోడ్డుకు మధ్యలో ద్విచక్ర వాహనాల పార్కింగ్ ట్రయల్‌ను పరిశీలిస్తున్న ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు. .

# అదే పాఠశాలలో చదివిన విద్యార్థి...






- నేడు అదే పాఠశాలలో ముఖ్య అతిథి!
- రవ్వలగూడ ప్రభుత్వ బాలుర పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ 4.0కు హాజరైన
- ఆదివాసీ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు చట్టు మోహన్

**అరకులోయ** :ఒకప్పుడు విద్యా ర్థిగా విద్యాభ్యాసం చేసిన పాఠశాలకే నేడు ముఖ్య అతిథిగా హాజరుకావడం ప్రతి ఒక్కరికీ దక్కని అరుదైన గౌరవం. అలాంటి భావోద్వేగ క్షణాలకు అరకులోయ మండలం రవ్వలగూడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల వేదికగా నిలిచింది. ఈ పాఠశాలలోనే విద్యన భ్యసించిన ఆదివాసీ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు చట్టు మోహన్ మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ (మెగా పీటీఎమ్ 4.0)కు ముఖ్య అతిథులలో ఒకరిగా హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తన బాల్య జ్ఞాపకాలను పంచుకుంటూ విద్యార్థులకు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులు పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెల్లగెంజి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆత్మీయ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి వంతల త్రినాథ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని వివరించారు.

కార్యక్రమంలో గౌరవ అతిథులుగా ఏటిడబ్ల్యూఓ వెంకట రమణ, అడ్వకేట్ మొస్య బుజ్జి బాబు, తెలుగు ఉపాధ్యాయులు పటాసి నారాయణ, పీటీలు ప్రసాద్, చిరంజీవి పాల్గొన్నారు.

సమావేశంలో విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ, భవిష్యత్ లక్ష్యాలు, పాఠశాల అభివృద్ధిపై చర్చించారు. అనంతరం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరస్పరం అభిప్రాయాలు పంచుకుని విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి సహకరించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. "అదే పాఠశాలలో చదివి... అదే పాఠశాలలో ముఖ్య అతిథిగా నిలవడం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకమైన సందేశం" అంటూ పలువురు పాల్గొన్నవారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న అనంతగిరి ఎంపీపీ తడబారికి మితుల




**అనంతగిరి జూలై 24:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పీటీఎం)కార్యక్రమం శుక్రవారం అనంతగిరి మండలంలోని చిలకలగెడ్డ ప్రభుత్వ గిరిజన బాలుర హైస్కూల్, చిలకలగెడ్డ ఎంపీపీఎస్ పాఠశాల, అనంతగిరి ప్రభుత్వ గిరిజన బాలికల పాఠశాల--1,బాలికల పాఠశాల--2లలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతగిరి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు (ఎంపీపీ) తడబారికి మితుల ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ తడబారికి మితుల మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం ఎంతో అవసరమని అన్నారు. ఇలాంటి మెగా పీటీఎం సమావేశాలు విద్యార్థుల చదువు, క్రమశిక్షణ, ప్రవర్తన, ప్రతిభ, ఆలోచనా విధానం వంటి అంశాలను తల్లిదండ్రులు నేరుగా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకునేందుకు మంచి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయుల కృషి ఎంత ముఖ్యమో, తల్లిదండ్రుల ప్రోత్సాహం, పర్యవేక్షణ, సహకారం కూడా అంతే అవసరమని ఆమె వివరించారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపి, పాఠశాలతో నిరంతరం అనుసంధానంగా ఉంటే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించగలరని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు,విద్యాశాఖ అధికారులు పాల్గొని మెగా పీటీఎంవిజయవంతంగా నిర్వహించారు.

# మళ్లీ ఇంగ్లాండ్ టెస్టు కెప్టెన్‌గా జో రూట్!



అంతర్జాతీయ క్రికెట్ నుంచి బెన్ స్టోక్స్ అనూహ్యంగా రిటైర్మెంట్ ప్రకటించడంతో ఇంగ్లాండ్ టెస్టు జట్టుకు కొత్త కెప్టెన్ ఎంపిక అనివార్యమైంది. ఈ సమయంలో టెస్ట్ జట్టు డిప్యూటీగా, వన్డే, టీ20 జట్టు కెప్టెన్‌గా ఉన్న హ్యారీ బ్రూక్ వైపే ఈసీబీ మొగ్గుచూపుతుందని అంతా భావించారు. అతడికే టెస్ట్ కెప్టెన్సీ ఇస్తుందని అంచనా వేశారు. కానీ ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు అందుకు సిద్ధంగా లేదని సమాచారం. సీనియర్ ప్లేయర్ జో రూట్‌కు టెస్ట్ కెప్టెన్సీ అప్పగించాలని ఈసీబీ భావిస్తోందట.వచ్చే ఏడాది స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగే ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ వరకు జో రూటే ఇంగ్లాండ్ టెస్ట్ జట్టును నడిపించే అవకాశం ఉందని 'ది అథ్లెటిక్' నివేదించింది. ఆగస్టు 19 నుంచి పాకిస్థాన్‌తో జరగనున్న మూడు టెస్టుల సిరీస్ నుంచి రూట్ కెప్టెన్సీ ప్రయాణం మళ్లీ మొదలుకానున్నట్లు సమాచారం. ఇంగ్లాండ్ వైట్ బాల్ జట్ల కెప్టెన్‌గా ఉన్న హ్యారీ బ్రూక్ రాబోయే వన్డే ప్రపంచకప్ కోసం దృష్టి పెట్టాలని బోర్డు భావిస్తోంది. దీంతో టెస్టు జట్టు బాధ్యతలను అనుభవజ్ఞుడైన జో రూట్‌కే అప్పగించాలని ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు నిర్ణయానికి వచ్చిందట. న్యూజిలాండ్‌తో ఇటీవల ముగిసిన టెస్టు సిరీస్‌లో ఎదురైన ఓటమి తర్వాత ఇంగ్లాండ్ మేనేజ్‌మెంట్ జట్టులో పలు మార్పులు చేస్తోంది. ప్రధాన కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్‌ను టెస్టు కోచ్ నుంచి తప్పుకున్నాడు. టెస్ట్ జట్టు తాత్కాలిక కోచ్‌గా మార్కస్ ట్రెస్కోథిక్ బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. కాగా జో రూట్ గతంలోనూ ఇంగ్లాండ్ కెప్టెన్‌గా ఉన్నాడు. 2017 నుంచి 2022 వరకు ఇంగ్లాండ్ జట్టును నడిపించాడు. మొత్తం 64 టెస్టుల్లో కెప్టెన్‌గా వ్యవహరించి 27 విజయాలను అందించాడు. అయితే 2022లో ఆ జట్టు ఆడిన 17 టెస్టుల్లో కేవలం ఒకే ఒక్క విజయం సాధించడంతో తీవ్ర విమర్శలు ఎదుర్కొని రూట్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. అయితే ప్రస్తుత క్లిష్ట సమయంలో జట్టును మళ్లీ విజయాల బాట పట్టించడానికి ఇంగ్లాండ్ జట్టులో కెప్టెన్సీకి రూట్ కంటే మెరుగైన ప్రత్యామ్నాయం మరొకటి లేదని బోర్డు భావిస్తోందట.

# ఏషియన్ గేమ్స్ క్వార్టర్స్‌కు భారత జట్లు



జపాన్‌లో సెప్టెంబరు 19 నుంచి అక్టోబర్ 4 వరకు జరగనున్న ఏషియన్ గేమ్స్‌లో భారత పురుషుల, మహిళల క్రికెట్ జట్లు నేరుగా క్వార్టర్ ఫైనల్ రౌండ్?కు అర్హత సాధించాయి. ఈ పోటీల్లో క్రికెట్ మ్యాచ్‌లను టీ20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. 2023లో చైనాలో జరిగిన ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకాలు సాధించిన భారత పురుషుల, మహిళల జట్లు డిఫెండింగ్ ఛాంపియన్‌లుగా ఈ ఈవెంట్‌లో బరిలోకి దిగబోతున్నాయి. పురుషుల విభాగంలో భారత్‌తో పాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక టాప్ సీడ్ జట్లుగా క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. పురుషుల విభాగంలో మిగిలిన 4 క్వార్టర్ ఫైనల్స్ బెర్తుల కోసం మొత్తంగా 6 జట్లు పోటీ పడుతున్నాయి. గ్రూప్-ఏలో అఫ్గానిస్థాన్, జపాన్, నేపాల్.. గ్రూప్-బీలో హాంకాంగ్ చైనా, మలేషియా, ఒమన్ ఉన్నాయి. ప్రతి గ్రూప్‌లో తొలి 2 స్థానాల్లో నిలిచిన జట్లు టాప్-8కు అర్హత సాధిస్తాయి. సెప్టెంబర్ 28న భారత్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. అక్టోబర్ 1న సెమీ ఫైనల్స్, 3న కాంస్య పతక మ్యాచ్ జరగనుంది. ఇక అదే రోజు గోల్డ్ మెడల్ మ్యాచ్ నిర్వహించనున్నారు. మరోవైపు మహిళల విభాగంలో 8 జట్లకు డైరెక్ట్ నాకౌట్ విధానంలో సెప్టెంబర్ 17 నుంచి 22 వరకు మ్యాచ్‌లు జరుగుతాయి. క్వార్టర్ ఫైనల్స్‌లో జపాన్‌తో భారత్, బంగ్లాదేశ్‌తో చైనా, శ్రీలంకతో మలేషియా, పాకిస్థాన్‌తో థాయ్‌లాండ్ తలపడనున్నాయి.

ఏషియన్ గేమ్స్‌కు భారత పురుషుల జట్టు..శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), రవి బిష్ణోయ్, అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్ రెడ్డి, జస్‌ప్రీత్ బుమ్రా, సంజు శాంసన్, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, ఇషాన్ కిషన్, వాషింగ్టన్ సుందర్, అర్షదీప్ సింగ్, శివమ్ దూబే, వరుణ్ చక్రవర్తి, వైభవ్ సూర్యవంశీ

ఏషియన్ గేమ్స్‌కు భారత మహిళల జట్టు: హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షెఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, రిచా గోష్, జి. కమిలిని, భారతి ఫుల్మాలి, శ్రీ చరణి, రేణుకా ఠాకూర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, నందిని శర్మ, శ్రేయాంక పాటిల్, రాధా యాదవ్

# మయాంక్ యాదవ్ అద్వితీయమైన బౌలింగ్

## మయాంక్ ప్రదర్శనతోనే విజయం సాధించాం
## టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్




మయాంక్ యాదవ్ అద్వితీయమైన బౌలింగ్ ప్రదర్శనతోనే జింబాబ్వేతో తొలి టీ20లో విజయం సాధించామని టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. మయాంక్ అద్భుత బౌలింగ్ ప్రదర్శనతో విజయానికి ఫ్లాట్‌ఫామ్ సెట్ చేశాడని, ఆ తర్వాత వైభవ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో పనిని పూర్తి చేశాడని పేర్కొన్నాడు. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా హరారే వేదికగా గురువారం జరిగిన తొలి మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన భారత్ 7 వికెట్ల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. కెప్టెన్‌గా తొలి విజయం సాధించడం సంతోషంగా ఉందని చెప్పాడు. 'కెప్టెన్‌గా తొలి విజయం సాధించడం చాలా సంతోషంగా ఉంది. ఇంతకంటే ఆనందమైన విషయం మరొకటి లేదు. మా ఆటగాళ్లు ప్రణాళికలను అమలు చేసిన తీరు చాలా బాగుంది. ముందే చెప్పినట్లుగా పిచ్‌లో బౌన్స్ ఉంది. ముఖ్యంగా హార్డ్ లెంగ్త్ నుంచి మంచి బౌన్స్ లభించింది. మ్యాచ్ ప్రారంభంలో బౌన్స్‌లో వైవిధ్యం కూడా కనిపించింది. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ పిచ్ తీరు దాదాపు ఒకేలా ఉంది. కానీ మయాంక్ యాదవ్ మాకు అద్భుతమైన ఆరంభాన్ని అందించాడు. అతను తన లెంగ్త్‌ను నియంత్రిస్తూ.. ప్రత్యర్థి బ్యాటర్లకు పరుగులు తీసే అవకాశం ఇవ్వకుండా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఆ తర్వాత పవర్ ప్లేలో వైభవ్ సూర్యవంశీ వచ్చి మాకు అదిరిపోయే ఆరంభాన్ని అందించాడు. జింబాబ్వేను ఆలౌట్ చేయాలని అనుకోలేదు. ఏ జట్టులోనైనా సరే.. ఇన్నింగ్స్‌ను చివరి వరకు తీసుకెళ్లి గౌరవప్రదమైన స్కోర్ అందించే బ్యాటర్ ఒకరు ఉంటారు. వాళ్లు పిచ్ పరిస్థితులను బాగా అర్థం చేసుకొని, భాగస్వామ్యాలు నెలకొల్పడం ప్రారంభించారు. నేను మాత్రం బౌలర్లందర్నీ రొటేట్ చేశాను. ఎందుకంటే ఇక్కడి పరిస్థితులకు అలవాటు పడాలని భావించాను.వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ అద్భుతంగా ఉంది. అతను ఫియర్‌లెస్ యంగ్ బ్యాటర్. అతను ఆడిన విధానం అసాధారణం. అతనికి ఇక్కడ ఆడిన అనుభవం ఉంది. ఇక్కడి పిచ్‌లపై మంచి అవగాహన ఉంది. అండర్ 19 ఫైనల్లో అతను 175 పరుగులు చేశాడనుకుంటా. అందుకే మైదానంలోకి అడుగుపెట్టగానే అతనిలో అపారమైన ఆత్మవిశ్వాసం కనిపించింది. అతని బ్యాటింగ్ చూడటం చాలా సంతోషంగా ఉంది. ఈ సిరీస్‌కి ఇది చాలా మంచి ఆరంభం.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.

## జుడోలో మరో వికెట్..
## ఈసారి రజత విజేతపై వేటు..!



కామన్వెల్త్ గేమ్స్‌లో పతకాలు కొల్లగొట్టాలనుకున్న భారత జుడో(జీబంశీ)లకు వరసగా షాక్‌లు తగులుతున్నాయి. గత ఎడిషన్‌లో రజతంతో ఈసారి ఫేవరెట్‌గా బరిలోకి దిగాలనుకున్న తులికా మాన్‌పై జాతీయ డ్రగ్స్ నిరోధక సంస్థ నిషేధం విధించింది. గత 12 నెలల్లో మూడుసార్లు ఆమె డోప్ పరీక్షల్లో విఫలమవ్వడమే అందుకు కారణం. దాంతో కామన్వెల్త్‌లో పోటీ పడేందుకు ఆమెను అనర్హురాలిగా ప్రకటించింది నాడా.స్కాట్లాండ్‌లోని గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ క్రీడల్లో జుడో పోటీలకు ముందే క్రీడాకారులు నిష్క్రమిస్తున్నారు. జూలై 31 నుంచి జూడో ఫైట్ మొదలవ్వనుండగా.. తులికా మాన్‌పై నాడా నిసేధం విధించింది. మూడుసార్లు డోప్ పరీక్షల్లో విఫలమవ్వడంతో ఆమెను స్క్వాడ్ నుంచి తప్పించామని జుడో కోచ్ తెలిపాడు. ఇదివరకే డోప్ పరీక్షల్లో తేలిపోయిన జూడో అరుణ్ కుమార్ పోటీల నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే.

# లక్ష్మణ్ జట్టును నడిపించిన తీరు అమోఘం

## లక్ష్మణ్ హెడ్ కోచ్‌గా కొనసాగించాలి
## డిమాండ్ చేస్తున్న ఇండియా ఫ్యాన్స్



జింబాబ్వే పర్యటనలో శుభారంభం చేసిన టీమిండియా.. తమ వరుస పరాజయాల పరంపరకు బ్రేక్ వేసింది. పసికూన ఐర్లాండ్‌తో పాటు ఇంగ్లండ్‌తో సిరీస్‌ల్లో క్లీన్ స్వీప్ అయిన భారత్ తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. వరుసగా 7 మ్యాచ్‌ల్లో ఒక్క విజయం సాధించలేకపోయిన భారత్.. జింబాబ్వే పర్యటనలో ఊరట విజయాన్ని అందుకుంది.మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా గురువారం హరారే వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన భారత్ 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు ఇదే తొలి విజయం. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో టీమిండియా అదరగొట్టింది. బౌలింగ్‌లో మయాంక్ యాదవ్ అద్వితీయమైన ప్రదర్శన కనబర్చగా.. బ్యాటింగ్‌లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. అయితే ఈ పర్యటనకు టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ దూరంగా ఉండగా.. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్(సీఓఈ) డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. అతని సపోర్ట్ స్టాఫ్ కూడా టీమిండియాకు సేవలందిస్తుంది. గంభీర్‌తో పాటు అతని సపోర్ట్ స్టాఫ్‌కు ఈ పర్యటనను విశ్రాంతి కల్పించారు.వీవీఎస్ లక్ష్మణ్ పర్యవేక్షణలో టీమిండియా తొలి విజయం సాధించడంతో ఆయననే హెడ్ కోచ్‌గా కొనసాగించాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. జింబాబ్వేతో మ్యాచ్‌లో భారత బౌలింగ్ బాగుందని, అనుభవం లేని బౌలర్లతో లక్ష్మణ్ జట్టును నడిపించిన తీరు అమోఘమని కొనియాడుతున్నారు. కనీసం టీ20 ఫార్మాట్‌లోనైనా లక్ష్మణ్‌ను కోచ్‌గా కొనసాగించాలని బీసీసీఐని కోరుతున్నారు. టీమ్ ప్లానింగ్ అద్భుతంగా ఉందని ప్రశంసిస్తున్నారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 125 పరుగులే చేసింది. వెస్లీ మధెవెరే(34 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 39), తడివానషే మరుమాని(20 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 27 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలవగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో మయాంక్ యాదవ్(2/18), ప్రిన్స్ యాదవ్(2/16) రెండేసి వికెట్లు తీయగా.. శివమ్ దూబే, రవి బిష్ణోయ్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం భారత్ 13.2 ఓవర్లలోనే 3 వికెట్లకు 126 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ(19 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 50) విధ్వంసకర హాఫ్ సెంచరీతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇషాన్ కిషన్(24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 35), శ్రేయస్ అయ్యర్(24 బంతుల్లో 3 ఫోర్లతో 28 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజర్బానీ రెండు వికెట్లు తీయగా.. రిచర్డ్ నగర్వా ఒక వికెట్ పడగొట్టాడు.

# 'ఫిడే' సింహాసనంపై భారత చెస్ దిగ్గజం..!




భారత చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్‌కు అరుదైన గౌరవం లభించింది. చదరంగం ఆటలో సుదీర్ఘ అనుభవమున్న ఆనంద్ అంతర్జాతీయ చెస్ సమాఖ్య మధ్యంతర అధ్యక్షుడిగా నియమితులయ్యాడు. ప్రస్తుతం ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయన.. కొన్ని రోజులు తాత్కాలిక ప్రెసిడెంట్‌గా సేవలందిచనున్నాడు. ప్రస్తుత అధ్యక్షుడు అర్కాడీ ద్వోర్కోవిచ్‌పై యూరోపియన్ యూనియన్ ఆంక్షలు విధించడంతో తాత్కాలిక ప్రాతిపదికన భారత లెజెండ్‌కు అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టింది ఫిడే. ఈ విషయాన్ని శుక్రవారం ఎక్స్ వేదికగా అధికారికంగా వెల్లడించిందీ సంస్థ.భారత మొట్టమొదటి గ్రాండ్‌మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్ ఫిడే తాత్కాలిక అధ్యక్షుడిగా నియమితులయ్యాడు. ప్రస్తుతం ప్రెసిడెంట్‌గా ఉన్న అర్కాడీ ద్వోర్కోవిచ్‌పై యూరోపియన్ యూనియన్ ఆంక్షలు విధించడంతో ఆనంద్ కొన్నిరోజులు ఈ పదవిలో కొనసాగనున్నాడు. ఉక్రెయిన్‌తో యుద్ధం జరుగుతున్నందున.. రష్యా ఆటగాళ్లను అర్కాడీ లక్ష్యంగా చేసుకోవడంపై ఆగ్రహించిన యూరోపియన్ యూనియన్ ఆయనపై వేటు వేసింది.

# రణబలి విడుదలపై అయోమయం

## దసరా లేదా దీపావళికి తీసుకువచ్చే యత్నం




కథానాయకుడు విజయ్ దేవరకొండ.. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'రణబాలి'. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. రష్మిక కథానాయిక. ఆర్నాల్డ్ వోస్లూ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరు 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు గతంలో ప్రకటించారు. కానీ, ఇప్పుడిది ఆ తేదీకి రాకపోవచ్చనే సంకేతాలందుతున్నాయి. ప్రస్తుతం ఈ సినిమాని దసరా లేదా దీపావళి బరిలో దించేందుకు చిత్ర నిర్మాతలు ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ చిరంజీవి 'విశ్వంభర' దసరాకి రానట్లయితే అక్టోబరు 16న దీన్ని తెరపైకి తీసుకురావాలని.. లేదంటే దీపావళి సందర్భంగా నవంబరు 6న విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఇది 1854 – 1878 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న సినిమా. విజయ్ ఇందులో ఓ యోధుడి పాత్రలో అలరించనున్నారు. ఈ చిత్రానికి అజయ్ – అతుల్ సంగీతమందిస్తున్నారు.

# మరో డిఫరెంట్ ప్రేమకథ.. చెన్నై లవ్ స్టోరీ



కిరణ్ అబ్బవరం 'చెన్నై లవ్‌స్టోరీ' ఫస్ట్ గ్లింప్స్ నుంచే సినిమాపై ఆసక్తిని పెంచించింది. తొలిప్రేమ గురించి చెప్పే సంభాషణలు ఉత్సాహాన్ని పెంచాయి. 'కలర్ ఫోటో', 'బేబీ' చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సాయి రాజేశ్ ఈ చిత్రానికి కథ ఇవ్వడం, ఈ సినిమా క్లాసిక్ అవుతుందనే కోణంలో చేసిన ప్రచారం? ఇవన్నీ సినిమాపై అంచనాలు పెంచాయి. ప్రేమించిన వ్యక్తి పెళ్లి మండపంలోనే మోసం చేయడంతో నివి (శ్రీ గౌరీ ప్రియ) కుంగిపోతుంది. అలాంటి సమయంలో ఆమె జీవితంలోకి అడుగుపెట్టిన స్టీవెన్ శంకర్ (కిరణ్ అబ్బవరం) మళ్లీ ప్రేమ, జీవితంపై ఆశలు చిగురించేలా చేస్తాడు. ఈ ఇద్దరి స్నేహం ప్రేమగా మారుతుంది. కానీ విధి ఈ ప్రేమకథను ఊహించని మలుపు తిప్పుతుంది. ఏమిటా మలుపు? ఈ కథకు ఎలాంటి ముగింపు దొరికిందన్నదే 'చెన్నై లవ్ స్టోరీ' కథ. ప్రేమకు ఫాంటసీ జోడించిన కథ ఇది. ప్రేమలో విఫలమై దేవదాసులా మారిన కథానాయిక కోణంలో కథను ప్రారంభించడం తొలి సగానికి కొత్తదనాన్ని తీసుకొచ్చింది. స్టీవెన్ శంకర్ నివి జీవితంలోకి అడుగుపెట్టిన తర్వాత ఇద్దరి మధ్య పెరిగే అనుబంధం, ప్రేమ సహజంగా ఆకట్టుకుంటాయి. ఇంటర్వెల్ ట్విస్ట్ సినిమాపై అంచనాలను మరింత పెంచుతుంది. ద్వితీయార్ధంలో దర్శకుడు కథను పూర్తిగా ఫాంటసీ వైపు మళ్లిస్తాడు. అది ఇదివరకే వచ్చిన 'ఎందుకంటే? ప్రేమంట!' సినిమాను గుర్తు చేసినా, 'చెన్నై లవ్‌స్టోరీ' ఆత్మ వేరు. హీరో పాత్రలో వచ్చే జెలసీ కావాల్సిన వినోదాన్ని పంచుతుంది. ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్‌లో వచ్చే ఎమోషన్స్ హత్తుకునేలా ఉంటాయి. ప్రేమ విషయంలో రెండు పాత్రల మధ్య కాస్త గందరగోళం ఏర్పడినప్పటికీ, ఈ సినిమాకు దర్శకుడు ఇచ్చిన క్లైమాక్స్ హత్తుకునేలా ఉంటుంది. స్టీవెన్ శంకర్ పాత్రలో కిరణ్ అబ్బవరం చూపించే అమాయకత్వం, చలాకీతనం సహజంగా ఉంటాయి. చాలా ఎమోషన్ ఉన్న పాత్ర ఇది. దర్శకుడు కావాలనే తన కల, అలాగే నివితో ప్రేమ, తను అనాథ అనే భావం.. ఇవన్నీ సహజంగా పలికించాడు. నివి పాత్రలో శ్రీగౌరీ ప్రియ ఈ సినిమాకు మరో ప్రధాన బలంగా నిలిచింది. ఆమె నటన చాలా హుందాగా ఉంది. ఈ జోడీ తెరపై అందంగా కనిపించింది. దర్శకుడు రవి నంబూరి సాయి రాజేశ్ కథలోని భావోద్వేగాలను తెరపై చక్కగా ఆవిష్కరించారు. సాంకేతికంగా మణిశర్మ సంగీతం సినిమాకు ప్రాణం పోశాయి. 'గుర్తుందా', 'వదలనే' పాటలు చక్కగా కుదిరాయి. విశ్వాస్ డేనియల్ ఛాయాగ్రహణం, చెన్నై వాతారవణం, వర్షం, కొన్ని క్లాసిక్ సినిమాలని గుర్తు చేసే ఫ్రేమ్స్, ఉన్నతమైన నిర్మాణ విలువలు సినిమాకు మరింత అందాన్ని తీసుకొచ్చాయి.




# విశ్వనాథ్ అండ్ సన్స్... తమిళ సినిమానే

## తెలుగులో డబ్ చేసి విడుదల చేస్తున్నాం

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న అత్యంత ఆసక్తికర చిత్రాల్లో 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఒకటి. తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సూర్యకు జోడీగా యువ నటి మమితా బైజు నటిస్తుండగా, ఆగస్టు 14న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.సినిమా విడుదలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో దర్శకుడు వెంకీ అట్లూరి తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమాపై చాలా రోజులుగా ప్రచారంలో ఉన్న ఒక ముఖ్యమైన విషయానికి క్లారిటీ ఇచ్చారు. ఇప్పటివరకు ఈ చిత్రాన్ని తమిళం, తెలుగు భాషల్లో ఒకేసారి చిత్రీకరించిన ద్విభాషా సినిమాగా చాలా మంది భావించారు. అయితే అది పూర్తిగా నిజం కాదని ఆయన స్పష్టం చేశారు. 'విశ్వనాథ్ అండ్ సన్స్‌ను పూర్తిగా తమిళ భాషలో మాత్రమే చిత్రీకరించాం. తర్వాత తెలుగు ప్రేక్షకుల కోసం డబ్బింగ్ వెర్షన్‌ను విడుదల చేస్తున్నాం. ఇది బైలింగ్వల్ సినిమా కాదు' అని వెల్లడించారు. దీంతో ఈ చిత్రంపై నెలకొన్న సందేహాలకు తెరపడింది. తెలుగు నిర్మాతలు నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న కారణంగా ఈ సినిమాను చాలా మంది తెలుగు–తమిళ ద్విభాషా చిత్రంగా భావించారు. కానీ దర్శకుడి తాజా వ్యాఖ్యలతో ఇది తమిళ చిత్రంగానే రూపొంది, తెలుగులో డబ్ అవుతున్న సినిమా అని స్పష్టమైంది. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ప్రచార చిత్రాలు, సూర్య స్టైలిష్ లుక్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా కుటుంబ భావోద్వేగాలతో పాటు కమర్షియల్ అంశాలు కలగలిపిన కథతో ఈ సినిమా తెరకెక్కుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. విడుదలకు ముందే మంచి బజ్‌ను సొంతం చేసుకున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

# మంగళవారం మూవీకి సీక్వెల్




తెలుగు సినీ పరిశ్రమలో తనదైన మేకింగ్ స్టైల్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అజయ్ భూపతి మరోసారి ప్రేక్షకులను థ్రిల్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. 'ఆర్ఎక్స్ 100' సినిమాతో దర్శకుడిగా సంచలన విజయాన్ని అందుకున్న ఆయన, 'మహాసముద్రం' తో నిరాశపరిచినా, 'మంగళవారం' చిత్రంతో మళ్లీ బ్లాక్‌బస్టర్ హిట్ సాధించారు. గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన ఆ మిస్టరీ థ్రిల్లర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ప్రస్తుతం అజయ్ భూపతి దర్శకత్వంలో రూపొందిన 'శ్రీనివాస మంగాపురం' చిత్రం జూలై 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయం అవుతున్న ఈ సినిమాలో రషా తడానీ హీరోయిన్‌గా నటిస్తుండగా, మోహన్ బాబు, నరేష్, బ్రహ్మాజీ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా పాల్గొన్న ఇంటర్వ్యూలో అజయ్ భూపతి తన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తికర విషయాలు వెల్లడించారు.'మంగళవారం' చిత్రానికి సీక్వెల్‌పై వస్తున్న వార్తలకు అజయ్ భూపతి అధికారికంగా స్పందించారు. 'మంగళవారం 2' తప్పకుండా తెరకెక్కుతుంది. ఈసారి ప్రేక్షకులు ఊహించని స్థాయిలో కథను సిద్ధం చేస్తున్నాం. మొదటి భాగానికి పూర్తి భిన్నంగా, మరింత థ్రిల్లింగ్ అనుభూతిని అందించేలా సినిమా ఉంటుంది' అని తెలిపారు. ఈసారి కథలో సూపర్ నేచురల్ అంశాలకు పెద్దపీట వేస్తున్నామని అజయ్ భూపతి వెల్లడించారు. ప్రతి పాత్ర, ప్రతి సంఘటన ప్రేక్షకులను చివరి వరకు ఉత్కంఠకు గురిచేసేలా కథను రూపొందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం 'శ్రీనివాస మంగాపురం' పనుల్లో పూర్తిగా బిజీగా ఉన్నానని, ఆ సినిమా విడుదలైన తర్వాత పూర్తిస్థాయిలో 'మంగళవారం 2' స్క్రిప్ట్‌పై దృష్టి పెడతానని తెలిపారు. ఫిల్మ్ నగర్ వర్గాల సమాచారం ప్రకారం, 'మంగళవారం 2' కథను అజయ్ భూపతి దర్శకుడు కొరటాల శివకు వినిపించినట్లు తెలుస్తోంది. కథ నచ్చడంతో ఆయన తన నిర్మాణ సంస్థ యువసుధా ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించేందుకు ఆసక్తి చూపుతున్నారనే ప్రచారం జరుగుతోంది. అజయ్ భూపతి తాజా వ్యాఖ్యలతో 'మంగళవారం 2' టాలీవుడ్‌లో ఇప్పటి నుంచే హాట్ టాపిక్‌గా మారింది. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# 'ది ఒడిస్సీ'ని మహాభారతంతో పోల్చిన ఆషీకారంగనాథ్!



హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన –ది ఒడిస్సి– వరల్డ్ వైడ్ ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో చెప్పాల్సిన పనిలేదు. భారత్ లోనూ సినిమాకు అసాధారణమైన ఫాలోయింగ్ దక్కుతోంది. రొటీన్ సినిమాలు చూసి బోర్ కొట్టిన జనాలంతా ఒడిస్సీ వైపు మళ్లుతున్నారు. –అవతార్– తర్వాత ఆ రేంజ్ సినిమా లేకపోవడంతో? ఒడిస్సికి ప్రేక్షకులంతా పట్టం కడుతున్నారు. సినిమా లో శాస్త్రీయత, మానసిక భావోద్వేగాలు , విజువల్ వండర్స్ ఎంతగానో ఆకట్టుకుం టున్నాయి. తాజాగా ఈసినిమా గురించి టాలెంటెడ్ హీరోయిన్ ఆషికా రంగనాథ్ చేసిన వ్యాఖ్యలు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ సినిమాలోని కొన్ని కీలక అంశాలు మన పురాణాలైన మహాభారతాన్ని తలపించేలా ఉన్నాయని ఆషికా అభిప్రాయపడ్డారు. క్రిస్టోఫర్ నోలన్ కథా శైలి , ఆయన ఎంచుకున్న దృశ్యాలు తనను ఎంతగానో ఆకట్టుకుంటాయని పేర్కొన్నారు. –ది ఒడిస్సీ– చిత్రానికి సంబంధించిన విశేషాలను పరిశీలిస్తు న్నప్పుడు అందులోని సంఘర్షణలు, పాత్రల ప్రయాణం అచ్చం మన భారతీయ ఇతిహాసమైన మహాభారతంలోని ఘట్టాలను గుర్తుచేశాయని వెల్లడించారు. పశ్చిమ దేశాల పురాణ గాథ అయినప్పటికీ అందులో లోతైన భావోద్వేగాలు.. సత్యాలను పోలి ఉన్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న గొప్ప కథలన్నీ మానవ స్వభావం, ధర్మం, పోరాటం చుట్టూనే తిరుగుతాయని చెప్పడానికి ఈ పోలిక ఉదాహరణగా నిలుస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. హాలీవుడ్ స్థాయి టెక్నాలజీతో తెరకెక్కిన ఇలాంటి గ్లోబల్ ప్రాజెక్ట్‌లు భారతీయ సాంస్కృతిక ఇతిహాసాలతో ఎంతగా కనెక్ట్ అయి ఉంటాయో ఈ వ్యాఖ్యలు మరోసారి స్పష్టం చేస్తున్నాయి. ఆషికా రంగనాథ్ చేసిన కామెంట్స్ చర్చకే పరిమితం కాలేదు. ఈస్ట్ .. వెస్ట్ కల్చర్స్ మధ్య ఉన్న కథా పరమైన సారూప్యతలను బయటపెట్టాయి. ఏ దేశంలో పుట్టిన కథ అయినా? మూలాలు , నైతిక విలువలు ఒకేలా ఉంటాయని చెప్పడానికి ఇది నిదర్శనమని మరోసారి తేట తెల్లమవుతోంది.–అవతార్– కాన్సెప్ట్ కూడా భారత్ మూలాల నుంచి తీసుకున్నదే. ఆసినిమాలో పాండోరా ప్రపంచం, నావి జాతి జీవన విధానం, ప్రకృతితో వారికున్న విడదీయరాని అనుబంధం ఇవన్నీ అచ్చమైన భారతీయ సంస్కృతికి, హిందూ పురాణాలకు అద్దం పడుతున్నట్లుగా ఉంటుందనే చర్చ ఎప్పట్నుంచో ఉంది. ముఖ్యంగా ఈ చిత్రంలోని పలు కీలక అంశాలు భారత దేశపు ప్రాచీన మూలాలను గుర్తు చేస్తుంటాయి. సినిమాలో మానవులు నీలం రంగులో చూపించే నావి జాతి పాత్రలు, వాటి రూపురేఖలు హిందూ పురాణాల్లోని దైవిక రూపాలను పోలి ఉంటాయి.

# అమెరికా ప్రచారంలో రామాయణ టీమ్

దర్శకుడు నితీశ్ తివారీ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తోన్న పౌరాణిక దృశ్యకావ్యం 'రామాయణ' గ్లోబల్ ప్రమోషన్స్ జోరందుకున్నాయి. అమెరికాలో జరుగుతోన్న ప్రముఖ శాన్ డియాగో కామిక్–కాన్ 2026 వేడుకల్లో చిత్ర బృందం పాల్గొని సందడి చేసింది. రణ్‌బీర్ కపూర్, యశ్, దర్శకుడు నితీశ్ తివారీతో పాటు నిర్మాత నమిత్ మల్హోత్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రణ్‌బీర్ కపూర్‌పై యశ్ ప్రశంసలు కురిపించారు.

'రాముడి పాత్ర పోషించడం చాలా కష్టం. రణ్‌బీర్ కపూర్ గొప్పగా నటించాడు. ఈ పాత్ర కోసం చాలా కష్టపడ్డారు. ఈ సినిమా చూసినప్పుడు అతడి నిబద్ధత కనిపిస్తుంది. ఇలాంటి సినిమాను చిత్రీకరించాలంటే సంకల్ప బలం ఉండాలి. మంచి టీమ్ ఉన్నప్పుడు ప్రతీది కలిసి వస్తుంది. ఈ సినిమా ప్రారంభించాక జీవితానికి సంబంధించిన ఎన్నో విషయాలను అర్థం చేసుకోవడం మొదలుపెట్టాం. మేకప్ నుంచి లుక్స్ వరకూ సాంకేతికంగా ఇది ఎంతో సవాలుతో కూడుకున్న పని. మా శక్తివంచన లేకుండా కృషి చేశాం' అని యశ్ అన్నారు. ఈ సినిమా ట్రైలర్ నేడు విడుదల కావాల్సి ఉండగా.. వాయిదా పడింది. అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేయాలని టీమ్ భావిస్తోంది. త్వరలో కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని నిర్మాత తెలిపారు.





Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com